
epaper.samayamdaily.net
APTEL/2006/18267
# సమయం
మన గొంతుకే.. మన పత్రిక
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 355 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 13 సెప్టెంబర్ 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |



# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

**రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము**

**హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు**

భారతదేశ 15వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయన చేత పదవీ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా సహా పలువురు మంత్రులు, ఎన్డీయే భాగస్వామ్య పక్షాల నేతలు హాజరయ్యారు.

4



# నేపాల్‌లో దారుణ ఘటన

**హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు**

**యూపికి చెందిన మహిళ మృతి**

పొరుగు దేశం నేపాల్‌లో జడ్ జనరేషన్- యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్ లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్ కు నిప్ప పెట్టడంతో.. భారత్ కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.

4



# మీ అభిప్రాయం చెప్పండి

**ఎమ్మెల్యేల ఫిరాయింపుపై 3 రోజుల్లో వివరణ ఇవ్వండి**

**బీఆర్ఎస్‌కు స్పీకర్ గడ్డం ప్రసాద్ లేఖ**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని లేఖ రాశారు.

.. వివరాలు 2లో

# దక్షిణ భారత కుంభమేళాగా పుష్కరాలు

**గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు**

**తీరప్రాంత ఆలయాల అభివృద్ధికి తక్షణ చర్యలు**

**పుష్కరాలపై సమీక్షించిన సీఎం రేవంత్ రెడ్డి**

> గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళా గా ఘనంగా నిర్వహించేం దుకు ముందస్తు ఏర్పాట్లు చేసు కోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాల న్నారు. అందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**హైదరాబాద్,సెప్టెంబర్ 12:** రాష్ట్రంలో గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. దీంతో పాటు పుష్కరాల ఏర్పాట్లు, రాబోయే భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలన్నారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు-, ముందస్తు సన్నద్ధతపై శుక్రవారం

మిగతా 2 లో



# రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు

**అన్ని రకాల ఎరువులు సరిపడా నిల్వలు మరోమారు స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు**



5



# మేడారంలో ఆధునీకరణ పనులు

02



# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి

**క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**


నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

.. వివరాలు 2లో

# ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

**మార్పులు, చేర్పులపైనా ప్రజాభిప్రాయ సేకరణ**

**ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే నివేదిక సమర్పణ**




**అమరావతి:** ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు వేగవంత మైంది. అసెంబ్లీ వర్షాకాల స మావేశాలలోపే ప్రభుత్వానికి నివేదికని ఇవ్వాలని మంత్రివర్గ ఉపసంఘం భావిస్తోంది. ఆ నివేదికపై చర్చించి నిర్ణయం తీసుకొనుంది. అయితే పెద్దగా మార్పులు ఉండకపోవచ్చని తెలుస్తోం ది. రెండు మూడు జిల్లాల ఏర్పాటుతో పాటు కొన్ని చోట్ల హద్దులు

మిగతా 5 లో




# ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

**రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్**

.. వివరాలు 3లో

# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం కేంద్రమంత్రి గడ్కరీ**




04

# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు

**2034 నాటికి రూ. 57 లక్షల కోట్ల జీఎస్‌డీపీ సాధనే లక్ష్యం**

- తలసరి ఆదాయం 10 లక్షలు దాటించడమే టార్గెట్
- సూపర్ సిక్స్‌తో అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- కఠిన చర్యలతో అభివృద్ధి వైపు దూసుకెళ్తున్నాం
- కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వాలేనని ధీమా వ్యక్తం చేసిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

05





# మేడారంలో ఆధునీకరణ పనులు

## మంత్రులు,అధికారులతో పొంగులేటి సమీక్ష

## సీఎం ఆమోదం తీసుకుని వందరోజుల్లో పూర్తి

**హైదరాబాద్,సెప్టెంబర్ 12:** ఆసియా ఖండంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి సంప్రదాయాలు వారి మనోభావాలకు అనుగుణంగా ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై శుక్రవారం సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్.సి. అభివృద్ధి మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతముగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనుల్లో గిరిజనుల సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండాలని, ఈ విషయములో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారని, వచ్చే వారంలో ముఖ్యమంత్రి స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 16న మీడియా అకాడమీ వర్క్ షాప్

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తెలంగాణ మీడియా అకాడమీ, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సంయుక్తంగా ఈనెల 16న మంగళవారం ఉదయం 10 గంటలకు 'హ్యూమన్ ట్రాఫికింగ్ అండ్ బాండెడ్ లేబర్' అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్ షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేసారు. ఈ వర్క్ షాప్‌లో 'హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్' బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించ నున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి. సివిల్ సొసైటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది. తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది. ఈ వర్క్ షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు 15న మధ్యాహ్నం 1గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు తమ మొబైల్ నెంబర్‌ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977కు వాట్సాప్ ద్వారా రిజిష్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# పట్టపగలే దారి దోపిడీ

## 40 లక్షలతో ఉడాయించిన దుండగులు

## మధ్యలో కారు బోల్తాపడడంతో మరో కారులో జంప్



**రంగారెడ్డి, సెప్టెంబర్ 12:** శంకర్ పల్లి సమీపంలోని కొత్తపల్లి గ్రామం దగ్గర పట్టపగలే దుండగులు దారి దోపిడీకి పాల్పడ్డారు. కారులో ప్రయాణిస్తున్న స్టీల్ వ్యాపారిని లక్ష్యంగా చేసుకుని దుండగులు ఏకంగా 40 లక్షల రూపాయలు దోచుకెళ్లారు. పోలీసుల వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనతా స్టీల్ షాప్ నుంచి రూ.40 లక్షల నగదు తీసుకుని వస్తున్న వ్యాపారుల కారు కదలికలను ముందుగానే గమనించిన నలుగురు దుండగులు మరో కారులో ఫాలో అయ్యారు.అయితే, శంకర్‌పల్లి సమీపంలోని కొత్తపల్లి గ్రామం సమీపంలో అదును చూసుకున్న దుండగులు ఒక్కసారిగా స్టీల్ వ్యాపారి కారును ఢీకొట్టి, కారు అద్దాలు ధ్వంసం చేసి కత్తులు, బొమ్మ తుపాకీతో బెదిరించారు. ఇక, కారులో ఉన్న నగదు బ్యాగును బలవంతంగా లాక్కుని తమ వాహనంలో పారిపోతున్న క్రమంలో దుండగుల వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సందర్భంగా రూ.8 లక్షల నగదు బ్యాగును అక్కడే వదిలి పెట్టి, మిగతా డబ్బుతో దుండగులు పరార్ అయ్యారు. ముందుగానే మరో కారును బ్యాకప్‌గా ఉంచుకున్న వారు కొంతదూరం పరిగెత్తి ఆ వాహనంలో ఎక్కి అక్కడి నుంచి పరార్ అయ్యారు. హుస్సేన్‌పూర్ గ్రామ శివారులో నిర్మానుష్యమైన ప్రాంతంలో ఆ వాహనాన్ని అడ్డగించిన దుండగులు దోపిడీకి పాల్పడారు. ముగ్గురు వ్యక్తులు ముఖాలకు మాస్కులు ధరించి, కారు వద్దకు వచ్చి డ్రైవర్ కళ్ళలో కారం చెల్లి వెనుక సీటు-లో కూర్చున్న సాయిబాబా అనే వ్యక్తిపై దాడి చేసి, రాయితో అద్దం పగులగొట్టారు. కారులో ఉన్న ఇద్దర్నీ గాయపరిచి అందులోని 40 లక్షల బ్యాగును తీసుకొని పరారయ్యారు. అతి వేగంగా కారులో పారిపోతున్న క్రమంలో నాలుగు కిలోమీటర్లు దాటిన తర్వాత కొత్తపల్లి గ్రామ శివారులో దుండగుల కారు అదుపుతప్పి పక్కనే ఉన్న కల్వర్టుకు ఢీకొట్టి బోల్తా పడింది. వెంటనే వారు బయటకు వచ్చి కారును అక్కడే వదిలి డబ్బు తీసుకొని పారిపోయారు. దీనితో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకర్‌పల్లి పోలీసులు, నార్సింగ్ ఏసిపి రమణ గౌడ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. విచారణలో భాగంగా క్లూస్ -టైమ్ ఫింగర్ ప్రింట్స్, డాగ్స్ స్క్వార్ సహాయంతో సాక్ష్యాధారాలు సేకరించారు. సిసిఎస్, ఎస్ఒటి బృందాల సహాయంతో నిందితులను పట్టు-కునేందుకు పోలీసులు 4 బృందాలను ఏర్పాటు- చేసి గాలిస్తున్నారు. బోల్తా పడిన స్థలాన్ని పరిశీలించగా అందులో నిందులకు సంబంధించిన కొన్ని వస్తువులు, కొంత నగదును గుర్తించారు. దుండగులు బాధితులను వికారాబాద్ నుంచి పథకం ప్రకారం వెంబడించినట్లు-గా అర్థమవుతోంది. కాగా, దుండగులకు సంబంధించి పలుచోట్ల సిసి కెమెరాలలో దృశ్యాలు రికార్డయ్యాయని, త్వరలో నిందితులను పట్టు-కుంటామని శంకరపల్లి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# దక్షిణ భారత కుంభమేళాగా పుష్కరాలు

మొదటి పేజీ తరువాయి



కమాండ్ కంట్రోల్ సెంటర్లో సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎంతో పాటు మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవింద హరి తదితరులు పాల్గొన్నారు. గోదావరి పుష్కరాల నేపథ్యంలో బాసర నుంచి భద్రాచలం వరకు టెంపుల్ సెంట్రిక్ ఘాట్స్ నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆలయాల వద్ద శాశ్వత ఘాట్స్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఒకేసారి 2లక్షల మంది స్నానాలు చేసేందుకు వీలుగా ఘాట్లు ఉండాలని సూచించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి పరిసర ఇతర ఆలయాల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల సమీపంలో ఉన్న గోదావరి పరీవాహక ఆలయాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న ఘాట్స్‌ను విస్తరించడంతో పాటు- రోడ్లు, ఇతర సౌకర్యాలను శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటు-పాట్లు- లేకుండా తగిన సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.అయితే, 2027లో జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయి. ఇప్పటి నుంచి దాదాపు 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వతమైన మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముంది. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు- చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరంతో పాటు అన్ని ప్రధాన ఆలయాలను మొదటగా అభివృద్ధి చేయాలన్నారు. ఇక, ప్రధాన ఆలయాల దగ్గర భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది, ఆలయ పరిసరాల్లోని పుష్కర ఘాట్ల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలన్నారు. ఆలయ అభివృద్ధితో పాటు అక్కడ శాశ్వత పుష్కర ఘాట్ల నిర్మాణం చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. అలాగే, రెండో ప్రాధాన్యంగా పుష్కర స్నానాలకు వీలుగా ఉండే గోదావరి తీర ప్రాంతాలను అభివృద్ధి చేయాలి.. ఒకే రోజు రెండు లక్షల మంది భక్తులు పుష్కర ఘాట్లకు తరలివచ్చినా ఇబ్బంది లేకుండా రోడ్లు, రహదారుల నిర్మాణంతోపాటు వాహనాల పార్కింగ్, తాగు నీరుతో పాటు భక్తులకు అవసరమైన వసతులన్నీ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. అలాగే, మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవమున్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. బాసర, కాళేశ్వరం, ధర్మపురి, భద్రాచలంతో పాటు గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలన్నింటినీ సందర్శించి విడివిడిగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేయాలన్నారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఆలయాల అభివృద్ధికి డిజైన్లు రూపొందించాలన్నారు. ఇక, పుష్కరాల ఏర్పాట్లకు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. స్వచ్ఛ భారత్, జల్ జీవన్ మిషన్‌తో పాటు అందుబాటులో ఉన్న కేంద్ర పథకాలన్నింటితో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వాటికి అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. దక్షిణ భారత కుంభమేళాకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని కేంద్రం నుంచి స్పెషల్ ప్యాకేజీ కోరేందుకు వీలుగా ఈ పనుల జాబితాను సిద్ధం చేయాలని చెప్పారు. పుష్కరాల నిర్వహణకు ముందస్తు ఏర్పాట్లలో పర్యాటక శాఖ, నీటి పారుదల శాఖ, దేవాదాయ శాఖ సమన్వయంతో పని చేయాలని రేవంత్ రెడ్డి అన్నారు.



# ఆదాయ లక్ష్యాలు అందుకోవాలి


## క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెరగాలి ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** నిర్దేశించిన లక్ష్యాలను అందుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ యంత్రాంగం యావత్తు కృషి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో కమర్షియల్ టాక్స్ అధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదాయం కోల్పోతున్న ప్రాంతాలను గుర్తించాలని, క్షేత్రస్థాయిలో సిబ్బంది పనితీరు, వ్యాపార లావాదేవీలను కేంద్ర కార్యాలయం నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి 15 రోజులకు ఒకసారి కమర్షియల్ ట్యాక్స్ శాఖ ప్రగతి పై సమీక్ష నిర్వహిస్తానని డిప్యూటీ సీఎం తెలిపారు. జీఎస్టీ రేట్ రేషనలైజేషన్ ద్వారా రాష్ట్రము కోల్పోతున్న ఆదాయాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఓ నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. జీఎస్టీ ఎగవేత దారుల పైన కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా నిఘా వ్యవస్థ నిరంతరం ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని, అధికారుల నిర్లక్ష్యం మూలంగా రాష్ట్ర ఆదాయానికి గండి పడే ప్రమాదం ఉందని అన్నారు. ఉన్నత స్థాయి అధికారులు నిత్యం ఏఐ టెక్నాలజీని వినియోగించుకుని పర్యవేక్షణ సాగించాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే లావాదేవీలు పన్నుల వసూలులో వస్తున్న సమస్యలను అధిగమించడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని డిప్యూటీ సీఎం అధికారులకు సూచించారు. గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి కమర్షియల్ ట్యాక్స్ శాఖలోని ఎన్ఫోర్స్మెంట్, ఆడిట్ తదితర విభాగాల్లో సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఆదాయం పెంచుకునేందుకు కమర్షియల్ ట్యాక్స్ శాఖలో అంతర్గతంగా కమిటీలు వేసి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, కమర్షియల్ టాక్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్ఏ రిజ్వీ, కమిషనర్ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, డిప్యూటీ కమిషనర్లు సౌజన్య, వాసవి, సంయుక్తారాణి, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

# పూర్తి కావస్తున్న బతుకమ్మ కుంట

## ఈసారి అక్కడే బతుకమ్మ ఉత్సవాలకు ప్లాన్

## యాకుతుపురా ఘటనపై బాధ్యులపై చర్యలు ● హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టీకరణ



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** బతుకమ్మ కుంట పనులు పూర్తి కావొస్తున్నాయని, త్వరలో సీఎం ఆధ్వర్యంలో బతుకమ్మ కుంట ప్రారంభిస్తాం అని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నార . ఈసారి బతుకమ్మ పండుగ అక్కడే నిర్వహించేలా ప్లాన్ చేస్తున్నాం అని కమిషనర్ తెలిపారు.సున్నం చెరువులో పనులు ఆపమని కోర్టు నుంచి ఎలాంటి ఆర్డర్ రాలేదన్నారు. ఇకపోతే యాకుత్‌పురాలో ఐదేళ్ల బాలిక పాఠశాలకు వెళ్తూ ప్రమాదవశాత్తూ మ్యాన్ హోల్‌లో పడిపోయిన ఘటనపై హైడ్రా స్పందించింది. అయితే ఘటనపై వెంటనే గమనించిన బాలిక నాయనమ్మ, స్థానికులు సురక్షితంగా కాపాడారు. హైడ్రా సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పెద్ద ఎత్తున విమర్శలు రావడంతో ఘటనపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. యాకుత్‌పురా ఘటనపై రాజకీయపరంగా చేసే విమర్శలపై స్పందించను. భవిష్యత్‌లో మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకుంటాం అన్నారు. హైడ్రా వల్లే తప్పు జరిగిందని గుర్తించామని, ఘటనకు బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరంలో ఉన్న మ్యాన్‌హోల్స్‌పై ఆడిట్ చేస్తున్నాం. మూతలు సరిగాలేనివి గుర్తించి.. సంబంధిత ఏజెన్సీకి సెక్రటరీ ద్వారా రిఫర్ చేస్తాం. జీహెచ్ఎంసీ, వాటర్ బోర్డు, హైడ్రా మధ్య ఎలాంటి సమన్వయ లోపం లేదు. బ్లేమ్ గేమ్ కాకుండా సమన్వయంతో ముందుకెళ్లాల్సి ఉందన్నారు. మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్ ఇన్‌ఛార్జి ఈ ఘటనకు బాధ్యుడు.. అతనిపై చర్యలు తీసుకుంటాం. ఆ చుట్టుపక్కల నాలుగైదు మ్యాన్ హోల్స్ ఉన్నాయి.. అందులో ఒకటి వాటర్ బోర్డు వాళ్లు క్లీన్ చేశారు. ఘటన జరిగిన మ్యాన్ హోల్ మాత్రం హైడ్రా సిబ్బంది క్లీన్ చేశారు. మంచి చేస్తేనే మా ఖాతాలో వేసుకోవడం కాదు.. తప్పు జరిగినప్పుడు కూడా అంగీకరిస్తున్నాం. ఇతర శాఖలతో చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద ఇబ్బందులు లేవు. జీహెచ్ఎంసీ పెద్ద ఆర్గనైజేషన్.. మేము ఎవరిపై పెత్తనం చెలాయించట్లేదు. మా అందరికీ బాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నారు. మా శాంక్షన్ అయిన బడ్జెట్‌లో 3 నెలలది మాత్రమే రిలీజ్ అయింది. హైడ్రా పోలీస్ స్టేషన్‌లో త్వరలో కేసులు నమోదు చేస్తాం.



# మీ అభిప్రాయం చెప్పండి

## బీఆర్ఎస్ కు స్పీకర్ గడ్డం ప్రసాద్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేలు ఇచ్చిన వివరణపై స్పందన తెలియజేయాలని బీఆర్ఎస్ పార్టీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కోరారు. వారి వాదనలపై పార్టీ అభిప్రాయాన్ని మూడు రోజుల్లోగా తెలపాలని సూచిస్తూ లేఖ రాయడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.. వివరాల్లోకి వెళితే.. కారు గుర్తుపై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు అధికార కాంగ్రెస్ పార్టీకి దగ్గరైన సంగతి తెలిసిందే.. వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ పార్టీ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ ఆ పది మంది ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. ఇటీవల స్పీకర్‌ను కలిసిన సదరు ఎమ్మెల్యేలు తమపై వచ్చిన ఆరోపణలపై లిఖిత పూర్వకంగా వివరణ సమర్పించారు. ఆ వివరణలో తాము బీఆర్ఎస్ పార్టీని వీడ లేదని, ఇప్పటికీ అదే పార్టీలో కొనసాగుతున్నామని స్పష్టం చేశారు. కేవలం నియోజక వర్గ అభివృద్ధి పనుల గురించి చర్చించేందుకే ముఖ్యమంత్రిని కలిశామని తెలిపారు. తాము పార్టీ మారినట్లుగా తప్పుడు ప్రచారం చేసేందుకు తమ ఫొటోలను మార్ఫింగ్ చేశారని వారు తమ వివరణలో పేర్కొన్నారు. ఎమ్మెల్యేల నుంచి ఈ అనూహ్యమైన వివరణ రావడంతో, స్పీకర్ కార్యాలయం తదుపరి చర్యలకు ఉపక్రమించింది. వారు చెప్పిన విషయాలపై బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు వారికి లేఖ రాస్తూ, ఎమ్మెల్యేల వివరణపై మీ స్పందన ఏమిటో మూడు రోజుల్లోగా తెలియ జేయాలని కోరింది. దీంతో, ఇప్పుడు బంతి బీఆర్ఎస్ కోర్టు లోకి చేరింది. స్పీకర్ లేఖపై ఆ పార్టీ ఏ విధంగా స్పందించ నుందనే దానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుస్తుందో లేదో..

## మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 12:** మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను హామీలు ఇవ్వనని.. ఎందుకంటే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందో లేదో తెలియదని షాకింగ్ కామెంట్స్ చేశారు. అందుకే తాను హామీలు ఇవ్వనని చెప్పుకొచ్చారు. తన వంతుగా ప్రయత్నం మాత్రం చేస్తానని పేర్కొన్నారు మంత్రి జూపల్లి కృష్ణారావు. తన నియోజక వర్గంలోనూ హామీలు ఇవ్వనని తెలిపారు. ప్రజలకు ఏం పనులు కావాలో వాటిని మాత్రమే చేస్తానని స్పష్టం చేశారు. శుక్రవారం బోథ్‌లో ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ క్రమంలో మంత్రి జూపల్లి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. అయితే, మంత్రి జూపల్లి చేసిన ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ ఎలాంటి చర్యలు తీసుకుంటు-ందోనని కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుకుంటున్నారు.

# సింగరేణికి కొత్త బ్లాక్‌లు దక్కడం లేదు

- ఖనిజాల తవ్వకాల్లోనూ సింగరేణికి ప్రాధాన్యం ఇవ్వాలి
- గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యవుతున్న సింగరేణి
- మీడియా సమావేశంలో డిప్యూటీ సిఎం భట్టి



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** సింగరేణి సంస్థ కేవలం బొగ్గు గనులకే పరిమితం కాకుండా ఖనిజాల తవ్వకాల్లోనూ పాల్గొనాలని సింగరేణి బోర్డు నిర్ణయం తీసుకుందని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు తగ్గుతున్నాయని పేర్కొన్నారు. తద్వారా సింగరేణి సంస్థకు నష్టం జరుగుతుందని అన్నారు. ఈ మేరకు ఆయన శుక్రవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. సింగరేణి బోర్డు బొగ్గు తవ్వకాలు పెంచడంతోపాటు ఇతర మినరల్స్ మైనింగ్ చేయాలని నిర్ణయం తీసుకుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాయచూరు, దేవదుర్గ ప్రాంతాల్లో కాపర్ అండ్ గోల్డ్ మైనింగ్ యాక్షన్‌లో సింగరేణి పాల్గొందని గుర్తు చేశారు. దాని వల్ల సింగరేణి 37.75శాతం వాటాను దక్కించుకుందని హర్షం వ్యక్తం చేశారు. పలు రాష్ట్రాల్లోని ఎన్టీపీసీలకు సింగరేణి బొగ్గు సరఫరా చేస్తోందని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మరో 25 ఏళ్లకు సరిపడా మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నాయని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్‌లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్‌లు ఇప్పటికే ప్రైవేటు- వ్యక్తులకు వెళ్లాయని గుర్తు చేశారు. అందుకే సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనాలని సూచించారు. దాంతో సింగరేణిలో మరిన్ని ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. సింగరేణి గ్రీన్ ఎనర్జీ స్టోరేజ్‌లో భాగస్వామ్యం అవుతోందని పేర్కొన్నారు. దేశానికి క్రిటికల్ మినరల్స్ అందించడంలో భాగస్వామ్యం ఉండాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు వెళ్తుందని భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. కీలక ఖనిజాల వెలికితీతలో కూడా కేంద్రం సింగరేణి సంస్థకు అవకాశం కల్పించాలని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాయచూర్, దేవదుర్గ్ బెల్ట్ లో రాగి, బంగారం ఖనిజాల అన్వేషణలో, కర్ణాటకలో రాగి, బంగారం, మైనింగ్ గనుల తవ్వకాల వేలంలో సింగరేణి సంస్థ పాల్గొన్నదని భట్టి తెలియజేశారు. కీలక ఖనిజాల తవ్వకాల కోసం సింగరేణి గ్లోబల్ అనే పేరుతో వెళ్తుందని, దేశంలో జరుగుతున్న బొగ్గు గనుల వేలంతో కొన్నాళ్లుగా సింగరేణి పాల్గొనడం లేదని చెప్పారు. సింగరేణి సంస్థ వేలంలో ఎందుకు పాల్గొనడం లేదో తాము పరిశీలించామని అన్నారు. సింగరేణి సంస్థ వేలంలో పాల్గొనకపోతే బొగ్గు బ్లాక్ లు ప్రైవేటు- వ్యక్తులకు వెళ్తాయని, సింగరేణి సంస్థకు అదనంగా రావాల్సిన బొగ్గు బ్లాక్ లు దక్కడం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. కొత్త బ్లాక్ లు కేటాయించకపోవడంతో సింగరేణి సంస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు బ్లాక్ లు దక్కని పరిస్థితి వస్తోందని, కొత్త బ్లాక్ లు రాకుంటే సింగరేణి మూసి వేయాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. సింగరేణికి కొత్త బ్లాక్ లు రాకపోవడంతో ఆ సంస్థతో పాటు- రాష్ట్రానికి నష్టం అని హెచ్చరించారు. వేలం ద్వారా పొందే రాయల్టీ ఆ రాష్ట్రాలకే చెందుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.


# ఉపరితల ఆవర్తనంతో అల్పపీడనం

- తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం
- మానేరు వాగులో చిక్కుకు పోయిన ట్రాక్టర్లు
- హైదరాబాద్ మూసీకి వరదపోటు



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** ఉపరితల ఆవర్తనం ప్రభావంతో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడిందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న రెండురోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలు కురిసే వీలుందని తెలిపింది. ఆదివారం వరకు మరికొన్ని జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే అవకాశముందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఇవాళ ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. శనివారం నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. వర్షాల ప్రభావంతో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే వీలుందని తెలిపింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వర్షాలు దంచి కొడుతున్నాయి. భారీ వర్షాలకు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో మానేరు వాగుకు ఇంతకింతకూ పెరుగుతూ భయంకరంగా ప్రవహిస్తోంది. శుక్రవారం ఉదయం ఇసుక కోసం వెళ్లిన ట్రాక్టర్లు మానేరు వరదలో చిక్కుకున్నాయి. ఎనిమిది ట్రాక్టర్లు వరదల్లో చిక్కుకోవడంతో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిల్లపల్లి- ఒడేడ్ గ్రామాల మధ్య గల మానేరు వాగులోకి ఇసుకకోసం వెళ్లిన 8 ట్రాక్టర్లు వరదలో చిక్కుకున్నాయి. మొదట అంతగా వరద లేకపోవడంతో ఇసుకను తవ్వుతూ ఉన్నారు. ఉన్నట్లుండి ఒక్కసారిగా నీటి ప్రవాహం పెరగటంతో ట్రాక్టర్లను అక్కడే వదిలేసి డ్రైవర్లు, కూలీలు వెంటనే బయటకు పరుగెత్తారు. ప్రవాహం పెరుగుతుండటంతో పరిస్థితి భయంకరంగా తయారైంది. వరద ఉధృతికి ట్రాక్టర్లు ఒరిగి పోయిన దృశ్యాలు ఆంతోళన కలిగిస్తున్నాయి. అయితే ఎలాంటి ప్రాణ నష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు పోలీసులు. వెంటనే అక్కడికి చేరుకుని సిబ్బందితో కలిసి సహాయక చర్యలు స్థానిక పోలీసులు చేపట్టారు. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద పోటెత్తడంతో ఉస్మాన్ సాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో జలమండలి అధికారులు గండిపేట జలాశయం ఆరు గేట్లను నాలుగు అడుగుల మేర పైకి ఎత్తి 2652 క్యూసెక్కుల వరద నీటిని దిగువనున్న మూసీలోకి విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం జలాశయంలోకి 2000 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోందని అధికారులు తెలిపారు. మరోవైపు గేట్లు- ఎత్తడంతో మూసీలో వరద ఉధృతి మరింత పెరిగింది. నార్సింగి, మంచిరేవుల మధ్య ఉన్న కల్వర్టు పైనుంచి ఈ వరద నీరు ప్రవహించడంతో అధికారులు ఇరువైపులా రాకపోకలను నిలిపివేశారు. మూసీలో వరద ప్రవాహం అధికంగా ఉండటంతో మున్సిపల్, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు లోతట్టు- ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. కరీంనగర్ జిల్లా సైదాపూర్ పరిధిలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. న్యాళ చెరువు, ఆకునూరు ఊర చెరువు సహా పలు కుంటలు వరదనీటితో నిండిపోయాయి. దీంతో పలు గ్రామాల్లో పంటపొలాలు నీటమునిగాయి. సోమారంలో ఆదర్శ పాఠశాల పరిసరాలు జలమయమయ్యాయి. అక్కడి వసతి గృహం చుట్టూ మోకాలి లోతు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని బొమ్మకల్ వద్ద కల్వర్టుపై వరద ఉధృతి అధికంగా ఉండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వెనుకేపల్లి తుమ్మలచెరువు మత్తడి పడుతుండడంతో అటు-వైపు రైతులు పంట పొలాలకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటు-న్నారు. మరో మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపూర్ తహశీల్దార్ శ్రీనివాస్, ఎస్సై తిరుపతి కోరారు. అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దన్నారు. రైతులు పంట పొలాలకు వెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గురువారం రాత్రి సైదాపూర్‌లో 102 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు- అధికారులు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కురిసిన భారీ వర్షానికి వాగులు, కుంటలు పొంగి ప్రవహిస్తున్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్ గ్రామ పరిధిలోని ఇందిరాసాగర్ నిండుకుండలా మారి అలుగు పోస్తోంది. మజీద్‌పూర్, గుంతపల్లి గ్రామాల మధ్య ఏరులో వరద నీరు ఉరకలేస్తోంది. కల్వర్టు మీదుగా వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

# బ్రహ్మానందం ప్రతిభ కలిగిన నటుడు



- తెరపై ఆయన కనిపిస్తేనే ఆనందం
- ఆత్మకథ పుస్తకాన్ని ఆవిష్కరించిన వెంకయ్య

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** తెలుగు సినిమా పరిశ్రమకు దొరికిన వజ్రం హాస్యనటు-డు బ్రహ్మానందం. తెలుగు చిత్రాల్లోనే కాకుండా అనేక విభిన్న భాషా చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా పరిచయం అక్కర్లేని వ్యక్తిగా ఎదిగిన ఆయన ప్రయాణం ఎంతోమందికి మార్గదర్శకం. బ్రహ్మానందం తాజాగా రాసిన తన ఆత్మకథ పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. స్కీన్ మీద బ్రహ్మానందం కనిపిస్తేనే ప్రేక్షకులకు నవ్వొస్తుందని వెంకయ్య నాయుడు అన్నారు. బ్రహ్మానందం హిందీ, ఇంగ్లిష్ లో మి అండ్ మై పేరుతో పుస్తకాన్ని రాయగా, ఈ పుస్తకాన్ని ఢిల్లీలో వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ.. బ్రహ్మానందం సినిమాల్లో ఎనలేని పేరును సంపాదించుకున్నారు. ఆయన జీవిత చరిత్రను హిందీ, ఇంగ్లిష్ లో తీసుకొచ్చారు. ఆ పుస్తకాన్ని నేను ఆవిష్కరించడం సంతోషంగా ఉంది. బ్రహ్మానందం ఇప్పటికే 1200 ల సినిమాల్లో నటించారు. ఆయన ప్రేక్షకులకు ఎప్పటికీ ఫేవరెట్. ఆయన పుస్తకం ఆరు భాషల్లో వస్తోంది. బ్రహ్మానందం స్క్రీన్ మీద కనిపిస్తేనే ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు. బ్రహ్మానందం ఇప్పటికీ సినిమాల్లో నటిస్తూనే ఉన్నారు. ఆయన అలుపెరగని ఆర్టిస్ట్. ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ మాతృభాషను నేర్చుకోవాలి. ఈ పుస్తకాన్ని హిందీ భాషలో తేవడం సంతోషం. ఎందుకంటే ఎక్కువ మంది మన దేశంలో మాట్లాడేది హిందీ భాష. మాతృభాషతో పాటు- అవసరం అయిన భాషలు నేర్చుకకోవాలి. దేశంలో ఎక్కువ మందికి చేరువ కావాలంటే హిందీ అవసరం. ప్రపంచంలో మనుగడ సాగించి ఎదగాలంటే ఇంగ్లిష్ అవసరం. మన ఇండియా అభివృద్ధి బాగా చెందుతోంది అంటూ తెలిపారు వెంకయ్య నాయుడు. 30 ఏళ్ల సినీప్రస్థానంలో వెయ్యికిపైగా చిత్రాల్లో నటించిన హాస్యరాజు బ్రహ్మానందం అని వెంకయ్య నాయుడు కొనియాడారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన గొప్పనటుడని ప్రశంసించారు. పాకపాకలు షో ద్వారా బ్రహ్మానందం సినీరంగంలోకి అడుగుపెట్టారని గుర్తు చేశారు. సాధారణ కుటుంబం నుంచి సినీ రంగంలోకి వచ్చి శిఖరాగ్ర స్థానానికి చేరుకున్న ఆయన ప్రస్థానం ఒక ప్రభంజనమని కొనియాడారు. ఈ పుస్తకం దేశవ్యాప్తంగా ఉన్న పాఠకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సేవా కార్యక్రమాల్లోనూ ముందుండే బ్రహ్మానందం.. మానవతా విలువలకు ప్రతీకని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.



# ఓటు చోరీ కాదు.. ఎమ్మెల్యేల చోరీపై మాట్లాడాలి

## రాహుల్‌కు కేటీఆర్ గట్టి సవాల్

**హైదరాబాద్,సెప్టెంబర్12 :** బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి మండిపడ్డారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ ద్వంద్వ ప్రమాణాలపై కూడా కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. పార్టీ మార్చిన ప్రతి ఒక్క ఎమ్మెల్యేను రాహుల్ గాంధీతో సహా అనేక మంది కాంగ్రెస్ నేతలు స్వయంగా కలిశారని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ నేతలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలు తీసుకున్న ఫోటోలను సోషల్ మీడియాలో చూపించి ఇవ్వాళ వీళ్లను మీరు గుర్తుపట్టగలరా అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ టికెట్ మీద గెలిచి కాంగ్రెస్ కండువా కప్పుకున్న ఎమ్మెల్యేలు, ఇప్పుడు మేము కాంగ్రెస్‌లో చేరలేదని అంటున్నారు.. ఇది ఎంత వరకు కరెక్ట్ అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. అది కాంగ్రెస్ కండువా కాదు అని అంటు-న్నారు, మీరు దీన్ని ఒప్పుకుంటారా అని కేటీ-ఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ఇది ఎమ్మెల్యేల చోరీ కాకపోతే ఇంకేమిటి?' అంటూ రాహుల్ గాంధీని నిలదీశారు. ఓటు- చోరీ గురించి రాహుల్ గాంధీ చేస్తున్న ఆరోపణలకంటే, ఎమ్మెల్యేల చోరీ కూడా చిన్న నేరం కాదని వ్యాఖ్యానించారు. ఈ ద్వంద ప్రమాణాలపై రాహుల్ గాంధీకి సిగ్గు లేదని కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు

# సింగరేణిలో జెండా ఎగరేస్తాం

## జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** సింగరేణి ఎన్నికల్లో గెలవబో-యేది మనమేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అవినీతిపై సీబీఐకి ఫిర్యాదు చేస్తామని ఆమె తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ జాగృతి కార్యాలయంలో హెచ్ఎంఎస్ - సింగరేణి జాగృతి సంయుక్త సమావేశం ఏబీ సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఇటీవల హెచ్ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలిగా ఎన్నికైన కల్వకుంట్ల కవిత ఈ సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణిలో అవినీతి రాజ్యమేలుతోందని కవిత ఆరోపించారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్ఎంఎస్ జెండా ఎగురబోతోందని ఆమె జోస్యం చెప్పారు. అవినీతిని కట్టడి చేయకుంటే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని కవిత హెచ్చరించారు.

# రైతు సమస్యలు ప్రస్తావిస్తే కేసులా

## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్,సెప్టెంబర్12:** రైతుల యూరియా కష్టాలను చూపిస్తే మీడియాపై కేసులు పెడతారా..? అణిచివేతలు, ఆంక్షలతో జర్నలిస్టులను భయపెడుతారా..? అని కాంగ్రెస్ సర్కార్‌ను మాజీ మంత్రి హరీశ్‌రావు నిలదీశారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకు ప్రయత్నించిన ఖమ్మం రిపోర్టర్ సాంబశివరావుపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గం అని మండిపడ్డారు. రైతుల సమస్యలను తెలుసుకునేందుకు వెళ్లిన జర్నలిస్టుపై పోలీసులు ఉల్టా కేసులు పెట్టడం రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం. గడిచిన 2 నెలలుగా రైతులు యూరియా కోసం అష్టకష్టాలు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం.. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎత్తి చూపుతున్న మీడియా ప్రతినిధులపై కేసులు పెట్టడం శోచనీయం. శాంతిభద్రతల నిర్వహణను పక్కన పెట్టి ప్రజల గొంతు నొక్కేందుకు పోలీసులను వాడడం అప్రజాస్వామికం. జర్నలిస్ట్ సాంబశివరావుపై పెట్టిన కేసులను తక్షణం ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కామారెడ్డి కాంగ్రెస్ సభ వాయిదా



**హైదరాబాద్, సెప్టెంబర్ 12:** కామారెడ్డిలో 15న జరగనున్న సభను టీపీసీసీ వాయిదా వేసింది. భారీ వర్షాల సూచనతో సభను వాయిదా వేసినట్లు తెలిపింది. సభ తిరిగి ఎపుడు నిర్వహిస్తామనేది త్వరలో చెబుతామని ప్రకటించింది. బీసీ డిక్లరేషన్ ప్రకటించిన కామారెడ్డి గడ్డ మీద నుంచే రిజర్వేషన్లకు అడ్డుగా ఉన్న బీజేపీ సర్కారు మీద సమర శంఖం పూరించేందుకు కాంగ్రెస్ సిద్ధమైన సంగతి తెలిసిందే.. ఈ క్రమంలోనే సెప్టెంబర్ 15న కామారెడ్డిలో భారీ బహిరంగసభ నిర్వహించేందుకు ఏర్పాట్లు- చేస్తోంది. భారీ సభ నిర్వహించడం బీజేపీ మీద ఒత్తిడి తీసుకురావాలని కాంగ్రెస్ నాయకత్వం సన్నాహాలు చేస్తోంది. కామారెడ్డి సభకు కనీసం 2 లక్షల మందిని సమీకరించాలని పార్టీ నాయకులు టార్గెట్ గా పెట్టుకున్నారు. కామారెడ్డి, నిజామాబాద్, రాజన్న సిరిసిల్లా జిల్లాల నుంచి ప్రధానంగా జనాన్ని తరలించాలని భావిస్తు న్నారు. ఈ జిల్లాలకు చెందిన ముఖ్య నాయకులతో పీసీసీ లీడర్లు జనాలను తరలించే విషయంలో చర్చిస్తున్నారు. కామారెడ్డికి దగ్గరగా ఉండే మండలాలపై ఫోకస్ పెట్టాలని సూచిస్తున్నారు. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు కూడా రానుండడంతో గ్రామ, మండలస్థాయి లీడర్లు కూడా ఉత్సాహం పనిచేసే అవకాశం ఉందని ఆశిస్తున్నారు. ఈ సభకు కాంగ్రెస్ జాతీయ స్థాయి నాయకులు హాజరు కావచ్చునని తెలుస్తోంది. ఈ క్రమంలోనే సభ నిర్వహణ, జన సమీకరణ తదితర అంశాలను పరిశీలించేందుకు ఆదివారం కామారెడ్డిలో సన్నాహాక సమావేశం జరిగింది. సభ సక్సెస్ చేసేందుకు ఎలా పని చేయాలో పార్టీ శ్రేణులకు పీసీసీ చీఫ్ మంత్రులు దిశానిర్దేశర చేశారు. అయితే తెలంగాణకు భారీ వర్షాల హెచ్చరికతో సభను వాయిదా వేస్తున్నట్లు- టీపీసీసీ ప్రకటించింది.

సంపాదకీయం



# దేశాన్ని దారిలో పెట్టాల్సిన బాధ్యత యువతదే!

ఒకప్పుడు జాతీయ రాజకీయాల్లో దక్షిణాది నేతలదే హవాగా ఉండేది. ఇప్పుడు అంతగా కనిపించడం లేదు. ముఖ్యంగా తెలుగు వారు జాతీయ రాజకీయాల్లో అరుదుగా ఉన్నారు. క్రమంగా ఒక్కొకరే కనుమరుగు అవుతున్నారు. కొత్త తరం రావాల్సి ఉన్నా రావడంలేదు. యువత రాజకీయాల్లో రాణించాల్సి ఉంది. దేశం అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వేళ కొత్త తరాన్ని ఆహ్వానించాలి. రాజకీయాల్లో కూడా రిజర్వేషన్లు రావాలి. రిజర్వేషన్లు వస్తేనే పదవులు పట్టుకుని వేలాడుతున్న వారి స్థానంలో కొత్త రక్తం వస్తుంది. సర్పంచ్ నుంచి, ఎమ్మెల్యేలు, ఎంపిలకు కాలపరిమితి విధించుకోవాల్సి ఉంది. దేశం మూస పద్దతిలో నడవడం వల్లనే బంగ్లాదేశం, నేపాల్‌లో తిరుగుబాట్లు వచ్చాయి. నేపాల్‌లో యువతే ముందుకు కదిలింది. రాజకీయ స్వార్థంతో తీసుకున్న నిర్ణయాలను నిరసించడం ద్వారా దేశాన్ని కదిలించారు. దేశం ఏదైనా పదవీకాంక్షతో చేస్తున్న రాజకీయాల వల్ల ఆ దేశం పురోగమించడం లేదు. మనదేశంలోనూ ఇలాంటి సమస్యలే ఉన్నాయి. వీటిని నిలదీయాల్సి ఉంది. అందువల్ల యువతరం కొత్త ఆలోచనలతో రాజకీయాల్లో అడుగు పెట్టాల్సి ఉంది. పివి నరసింహారావు, జైపాల్ రెడ్డి, పర్వతనేని ఉపేంద్ర, సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్ రెడ్డి లాంటి నేతల మరణం తరవాత అంతగా ప్రభావితం చేయగలిగిన నేతలు రావడం లేదు. వెంకయ్యనాయుడు పదవీ విరమణ తరవాత రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉన్నారు. దీంతో తెలుగువారి పాత్ర అంతకంతకూ కనుమరుగు అవుతోంది. ముఖ్యంగా జాతీయ రాజకీయాల్లో తెలుగు వారి పాత్ర లేకుండా పోతోంది. పూర్వపు ఎన్‌డిఎలో చంద్రబాబు నాయుడు కన్వీనర్‌గా బాగానే రాణించారు. ఒకప్పుడు ప్రధాని, రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి స్థాయికి ఎదిగిన నేతలు ఇప్పుడు అక్కడ కనిపించడం లేదు. చక్రం తిప్పే స్థాయి నుంచి ఇప్పుడంతా తెరమరుగు అవుతూ వచ్చారు. గతేడాది సీతారాం ఏచూరి మరణం, మొన్నీ మధ్యనే వయోభారంతో సురవరం సుధాకర్ రెడ్డి మరణంతో జాతీయస్థాయిలో నిలువగలిగిన నేతలు లేకుండా పోయారు. ఒకప్పుడు సర్వేపల్లి రాధాకృష్ణ, నీలం సంజీవరెడ్డి, పివి నరసింహారావు, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి ఉద్దండులు జాతీయ రాజకీయాల్లో తమదైన ముద్ర వేశారు. తరవాత జైపాల్ రెడ్డి, విద్యాసాగర్ రావు, వెంకయ్యనాయుడు, సురవరం సుధాకర్ రెడ్డి, సీతారాం ఏచూరిలు కనిపించేవారు. ఇప్పుడు ఒక్కొక్కరే అదృశ్యమవుతూ వచ్చారు. ఉపరాష్ట్రపతి పదవి విరమణ తరవాత వెంకయ్య నాయుడు జాతీయ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కరీంనగర్‌కు చెందిన సిహెచ్ విద్యాసాగర్ రావు గవర్నర్ పదవి తరవాత ఇంటికే పరిమితం అయ్యారు. నిజానికి కెసిఆర్ జాతీయ రాజకీయాల్లో కొనసాగివుంటే మంచి నేతగా రాణించేవారు. ఆయన కూతురు కవితను జాతీయ రాజీయాల్లో కొనసగించినా ఆమె మంచి పట్టు సాధించేవారు. ఎందుకంటే కవిత మంచి ఇంగ్లీష్, హిందీ, ఉర్దూలలో మాట్లాడగలిగే సత్తా ఉన్న నేత. కానీ కెసిఆర్ ఎందుకనో ఆ వైపుగా ఆలోచించలేదు. ఇవాళ ఆమె ఢిల్లీ రాజకీయాల్లో ఉండివుంటే బిఆర్ఎస్‌కు ఇప్పుడీ దుర్గతి పట్టివుండేది కాదు. కెసిఆర్ స్వార్థ, కుటుంబ రాజకీయాల్లో పడిపోవడం వల్ల తనకున్న అవకాశాలను కోల్పోయారనే చెప్పాలి. తెలంగాణ సాధించిన తరవాత కుటుంబ రాజకీయాలను పక్కన పెట్టివుటే కెసిఆర్ అద్భుతంగా రాణించే వారు. భాషాపటిమ, వాక్చాతుర్యం కూడా అద్భుతంగా ఉన్న నేతగా కెసిఆర్ దేశ ప్రజలకు సుపరిచితం.కుటుంబ రాజకీయాలతో ఆయన తనకున్న ఇమేజ్‌ను దెబ్బ తీసుకున్నారు. లేకుంటే జాతీయ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగేవారు. జాతీయ రాజకీయాల్లో మనపాత్ర లేకుంటే ఉత్తరాది వారి పెత్తనం సాగనుంది. ఇప్పటికే బిజెపిలో కేవలం గుజరాత్ పెత్తనమే సాగుతోంది. దేశంపై వారిద్దరే అజమాయిషీ చెలాయిస్తున్నారు. అమిత్ షాకు ఇంగ్లీష్ అంతగా వచ్చినట్లు ఎక్కడా చూడలేదు. కానీ హోంమంత్రిగా నెట్టుకు వస్తున్నారు. జాతీయ రాజకీయాల్లో రాణించాలంటే హిందీ, ఆంగ్లంపై పట్టుతో ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే దేశ రాజకీయాలను ఔపోసన పట్టాలి. సమస్యలపై అవగాహన ఉండాలి. వాటిపై పోరాటం చేసే సత్తా ఉండాలి. అప్పుడే రాణించగలరు. తెలుగుదేశం నుంచి కేంద్ర విమానాయన మంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న రామ్మోహన్ నాయుడు కొంత లోటు పూడ్చే అవకాశాలు లేకపోలేదు. అయితే పార్టీ ఆయనకు పూర్తి స్వేచ్ఛను ఇచ్చినప్పుడే ఇది సాధ్యం. ఎందుకంటే రామ్మోహన్ నాయుడు కూడా బాగా చదువుకున్న వాడే కాకుండా యువకుడు. చంద్రబాబు ఆయనకు బాగానే ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇంగ్లీష్, హిందీలపై బాగా పట్టు సాధించారు. సమస్యలపై అవగాహన ఉంది. అనర్గళంగా మాట్లాడే స్వభావం ఉంది. పార్లమెంటులో చర్చల్లో ఆయన బాగా రాణిస్తున్నారు. ఢిల్లీ స్థాయిలో పార్టీ వ్యవహారాల్లో కూడా రామ్మోహన్ నాయుడును ప్రోత్సహిస్తే తెలుగుదేశం పార్టీకి మంచి బలం లభించగలదు. తెలంగాణ కు చెందిన కెఆర్ సురేశ్ రెడ్డి కూడా మంచి వక్త. హిందీ, ఇంగ్లీష్‌లలో కూడా ఆయన దిట్ట. కానీ బిఆర్ఎస్ ఆయన వాణిని వినియోగంచు కోవడం లేదు. ఇకపోతే దక్షిణాదికే వస్తే...నిర్మలా సీతారామన్ కూడా మంచి వక్త. సమస్యలపై అవగాహన ఉన్న నేత. ఆంగ్లం, హిందీల్లో బాగా పట్టుంది. అయితే ఆమె కేవలం రబ్బర్ స్టాంప్ రాజకీయాలకు అలవాటు పడ్డారు. పార్టీ లైన్ కన్నా, మోడీ లైన్‌లోనే ఆమె మసలుకోవాల్సి ఉంది. ఈక్రమంలో యువత రాజకీయాల్లో రావడానికి మంచి అవకాశం ఉంది. అందుకు ప్రస్తుతం ఖాళీ కూడా ఉంది. దీనిని పూడ్చగలిగే సత్తా ఉన్న నేతలు ముందుకు సాగితే మంచిది.

# ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ ప్రమాణం

- రాష్ట్రపతి భవన్‌లో ప్రమాణం చేయించిన ద్రౌపది ముర్ము
- హాజరైన ప్రధాని మోడీ, పలువురు ప్రముఖులు





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** భారత నూతన ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీతోపాటు–, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, మాజీ ఉప రాష్ట్రపతులనూ ఈ కార్యక్రమానికి ఆహ్వానించారు. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్‌ఖడ్, వెంకయ్యానాయుడు, హమీద్ అన్సారీ తదితరులు కూడా హాజరయ్యారు. కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, పియూష్ గోయెల్, ధర్మేంద్ర ప్రదాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీయే కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఉప రాష్ట్రపతి ఎన్నికకు ఈనెల 9న జరిగిన పోలింగ్‌లో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ తన సమీప ప్రత్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిపై 152 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఎన్నిక లాంఛనాలన్నీ పూర్తి కావడంతో గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవికి సీపీ రాధాకృష్ణన్ రాజీనామా చేశారు. దీంతో మహారాష్ట్ర బాధ్యతలను గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు రాష్ట్రపతి ముర్ము అప్పగించారు. ఆర్ఎస్ఎస్, జన్‌సంఘ్ లాంటి సంస్థలతో 16 ఏండ్లకే రాధాకృష్ణన్ రాజకీయ జీవితం ప్రారంభమైంది. 1996లో తమిళనాడు బీజేపీ కార్యదర్శిగా, 2003 నుంచి 2006 మధ్య అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో ఆయన రాష్ట్రంలో 93 రోజుల పాటు 19 వేల కి.మీ రథయాత్ర నిర్వహించారు. 2024, జూలై 31న ఆయన మహారాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు జార్ఖండ్ గవర్నర్‌గా ఏడాదిన్నర పాటు చేశారు. తెలంగాణ ఇన్‌చార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ పనిచేశారు. 1998, 1999లో కోయంబత్తూర్ నుంచి ఆయన రెండుసార్లు ఎంపీగా చేశారు. అభిమానులు ఆయనను తమిళనాడు మోదీగా పిలుస్తారు.

# నేపాల్‌లో దారుణ ఘటన

**హోటల్‌కు నిప్పు పెట్టిన దుండగులు ● యూపీకి చెందిన మహిళ మృతి**



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12 :** పొరుగు దేశం నేపాల్‌లో జడ్ జనరేషన్–యువత నిర్వహిస్తున్న ఆందోళనలు తారాస్థాయికి చేరాయి. ఆర్మీ కంట్రోల్‌లోకి తీసుకున్న తర్వాత పరిస్థితులు కాస్త చక్కబడినట్లే కనిపించినా.. అక్కడక్కడ నిరసనకారులు పేట్రేగిపోతున్నారు. నిరసనల్లో భాగంగా ఒక హోటల్‌కు నిప్పు పెట్టడంతో భారత్‌కు చెందిన మహిళ చనిపోవడం దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌కు చెందిన రాజేశ్ గోలా అనే 57 ఏళ్ల మహిళ చనిపోయింది. టూర్‌కు వెళ్లిన కుటుంబం హయత్ రెజెన్సీలో ఉండగా, ఆందోళన కారులు నిప్పు పెట్టారు. హోటల్ మంటల్లో చిక్కుకోవడంతో దూకి పారిపోయే ప్రయత్నంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. మంటలు పూర్తిగా వ్యాపించడంతో భయంతో ఒక్కసారిగా బిల్డింగ్ మీది నించి జంప్ చేసింది. దీంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమె భర్త రాంవీర్ సింగ్ గోలా ఆమెను ఖాట్మండులోని త్రిభువన్ యూనివర్సిటీ ఆస్పత్రికి తరలించాడు. అప్పటికే ఆమె చనిపోయినట్లు వైద్యులు ప్రకటించారు.

# ఈ యేడాది చివర్లో భారత్‌కు ట్రంప్

**క్వాడ్ దేశాధినేతల సమావేశాల్లో పాల్గొనే ఛాన్స్**



**వాషింగ్టన్, సెప్టెంబర్ 12:** రష్యా చమురు కొనుగోలు కారణం చూపి ట్రంప్ విధించిన భారీ సుంకాలతో భారత్–అమెరికా మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ప్రస్తుతం రెండు దేశాల మధ్య సుంకాల వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటు– చేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ ఈ ఏడాది చివర్లో భారత్‌కు వచ్చే అవకాశం ఉంది. ఈ ఏడాది నవంబర్‌లో భారత్‌లో జరగనున్న క్వాడ్ దేశాధినేతల సదస్సుకు ట్రంప్ హాజరయ్యే అవకాశం ఉన్నట్లు– భారత్‌కు కాబోయే అమెరికా రాయబారి సెర్గీ గోర్ వెల్లడించారు. ఈ సదస్సు కోసం ఆయన ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. ఈ పర్యటనకు సంబంధించి ఇంకా చర్చలు జరుగుతున్నాయని వివరించారు.

# స్పైస్‌జెట్ విమానానికి తప్పిన ముప్పు

**టేకాఫ్ సమయంలో ఊడిన చక్రం ● ముంబైలో క్షేమంగా దిగిన విమానం**




**ముంబై, సెప్టెంబర్ 12:** ఓ స్పైస్‌జెట్ విమానానికి ఊహించని ప్రమాదం ఎదురైంది. టేకాఫ్ సమయంలోనే విమాన చక్రాల్లో ఒకటి ఊడిపోయింది. అయినప్పటికీ ప్రయాణాన్ని కొనసాగించిన ఆ విమానం ముంబయి విమానాశ్రయంలో సురక్షితంగా దిగింది. దీంతో ప్రయాణికులు సహా సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ముందస్తుగా ఎమర్జెన్సీ ప్రకటించిన అధికారులు సంబంధిత చర్యలు చేపట్టారు. విమాన ల్యాండింగ్‌కు సంబంధించి వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. గుజరాత్‌లోని కండ్లా నుంచి ముంబయికి క్యూ400 స్పైస్‌జెట్ విమానం శుక్రవారం మధ్యాహ్నం బయలుదేరింది. ఆ సమయంలో విమానంలో 75 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే, టేకాఫ్ అయిన వెంటనే విమాన చక్రాల్లో ఒకటి రన్‌వేపైనే ఊడిపోయింది. విమానం నుంచి ఏదో వస్తువు పడినట్లు– గుర్తించిన ఎయిర్‌పోర్టు టవర్ కంట్రోల్ అధికారులు.. రన్‌వేపైకి తనిఖీ బృందాలను పంపించారు. విమానం –టైరు అని గుర్తించిన వెంటనే అప్రమత్తమయ్యారు. ముంబయి విమానాశ్రయ అధికారులకు సమాచారం అందించారు. కుడివైపు ఉన్న రెండు–టైర్లలో ఒకటి ఊడిపోయినట్లు– సమాచారం. దీంతో ఎమర్జెన్సీ ప్రకటించిన పైలట్లు–.. సురక్షితంగా దించారు. ఈ ఘటనను విమానయాన సంస్థ ధ్రువీకరించింది. విమానం సొంతశక్తితోనే –టె–ర్మినల్‌కు చేరుకుందని, ప్రయాణికులు సురక్షితంగా దిగారని వెల్లడించింది.

# సుప్రీంకోర్టు ఆవరణలో నిషేధాజ్ఞలు

**రీల్స్ తదితర కార్యకలాపాల నిషేధం**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 12:** సుప్రీంకోర్టు ప్రాంగణంలోని హై సెక్యూరిటీ జోన్‌లో ఫొటోలు, రీల్స్ చేయడం, వీడియోలు తీయడంపై సర్వోన్నత న్యాయస్థానం నిషేధం విధిస్తూ సర్క్యులర్ జారీ చేసింది. సెప్టెంబరు 10న జారీచేసిన ప్రకటనలో మీడియా సిబ్బంది ఇంటర్వ్యూలు, వార్తలకు సంబంధించిన ప్రత్యక్ష ప్రసారాలను కేవలం భద్రతా ప్రమాణాలకు అనుగుణమైన జోన్‌లో మాత్రమే నిర్వహించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. కోర్టు ప్రాంగణంలో అధికారిక వినియోగానికి మినహా, వీడియోగ్రఫీ, రీల్స్ చేయడానికి, ఫొటోలు తీయడం కోసం ఉపయోగించే ఫోన్స్, కెమెరా, –ట్రైపాడ్, సెల్ఫీ స్టిక్ వంటి పరికరాలను న్యాయస్థానం నిషేధించింది. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై బార్ అసోసియేషన్ లేదా రాష్ట్ర బార్ కౌన్సిల్ తగిన చర్యలు తీసుకోవాలి. మీడియా సిబ్బంది, నిబంధనలను అతిక్రమిస్తే ఆ మీడియాకి నెల పాటు– ప్రాంగణంలోకి అడుగు పెట్టకుండా ఆదేశాలు ఇవ్వవచ్చు. కోర్టు సిబ్బంది లేదా రిజిస్ట్రీ, సంబంధిత ఉన్నత అధికారులు ఉల్లంఘనలకు పాల్పడితే తీవ్రంగా పరిగణిస్తూ.. వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటాం అని సర్క్యులర్‌లో పేర్కొంది. హై సెక్యూరిటీ– జోన్‌లో సిబ్బంది, న్యాయవాదులు లేదా ఇతరులు ఫొటోలు లేదా వీడియోలు తీయకుండా నిరోధించే హక్కు భద్రతా సిబ్బందికి ఉంటుందని జారీ చేసిన సర్క్యులర్‌లో పేర్కొంది.

# డీజిల్‌లో ఐసోబుటనాల్ మిశ్రమం

**ఇందన ధరల దృష్ట్యా ప్రయోగం**

**కేంద్రమంత్రి గడ్కరీ వెల్లడి**



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 12:** దేశంలో ఇంధన దిగుమతుల ఖర్చును తగ్గించేందుకు ఇథనాల్ కలుపుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఇ20 పెట్రోల్ వాడకం గురించి వాహనదారుల్లో ఉన్న అపోహలపై కేంద్రం క్లారిటీ–ఇచ్చింది. అయితే తాజాగా ఇథనాల్‌కు బదులుగా ఐసోబుటనాల్‌ను డీజిల్‌లో కలపనున్నట్లు– కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. డీజిల్‌లో ఇథనాల్‌ను కలిపే ప్రయోగం విజయవంతం కాలేదని.. అందువల్ల దానికి బదులుగా ఐసోబుటనాల్ మెరుగైనది గుర్తించినట్లు– చెప్పారు. డీజిల్‌లో ఇథనాల్ మిక్స్ చేసినప్పుడు ఇంజిన్ సమస్యలతో పాటు– కొన్ని సాంకేతిక సమస్యలు వచ్చాయని చెప్పారు. బయోఫ్యూయల్ మిక్సింగ్ విదేశీ కరెన్సీని ఆదాచేయటంతో పాటు– భారీ ఫ్యూయెల్ బిల్లుల నుంచి ఉపశమనం కల్పిస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. పెట్రోల్ లో ఇథనాల్ మిక్సింగ్ పై సోషల్ మీడియాలో తనపై కావాలనే తప్పుడు ప్రచారం కొనసాగించాలని గడ్కరీ ఇటీవల అన్నారు. అవి పూర్తిగా పెట్రోల్ లాబీ స్పాన్సర్ చేసిన పెయిడ్ ప్రచారం అన్నారు గడ్కరీ. ఈ20 ఇంధనానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం రాజకీయంగా ప్రేరేపించబడిందని అన్నారు. ఇథనాల్ వల్ల వాహనాల ఇంజన్లు పాడవుతాయనం పూర్తిగా నిరాధారమైనదిగా కొట్టిపడేశారు. కానీ కొందరు నిపుణులు మాత్రం ఇథనాల్ వల్ల పాత వాహనాల్లో ఇంజిన్లో తుప్పు, రబ్బర్ భాగాలు పడవటం జరుగుతుందని అంటున్నారు. మైలేజ్ కూడా దెబ్బతింటు–ందని చెబుతున్నారు. ప్రస్తుతం డీజిల్ విషయంలో ఐసోబుటనాల్ కలపాలనుకోవటానికి కారణం అందులో ఇథనాల్ కంటే ఎక్కువ ఎనర్జీ ఉండటమే. డీజిల్‌లో కలిపినప్పుడు ఇంజిన్ పనితీరు మెరుగుపడి కాలుష్యం కూడా తగ్గినట్లు– గుర్తించారు. ఇథనాల్ మాదిరిగానే ఐసోబుటనాల్ కూడా చెరకు, మొక్కజొన్న వంటి పంటల నుంచి తయారు చేస్తారు. ఇక్కడ అసలు సమస్య ఏంటంటే ఐసోబుటనాల్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేయడమే. దీని శుద్ధికి కర్మాగారాలకు నూ టెక్నాలజీ అవసరం ఉందని తెలుస్తోంది.

# స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంతో అభివృద్ధి ప్రణాళికలు

మొదటి పేజీ తరువాయి

చాలా కఠిన నిర్ణయాలు తీసుకున్నా. 1999లో గెలిచా. 1999 ప్రభుత్వం వచ్చాక ఓ తపనతో పని చేశా. కొంచెం బ్యాలెన్స్ చేయలేకపోయాం. కానీ ఇప్పుడు పూర్తి బ్యాలెన్స్ చేస్తున్నాం. సంపద సృష్టిస్తున్నాం.. పేదలకు అందిస్తున్నాం. భారత ప్రధానిగా నాలుగోసారి కూడా మోదీనే వస్తారు. రాష్ట్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వమే వస్తుంది. ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు అని చంద్రబాబు తేల్చి చెప్పారు. ఏపీలోని స్టేక్ హోల్డర్లను భాగస్వాములను చేస్తూ ఈ తరహా కాంక్లేవ్ నిర్వహించడం మంచి పరిణామం అని సీఎం చంద్రబాబు అన్నారు. విజన్ రూపకల్పన చేయడమే కాదు.. దాన్ని సాధ్యం చేసే దిశగా పని చేయాలని ఆయన సూచించారు. జాతీయ స్థాయిలో వికసిత్ భారత్-2047, రాష్ట్ర స్థాయిలో స్వర్ణాంధ్ర-2047 డాక్యుమెంట్లను సిద్ధం చేశామని తెలిపారు. భారతీయులకు సరైన గుర్తింపు లేని సమయంలో తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. అప్పటి నుంచి భారతదేశం అభివృద్ధి అన్ స్టాపబుల్ గా మారింది. 2038 నాటికి భారతదేశం నెంబర్-1 అవుతుంది. ఇందులో తెలుగు వారి పాత్ర ప్రధానంగా ఉండాలని భావిస్తున్నానని అన్నారు.




## మెడికల్ కాలేజీలు కట్టకుండానే ప్రచారం

**అమరావతి :** జగన్ మెడికల్ కాలేజీలు కట్టకుండా... కట్టేశామని చెబుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎద్దేవా చేశారు. తాము ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని .. పీపీపీ పద్ధతిలోనే చేపడుతున్నామన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగదని, నిర్వహణ ప్రభుత్వానిదేనని తేల్చి చెప్పారు. వైద్య విద్యార్థులకు, వైద్య సేవలకు ఇబ్బంది రాకుండా చేసే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. బెదిరిస్తే బెదిరిపోయే పరిస్థితి లేదని తెలిపారు. ఒకప్పుడు రాయలసీమలో పదేళ్లలో 8 ఏళ్లు కరవు ఉండేదన్నారు. దేశంలో ఇప్పటికీ అతి తక్కువ వర్షపాతం ఉన్న జిల్లా అనంతపురం.. కానీ నీళ్లు ఇవ్వడంతో అక్కడ పరిస్థితి మారిందన్నారు. గోదావరి జిల్లాల కంటే అనంతపురం జిల్లానే జీఎస్డీపీలో అగ్రస్థానంలో ఉందన్నారు. హార్టీకల్చర్ సాగు వల్లే ఇది సాధ్యమైందని గుర్తు చేశారు. వృథా జలాలను మాత్రమే బనకచర్లకు వినియోగిం చుకుంటామని స్పష్టం చేశారు. ఇదిలావుంటే గతంలో జగన్ శంకుస్థాపన చేసిన వైద్య కళాశాలలన్నీ పునాదుల దశలోనే ఉన్నాయని, మొండి గోడల మధ్య వైద్య విద్యార్థులు చదువుకుంటారా? అని ఏపీ హోం మంత్రి అనిత మండిపడ్డారు. పునాదుల దశలోనే వైద్య కళాశాల లు ఉంటే.. అడ్మిషన్లు ఎలా ఇస్తారని ప్రశ్నించారు. విజయవాడలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశం లో.. మెడికల్ కాలేజీలపై వైకాపా నేతలు చేస్తున్న విమర్శ లకు ఆమె కౌంటర్ ఇచ్చారు. వైద్య కళాశాలల నిర్మాణా నికి కేంద్రం ఇచ్చిన నిధులను గత వైకాపా ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శిం చారు. నోటికొచ్చి నట్లు- జగన్ అబద్ధాలు చెబుతున్నారు. వైద్య కళాశాలల నిర్మాణానికి రూ.5,800 కోట్లు- అవసరం. కానీ, ఐదేళ్లలో జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.1,450 కోట్లే. పీపీపీ విధానం అంటే జగన్ ఎందుకు భయపడుతున్నారో అర్థం కావట్లేదు. ఈ విధానంలో వైద్య కళాశాలలు నిర్మించి, మౌలికవసతులు కల్పిస్తారు. నిర్వహణ మొత్తం ప్రభుత్వమే చేపడుతుంది. కళాశాలలు తొందరగా నిర్మించాలనే ఉద్దేశంతోనే ఈ విధానం తీసుకొచ్చాం అన్నారు. జగన్ చేసిన పాపం వల్ల.. వైద్య విద్య అడ్మిషన్లు తీసుకురాలేక పోయాం. పీపీపీ విధానంలో టెండర్లు వేసేందుకు ముందుకొస్తే జగన్ బెదిరిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. మళ్లీ అధికారం లోకి వస్తామని జగన్ పగటి కలలు కంటున్నారు. ఆహా అంటున్న వైద్య కళాశాలలు ఎక్కడున్నాయో చెబితే.. జగన్‌ను నేనే అక్కడికి తీసుకెళ్తా. ఆయన ఆహా అంటారో.. ఓహో అంటారో చూద్దామని అనిత అన్నారు. వైకాపా హయాంలో ఐదేళ్లలో వైద్యకళా శాల భవన నిర్మాణాలను పూర్తిచేయకుండా జగన్ నిద్రపోయారని మంత్రి సత్యకుమార్ విమర్శించారు. వైకాపా నేతలు ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తూ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారన్నారు. ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైద్యకళాశాలలకు భవనాలు నిర్మించక పోవడంతో వేలాది మెడికల్ సీట్లను విద్యార్థులు కోల్పోయారని చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందలేదని ఆక్షేపించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై సోషల్ మీడియాలో వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీల నిర్మాణ టెండర్లు రద్దు చేస్తానని జగన్ ప్రకటించడం దారుణమని.. అలా రద్దు చేయడం ఎవరి తరమూ కాదన్నారు.

## ఈ ఏడాది 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గతేడాది కంటే రూ.3500 కోట్లు- అదనంగా ఖర్చు చేయబోతున్నట్లు- చెప్పారు. అంచనాలకు మించి సూపర్‌ఫైన్ రకం ఈ ఏడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా 40వేల పాఠశాలల్లో 4 వేల వసతిగృహాలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు- తెలిపారు. రేషన్ బియ్యంలోనూ నాణ్యత పెంచుతామన్నారు. శుక్రవారం కలెక్టరేట్ విధాన గౌతమి సమావేశ హాలులో మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మన్ తోట సుధీర్, విసి ఎండి మనజీర్ జిలాని సమూన్లతో కలిసి పూర్వ ఉభయ గోదావరి జిల్లాల పరిధిలోని కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల జాయింట్ కలెక్టర్లు, సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ డియంలు, డిఎస్ఓలు, వ్యవసాయ, రెవెన్యూ, సహకార, మార్కెటింగ్, లీగల్ మెట్రాలజీ శాఖల అధికారులతో ప్రాంతీయ సమావేశం నిర్వహించి 2025-26 ఖరీఫ్ ధాన్యం సేకరణ ప్రణాళికపై చర్చించి లక్ష్యాలను నిర్దేశించారు. ఈ సందర్భంగా మంత్రి మనోహర్ మాట్లాడుతూ గత యేడాది ఖరీఫ్ సీజను సేకరణలో తీసుకున్న మంచి ప్రణాళికలు చేపట్టామని రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్నికి 48 గంటలలోపే చెల్లింపులు చేపట్టామని చెప్పారు. గత ఖరీఫ్, రబీ సీజన్లలో 7.67 లక్షల మంది రైతుల నుండి 12,557 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలు చేయడమే కాక గత ప్రభుత్వం రైతులకు బకాయిపెట్టి వెళ్లిన 1674 కోట్ల మొత్తాన్ని కూడా కూటమి ప్రభుత్వం రైతులకు చెల్లించిందన్నారు. 2025-26 ఖరీప్ ధాన్యం సేకరణలో గోనె సంచులు, రవాణా వాహనాల పరంగా ఇబ్బందులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు కార్యాచరణతో సంసిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ముందే అక్టోబరు రెండవ వారానికే కోతకు వస్తున్నందున అన్ని జిల్లాలో ధాన్యం మార్కెటు-÷-క వచ్చేందుకు నాలుగైదు రోజుల ముందే సేకరణ కేంద్రాలను ప్రారంభించాలని, ఇందుకు సిబ్బందికి అవసరమైన పిపిసి కేంద్రాల సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను సెప్టెంబరు నెలాఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని 1234 రైతు సేవా కేంద్రాలను, 691 రైసు మిల్లులను అనుసంధానం చేసి సేకరణ ప్రక్రియను రైతులకు ఎటు-వంటి ఇబ్బందులు లేకుండా సజావుగా నిర్వహించేందుకు సమాయత్తం కావాలన్నారు. గత ఖరీఫ్ సీజనలో రాష్ట్రంలో 35.94 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేసామని, అధిక దిగుబడుల అంచనా, కేంద్రం జారీచేసిన అదనపు కేటాయింపులతో 2025-26 ఖరీఫ్ సీజనులో రాష్ట్ర చరిత్రలో తొలి సారి అత్యధికంగా 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంను చేపట్టామన్నారు. ఇందులో తూర్పు గోదావరి జిల్లాలో 4 లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమగోదావరి జిల్లాలో 5 లక్షలు, బిఆర్ఏ కోనసీమ జిల్లాలో 3.50 లక్షలు, కాకినాడ జిల్లాలో 3 లక్షలు, ఏలూరు జిల్లాలో 4 లక్షలు వెరసి 19.50 లక్షల మెట్రిక్ టన్నులు ఉమ్మడి గోదావరి జిల్లాలోనే సేకరణ జరగనుందని తెలిపారు. ??అలాగే కేంద్ర ప్రభుత్వం వరి సాధారణ రకాలకు 2369 రూపాయలు, ఏ గ్రేడ్ రకాలకు 2389 రూపాయలకు పెంచి మద్దతు ధరలను ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో రైతులను నుండి కొనుగోలు చేసిన ఫైన్ రకాల ధాన్యాన్ని 41 వేల పాఠశాలలు, 4 వేల సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థుల భోజన పథకానికి బియ్యంగా సరఫరా చేస్తున్నామని, ఈ ఖరీఫ్ సీజనులో రైతుల నుండి ఫైన్ రకాల ధాన్యం సేకరకణపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ ఖరీఫ్ సీజన్ నుంచి మిల్లర్ల నుండి బ్యాంకు గ్యారెంటీ-లను ఆ÷-లనైన్ ద్వారా సేకరిం చాలని మంత్రి తెలిపారు. సమావేశంలో తొలుత పౌర సరఫరాల సంస్థ విసి ఎండి మనజీర్ జిలాని సమూన్ ధాన్యం సేకరణ పక్రియను మరింత సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు సంస్థ రూపొందిం చిన ప్రొక్యూర్మెంట్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఆలనైన్ పోర్టల్ గురించి అధికారులకు వివరించారు. ఈ పోర్టల్లో రైతు సేవా కేంద్రాలు, సిబ్బంది, కొనుగోళ్లు చెల్లింపులు వాహనాలు వెబ్రిట్లు- మాయిశ్చర్ మీటర్లు, గోనెసంచులూ మిల్లులు ఫీడ్ బ్యాక్ తదితర సమాచా రాన్ని పొందుపరచాలని అధికారులకు సూచిం చారు.

## ఏపీలో కొత్త జిల్లాలపై కసరత్తు

మొదటి పేజీ తరువాయి

13 జిల్లాలను 26 జిల్లాలుగా విభజించారు. అయితే, ఇందులోని గందరగోళం ఉందని మార్పులు అవసరమని భావించింది ప్రస్తుత కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటుతో పాటు- మండలాలు గ్రామాల సరిహద్దులు పేర్ల మార్పు సర్దుబాట్లపై అధ్యయనానికి ఏడుగురు మంత్రులతో ఉపసంఘాన్ని ఏర్పాటు- చేసింది. ఈ సబ్ కమిటీ- ఇప్పటికే ప్రజలు ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించింది. అంతేకాకుండా వినతలను కూడా స్వీకరించింది. వీటన్నిటిపై త్వరలో ఉపసంఘం చర్చించి అసెంబ్లీ సమావేశాలకు ముందే ప్రభుత్వానికి నివేదికను ఇవ్వనుంది. కేంద్రం జనగణన చేయనున్నడంతో 2026 నుంచి 27 వరకు జిల్లాలు, మండలాలు, గ్రామాల సరిహద్దులు పేర్లు మార్చేందుకు వీలుండదు. కాబట్టి, 2025 డిసెంబర్ 31 లోపు జిల్లాల పునర్విభజన హద్దుల్లో మార్పులు చేర్పులు పూర్తి చేసి అమల్లోకి తీసుకురావాల్సి ఉంటుంది. ప్రకాశం జిల్లా మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లాను ఏర్పాటు- చేయాలన్న ప్రతిపాదన ఎప్పటినుంచో ఉంది. గిద్దలూరు, కనిగిరి, మార్కాపురం, ఎర్రగుణపాలం, దర్శి కలిపి ఐదు నియోజక వర్గాలతో కొత్త జిల్లా ఏర్పాటు- చేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలించే అవకాశం ఉంది.అలాగే బాపట్ల జిల్లాలోని అద్దంకి నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజక వర్గాలని మళ్ళీ ప్రకాశం జిల్లాలో కలిపితే అక్కడి ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దాన్ని కూడా పరిశీలించే అవకాశం ఉంది. ఇక అమరావతి కేంద్రంగా కొత్తగా అర్బన్ జిల్లా ఏర్పాటు- ప్రతిపాదన కూడా ఉంది. రాజధాని పరిధిలోని 29 గ్రామాలు గుంటూరు జిల్లా మంగళగిరి, తాడికొండ నియోజక వర్గాల్లోకి వస్తాయి. వీటితో పాటు- పెదకూరుపాడు, నందిగామ, జగ్గయపేట నియోజక వర్గాలు భౌగోళికంగా అమరావతికి దగ్గరగా ఉంటాయి. వీటితో కొత్త అర్బన్ జిల్లా ఏర్పాటు చేస్తే ఐదు నియోజక వర్గాలు అయ్యే అవకాశం ఉంటుంది. ఇక గుంటూరు జిల్లాలోనూ గుంటూరు తూర్పు, పశ్చిమ, పత్తిపాడు, పొన్నూరు, తెనాలి కలిపి ఐదు నియోజక వర్గాలు అవుతాయి. ప్రస్తుతం కృష్ణా జిల్లాలో ఉన్న గన్నవరం పెనమలూరు నియోజక వర్గాలని ఎన్టీఆర్ జిల్లాలో కలపొచ్చు. దీంతో ఎన్టీఆర్ జిల్లాలో విజయవాడ తూర్పు, పశ్చిమ, మధ్య, తిరువూరు, మైలవరం, గన్నవరం, పెనమలూరు సహా ఏడు నియోజక వర్గాలు అవుతాయి. కృష్ణా జిల్లాలో ఐదు నియోజక వర్గాలు ఉండే అవకాశం ఉంది.

## మూడు రాజధానులు కాదు.. వికేంద్రీకరణ అన్నాం

మొదటి పేజీ తరువాయి



అవుతుందన్నారు.. అయితే, ఇంతకు ముందు అమరావతిని రాజధానిగా తీసేస్తామని మేం అనలేదన్నారు.. అమరావతిని కలుపుకొని డీసెంట్రలైజ్ అన్నాం.. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం అన్నాం.. మూడు రాజధానులు అని తప్పుడు ప్రచారం చేశారన్నారు.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే శాశ్వత పరిష్కారం అవుతుందున్నారు.. చంద్రబాబు తాను, తన కోటరీ జేబులు నింపుకునే ఆలోచన చేస్తున్నారు.. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు.. అమరావతిని మాయా బజారులాగా కట్టాలని అంటే లక్షల కోట్లు ఖర్చు అవుతుంది.. రాష్ట్రం భరించలేనంత ఖర్చు రాజధానికి అవుతుంది.. చంద్రబాబు రాజధానిని అప్పులు పాలు కాకుండా చూడాలని సలహా ఇచ్చారు. కేంద్రం రాజధానికి డబ్బు ఇస్తే ఎవరికి అభ్యంతరం లేదు.. కానీ, చంద్రబాబు లోను తీసుకోని రాజధాని కడుతున్నారని విమర్శించారు సజ్జల.. అమరావతిని జగన్ అభివృద్ధి చేశారన్న ఆయన... మేం పరిపాలన రాజధాని విశాఖ, న్యాయ రాజధాని కర్నూల్ అనుకున్నాం.. కానీ, మేం అనుకున్నది జరగలేదు.. అమరావతి ప్రాంతంలో రాజధాని కంటిన్యూ అవుతుందని కీలక వ్యాఖ్యలు చేశారు.. అయితే, రాజధాని నిర్మాణం చంద్రబాబు చేతిలో ఉంది.. రాజధాని పూర్తి కాకపోతే వేరే ఆలోచన వచ్చే అవకాశం ఉందన్నారు.. మరోవైపు, రాజధాని మీద శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు సజ్జల.. విజయవాడ, గుంటూరు మధ్య రాజధాని పెడితే మహా నగరం తయారు అవుతుంది.. 500 ఎకరాల్లో రాజధాని సరిపోతుందని వైఎస్ జగన్ గతంలోనే చెప్పారు.. ఈ ప్రాంతంలో ఇప్పటికే పశ్చిమ బైపాస్ అందుబాటులో ఉంది.. తూర్పు బైపాస్ కూడా అందుబాటు-లోకి వస్తుంది.. దగ్గరలోనే బందరు పోర్టు కూడా ఉంది.. ఇటువైపు అయితే త్వరగా ఒక మహానగరం రెడీ అవుతుందన్నారు సజ్జల.. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ ల్యాండ్ పూలింగ్ అంటున్నారు.. చంద్రబాబు లాండ్ పూలింగ్ అంటే అనుమానాలు వస్తున్నాయన్నారు సజ్జల.. లక్షల ఎకరాలు తీసుకుని ఏం చేస్తారు..? అని ప్రశ్నించారు.. రాజధాని కంటిన్యూ చేయడం చంద్రబాబు చేతిలోనే ఉందన్నారు.. రాజధాని పనులు త్వరగా పూర్తి చేస్తే కొత్త ఆలోచనలు రావు.. రాజధాని కాకపోయినా అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తాం అన్నారు వైసీపీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి..

## రాష్ట్రంలో ఎరువుల కొరత లేదు




**విజయవాడ :** రాష్ట్రంలో ఎరువులకు ఎటువంటి కొరత లేకుండా అందుబాటులో ఉన్నాయని ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మరోమారు స్పష్టంచేశారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. విజయవాడలోని క్యాంప్ ఆఫీస్ లో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సహా అన్నిరకాల ఎరువులు సరిపడా నిల్వలుగా ఉన్నాయని తెలిపారు. జిల్లాల వారీగా ఎరువుల నిల్వలను పరిశీలిస్తూ, కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులతో ప్రతిరోజూ సమీక్షలు జరుగుతున్నాయని అన్నారు. మార్కెట్‌లో ఎరువుల కొరత లేకుండా, రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని, ఒక్క రైతు కూడా ఇబ్బందులు పడకుండా చూడటమే లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే రైతుల సమస్యల పరిష్కారం మా మొదటి కర్తవ్యం అని మంత్రి స్పష్టం చేశారు. ఎరువుల కొరత పేరుతో రైతులను మోసం చేయాలనుకునే డీలర్లు, డిస్ట్రిబ్యూటర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అచ్చెన్నాయుడు. రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖాధికారులు 24 గంటలు పనిచేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోని సహకార సంస్థలు, రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ వ్యాపారుల వద్ద 82,054 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటు-లో ఉందని తెలిపారు. వివిధ పోర్టుల నుండి మరియు తయారీ సంస్థల నుండి 29,236, మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలకు రవాణా దశలో ఉందన్నారు. 1,06,412 మెట్రిక్ టన్నుల యూరియా పలు పోర్టులు, తయారీ సంస్థల ద్వారా రాష్ట్రానికి సెప్టెంబర్ నెలాఖరకు చేరుకుంటాయని అన్నారు. రైతుల అవసరాలను గుర్తించిన కేంద్రం రాష్ట్రానికి మరో 24,894 మెట్రిక్ టన్నుల యూరియాను కేటాయించారని, ఈనెల 15 తేదీ నుండి 22వ తేదీ లోపు విశాఖపట్నం పోర్టుకు యూరియా చేరుకుంటుందని తెలిపారు. ఈ యూరియా నిల్వలతో కరీఫ్ సీజన్ కు సరిపడా యూరియా అందరికి లభిస్తుందని, రాష్ట్రంలో ఎక్కడా కూడా యూరయా కొరత అనే మాట వినిపించదన్నారు.

## తురకపాలెం సమస్యలపై ప్రత్యేక దృష్టి

**విజయవాడ :** తురకపాలెంలో అనారోగ్య సమస్యలు, పలువురి మృతికి గల కారణాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో దృష్టి సారించిందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అక్కడి ప్రజలకు అన్ని రకాల పరీక్షలు చేయిస్తున్నామని.. నివేదికలు రాగానే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామలో వంద పడకల ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎంపీ కేశినేని చిన్ని, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డయేరియాపై ఏపీ ప్రభుత్వ పరంగా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో ప్రస్తుతం డయేరియా పరిస్థితి అదుపులో ఉందని చెప్పుకొచ్చారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో మంత్రి సత్యకుమార్ యాదవ్, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), కలెక్టర్ లక్ష్మీశా, మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర పర్యటించారు. మెడికల్ క్యాంపులో రోగులతో మంత్రులు సత్యకుమార్, నారాయణ, ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడారు. అనంతరం మీడియాతో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడారు. తాగునీటి పైపులైన్, అండర్ గ్రౌండ్ వాటర్‌ను పరీక్షలకు పంపామని వెల్లడించారు. నెగిటివ్ రిపోర్ట్ వచ్చినా తాగునీటి సరఫరా నిలిపి వేశామని చెప్పుకొచ్చారు. బయట నుంచి మినరల్ వాటర్ క్యాన్లతో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ ప్రజలతో కూడా మాట్లాడి ప్రస్తుత పరిస్థితి గురించి కూడా తెలుసుకున్నామని అన్నారు. ఇంటింటికీ వెళ్లి మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు ఇచ్చామని తెలిపారు. న్యూ రాజరాజేశ్వరి పేటలో 141 మంది డయేరియా (ఉశససర।శ ఈశ।) బారిన పడ్డారని చెప్పుకొచ్చారు. డయేరియా బారిన పడ్డా అందరికీ చికిత్స చేశామని.. ఇప్పుడు 68 మందికి చికిత్స జరుగుతోందని తెలిపారు మంత్రి సత్యకుమార్ యాదవ్. డయేరియా వల్ల ఎవరూ చనిపోలేదని.. వదంతలు నమ్మొద్దని పేర్కొన్నారు. డయేరియా వచ్చిన వారు పలు రకాల కారణాలు చెబుతున్నారని తెలిపారు. పానీపూరీ తిన్నారని, నీళ్లు అని, వంకాయ, ఎండుచేప కూర తినడం వల్ల డయేరియా వచ్చిందని వారు అంటు-న్నారని చెప్పుకొచ్చారు. ఈ రిపోర్టులో కూడా నెగిటివ్ వచ్చిందని.. రెండో విడుత కూడా ల్యాబ్‌కు పంపామని వెల్లడించారు. బుడమేరు ప్రాంతం కాబట్టి.. భూగర్భ జలాలు కలుషితం అయ్యాయనే కోణంలో పరిశీలన జరుగుతోందని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు రాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.డయేరియా ప్రబలిన వెంటనే అధికారులు వేగంగా స్పందించారని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. అవసరమైన చర్యలు తీసుకుని ప్రజలకు వైద్య సేవలు అందించారని అన్నారు. మంత్రులు నారాయణ, సత్యకుమార్‌లు ఇక్కడకు వచ్చి ప్రజలతో మాట్లాడారని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో ఇక్కడ చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, తాను ప్రజల నుంచి అభిప్రాయాలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పరిష్కరిస్తామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

## వికారాబాద్ జిల్లా ఎస్పీ కె. నారాయణరెడ్డి (IPS) మరియు పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశానుసారం




**పరిగి మున్సిపల్ (మం)-సెప్టెంబర్,12,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధి లోని శ్రీ సాయి ఓకేషనల్ కాలేజ్ లో పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు సమక్షంలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. మహిళ పై జరుగుతున్న నేరాలు. నిర్భయ చట్టం, POCSO Act గురించి. 100డయాల్, "షీ" టీమ్ నం -181. సీసీ కేమెరాలు. బాల్య వివాహాలు. బాల కార్మిక వ్యవస్థ. కమ్యూనిటీ పోలిసింగ్. మానవ అక్రమ రవాణా. మద్యపాన నిషేధం. బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు. గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం. Cyber crimes No:1930 పై అవగాహన. వివిధ అంశాలపై విద్యార్థిని లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీశైలం మరియు అధ్యాపక బృందం,విద్యార్థులు, విద్యార్థినిలు,మరియు "షీ" టీమ్ సభ్యులు బి. సావిత్రి పాల్గొన్నారు.

## యాలాల ఎస్సీ వస్తి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కమలాకరెడ్డి



**యాలాల మండలం,సెప్టెంబర్,12,09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా శుక్రవారం తాండూర్ డివిజన్ స్థాయి ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారుల సమావేశానికి జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి సహాయ సాంఘిక సంక్షేమ అధికారి పాండు హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యంగా విద్యార్థుల ఆరోగ్యం మెనూ అమలు గురించి చర్చించారు యాలాల ఎస్సీ వస్తి గృహాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు రాజేష్ రాధిక వరలక్ష్మి హన్మంత్ రెడ్డి గోవిందు ఉన్నారు.

## మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాతృమూర్తి ద్వాదశ దినకర్మ లో పాల్గొన్న చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి



**తాండూరు,సెప్టెంబర్ 12(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణం లోని మంతటి పాండయ్య కల్యాణమండపం ఎం పి టి హల్ లో యాలాల్ మండల్ మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాతృమూర్తి కీ.శే.లు తాళ్లపల్లి సరోజనమ్మ ద్వాదశ దినకర్మ లో పాల్గొన్న తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి. వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కరణం పురుషోత్తం రావు, యాలాల్ మండల్ మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.'

## తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహించుకుందాం.



**కామారెడ్డి సెప్టెంబర్ 12(సమయం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు బాన్సువాడ పట్టణంలోని బిజెపి కార్యాలయంలో మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొనాల గంగారెడ్డి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణతో పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే రోజు దేశ ప్రధానమంత్రి, ప్రజల ప్రియతమ నాయకులు నరేంద్ర మోడీ 75వ జన్మదినంను పురస్కరించుకుని, ఉదయం అయ్యప్ప స్వామి ఆలయంలో మోడీ పేరుతో అర్చన కార్యక్రమం, అనంతరం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. యువజన సంఘ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే సెప్టెంబర్ 18న స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా బాన్సువాడ ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణాన్ని శుభ్రపరచాలని నిర్ణయించామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రూరల్ అధ్యక్షులు మజ్జిగ శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిరంజీవి శంకర్, పట్టణ ఉపాధ్యక్షులు గజ్జల మహేష్, గుడుగుడ్ల అనిల్, మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా, నాయకులు కొండను గంగారం, సిద్ది బాలరాజ్, అశ్విన్ విశాల్, పాశం భాస్కర్ రెడ్డి, నాగరాజ్, సాయి రెడ్డి, దత్తు, లక్ష్మణ్, హనుమాన్లు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## "రక్త దాతలు -ప్రాణదాతలు ఇది ఒక దేవుడిచ్చిన వరం"

● డాక్టర్. ధనరాజ్

**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 12 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిద్దిపేట జిల్లా. సిద్దిపేట జిల్లా గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ గజ్వేల్ నందు శుక్రవారం రోజు కే . హైమవతి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ధనరాజ్. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ రక్తదానం అనేది తోటి మనిషిని బ్రతికించడానికి దేవుడు ఇచ్చిన వరం అన్నారు. రక్తదానం చేయడం చాలా సురక్షితమని ,రక్త దాతలు ఏమైనా వ్యాధు లతో ప్రమాదం పొంచి ఉంటే ప్రాథమిక దశలో గుర్తిం చవచ్చునన్నారు సమాజ శ్రేయస్సు కోసం ప్రతిరోజు ఎన్నో శస్త్ర చికిత్సలలోను, ప్రమాదం జరిగినప్పుడు, ముఖ్యంగా డెలివరీ సమయంలోనూ సీజనల్ వ్యాధులు బాధితులకు రక్తం ఎంతో అవసరం ఉంటుందన్నారు. సమయానికి రక్తం దొరకక ఎందరో ఇబ్బందులు పడుతున్నారని రక్త దాతలు ముందుకొచ్చి ప్రాణా దాతలు అయినందుకు, ఆరోగ్య సమాజానికి మీరు అందిస్తున్న పాత్ర ఎనలేని దాని కొనియాడినారు. రక్తదాతలందరినీ అభినందించారు. ఇందులో 54 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా వివిధ కారణాల చేత 30 మందిని మాత్రమే ఎలాంటి వ్యాధులు లేకుండా (బిపి, షుగర్, ఇతర సమస్యలు లేని) వారిని గుర్తించి,రక్తం స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డివిజనల్ అధికారి (RDO)చంద్రకళ. ఆర్ఎంఓ రాము. రాజేష్, డాక్టర్ మంజుల, పేతాలోజిస్ట్ డాక్టర్ భవాని, నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ , ల్యాబ్ టెక్నీషియన్స్ శివ కిషోర్, విద్యాసాగర్, దేవేందర్, హెడ్ నర్స్ ఉమా ,ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్ మెహరాజ్ భాను, శానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, ఆధ్వర్యంలో రక్తదాతలు అందరికీ సేపులు అరటి పండ్లు పంపిణీ చేయడం జరిగింది. రోటరీ క్లబ్ సభ్యులు ,యువజన సంఘ సభ్యులు. యువతి, యువకులు, హాస్పిటల్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొనే కార్యక్రమం విజయవంతం చేసినారు.





## భారత విప్లవోద్యమ ధృవతార సీతారాం ఏచూరి

- సిపిఐ (యం) జిల్లా కార్యదర్శి నున్నా



**ఖమ్మం ,సెప్టెంబర్ 12 :( సమయం న్యూస్ ) :** భారతవిప్లవోద్యమ ధృవతార కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారు. సుందరయ్య భవనంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండి రమేష్ అధ్యక్షతన జరిగిన సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి సభలో ఆయన ప్రసట్లాడుతూ రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన అతికొద్దిమంది భారత రాజకీయ నాయకులలో సీతారాం ఏచూరి ఒకరు అని తెలిపారు. ప్రజా సమస్యలను గుర్తించడంలో, వాటికి పరిష్కార మార్గాలను సూచించడంలో ఏచూరీ తనద్కెన శ్కెలిలో కృషి చేశారన్నారు. అత్యంత సాధారణ సమస్యల నుండి అత్యంత సంక్లిష్ట సమస్యల వరకు శాస్త్రీయ విశ్లేషణ చేయగల ప్రపంచ ప్రసిద్ధ మార్క్సిస్టు మేధావులలో ఏచూరీ ఒకరని ఆయన అన్నారు. ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించారని ఆయన గుర్తుచేశారు. ఢల్లీ జేఎన్‌యూలో ఎమర్జెన్సీ కాలంలో ఇందిరాగాంధీ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులను సమీకరించి, నిరసనలు చేపట్టారని తెలిపారు. ఎమర్జెన్సీ కాలంలో యూనివర్సిటీలో జరిగిన దాడులపైన ఆనాటి యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన ఇందిరాగాంధీ రాజీనామా కోరుతూ ఆందోళన చేసిన ధ్కెర్యశీలి అని చెప్పారు. సోవియట్ యూనియన్ పతనం తర్వాత 1992లో పార్టీ మహాసభలో సోషలిజంపై సమగ్ర రిపోర్టు సమర్పించి, శాస్త్రీయ విశ్లేషణతో మార్గనిర్దేశం చేశారని అన్నారు. ప్రపంచంలో అనేక దేశాల్లో కమ్యూనిస్టు పార్టీల బలం తగ్గినా, భారతదేశంలో సీపీఐ(ఎం) ను బలంగా నిలబెట్టడంలో ఏచూరీ కృషి మరువలేనిదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడానికి సీతారాం ఏచూరి జీవితాంతం కృషి చేశారన్నారు. సీతారాం ఏచూరి కృషి వల్ల దేశంలో 28 పార్టీలు ఒకే వేదికపైకి వచ్చాయని, దాని ఫలితంగానే గత ఎన్నికల్లో బీజేపీ తదితర మతోన్మాద శక్తుల బలం బాగా తగ్గిందన్నారని తెలిపారు. భారతదేశంలో మతకల్లోలాలు, తగాదాలు జరిగినప్పుడు మత సామరస్యం కోసం ఏచూరీ బలంగా నిలబడ్డారని తెలిపారు. బీజేపీ మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా మలచాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఆ ప్రమాదాన్ని ఏచూరీ పసిగట్టారన్నారు. ఏచూరీకి నిజమైన నివాళి అర్పించడం అంటే రాజ్యాంగంలోని సోషలిజం, ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాపాడుకోవటమని, కార్పొరేట్ మతతత్వ రాజకీయాలను వ్యతిరేకించడమని, అందుకు అవసరమైన ప్రజా ఉద్యమాలను, పోరాటాలను నిర్వహించడమని అన్నారు.

ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్, యర్రా శ్రీనివాసరావు, బండి పద్మ, జిల్లా కమిటీ సభ్యులు నందిపాటి మనోహర్, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, దొంగల తిరుపతిరావు, పి. రమ్య, బషీర్‌ఉద్దీన్, మెరుగు రమణ, బివికే వై. శ్రీనివాసరావు, ఆర్. ప్రకాష్, పగడాల నాగేశ్వరరావు, సదానందం, నామా లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి వీరభద్రం, బివికే నాగేశ్వరరావు తుడుం ప్రవీణ్, పి. సుధాకర్, ఉషోదయ లక్ష్మీనారాయణ, చింతల రమేష్, బొడ్డు మధు, జక్కంపూడి కృష్ణ, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## కోహిర్, స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ భవనంలో త్వరలో కోర్సులు

- యువత, మహిళలకు ఉపాధి అవకాశాలు

- కలెక్టర్ పి. ప్రావిణ్య



**సంగారెడ్డి సెప్టెంబర్12( సమయం న్యూస్).:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఆధ్వర్యంలో, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, NITHAM డైరెక్టర్ వెంకటరమణ లు కలిసి శుక్రవారం స్టేట్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ (SIHM), కోహిర్ భవనాన్ని సందర్శించారు. గత రెండు సంవత్సరాలుగా వినియోగంలో లేని ఈ భవనాన్ని పరిశీలించిన అనంతరం, కలెక్టర్ తక్షణమే వారం రోజుల్లో శుభ్రపరచి వినియోగంలోకి తేవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ- త్రాగునీరు, విద్యుత్, శుభ్రత వంటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి భవనాన్ని విద్యా, శిక్షణా కేంద్రంగా మార్చాలని సూచించారు.

భవనాన్ని వినియోగంలోకి తెచ్చి, స్కిల్ డెవలప్మెంట్ లో , హాస్పిటల్ మేనేజ్మెంట్, హొటల్ మేనేజ్మెంట్, ప్రోగ్రాంలు ప్రారంభించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. త్వరలోనే ఓరియంటేషన్ ప్రోగ్రాంలు కూడా ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పూర్తి కాలం కోర్సులు కాకుండా, సర్టిఫికేషన్ , షార్ట్‌టర్మ్ కోర్సులు ప్రారంభించడం ద్వారా యువతకు తక్షణ ఉపాధి అవకాశాలు కల్పించవచ్చన్నారు. ఈ భవనంలో హొటల్ మేనేజ్మెంట్, హాస్పిటల్ మేనేజ్మెంట్ వంటి కోర్సులు ప్రారంభించి, యువతకు ఉపాధి అవకాశాలుకల్పించాలన్నారు. ఇందిరా మహిళా శక్తి సంఘాలకు, హొటల్ మేనేజ్మెంట్ కోర్సులు ,బేకరీ ఐటమ్ తయారీ శిక్షణ అందే విధంగా ప్రోగ్రాంలు ప్రారంభించాలన్నారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు లభించేలా ప్రత్యేక శిక్షణ తరగతులు రూపొందించాలని సూచించారు. ఈ సందర్శనలో NITHAM డైరెక్టర్ వెంకటరమణ, ఈ డి ఎస్సి కార్పోరేషన్ రామాచారి , జిల్లా ఉపాదికలనాధికారి అనిల్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ తుల్జా నాయక్ జహీరాబాద్ ఆర్ డి ఓ దేవుజా,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు ,తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇళ్లు పథకం కోసం కాల్ సెంటర్

● మరింత పారదర్శకంగా అమలు

● ఒక్క కాల్‌తో... ఫిర్యాదు

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ సెప్టెంబర్12( సమయం న్యూస్) :** కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించిన కలెక్టర్ఇందిరమ్మ ఇళ్ల పథకం మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు అలాగె లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని శుక్రవారం లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కౌడిపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణ పురోగతిని పరిశీలించి వడివడిగా నిర్మాణాల జరగాలని అధికారులను ఆదేశించారు. పేదవారి సొంతింటి కల సాకారం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందేనని. దీనిలో భాగంగా నిర్మాణలకు సంబందించి దశలవారిగా లబ్ధిదారులకు మొత్తం రూ.5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తుందన్నారు.

ఈ క్రమంలో...ఇల్లు నిర్మాణం సమయంలో పలు అంశాలకు సంబంధించి లబ్ధిదారుల్లో అనేక అనుమానాలు వస్తున్నాయని... వీటికి సరైన సమాధానాలు చెప్పేందుకు.... ప్రభుత్వం ప్రత్యేకంగా కాల్ సెంటర్ ఏర్పాటు చేసిందని కలెక్టర్ పేర్కొన్నారు హిమాయత్ నగర్‌లోని హౌసింగ్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో దీన్ని ఏర్పాటు చేశారని.. రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కాల్ సెంటర్‌ను ప్రారంభించారన్నారు

దీనికి 1800 599 5991 టోల్ ఫ్రీ నంబర్‌ను కేటాయించారని...... ఉదయం 7 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పని చేసే ఈ కాల్ సెంటర్ కి. లబ్ధిదారులు, సామాన్య ప్రజల నుంచి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను సిబ్బంది తెలుసుకుని.. వాటిని నోట్ చేసుకుని సంబంధిత అధికారులకు పంపి.. పరిష్కారం అయ్యేలా చూస్తారన్నారు .

అంతే కాకుండా లబ్ధిదారులే నేరుగా వెబ్ సైట్ లో వారి ఇంటి నిర్మణాలకు సంబందించిన ఫోటో లను అప్ లోడ్ చేసుకునే అవకాశాన్ని అలాగే వారి వివరాలను సమర్పిస్తే బిల్స్ స్టేటస్ ను తెలుసుకునే అవకాశాన్ని కూడా ప్రభుత్వం కల్పించదన్నారు అర్హులైన లబ్ధిదారులు వారి సొంత ఇంటి కల ను నెరవేర్చుకునే క్రమం లో ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మొదటి నుండి ప్రభుత్వం అనేక రకాలుగా చర్యలు తీసుకుని ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి పారదర్శకంగా అమలు చేస్తుందని...కలెక్టర్ తెలిపారు

# అకాల వర్షానికి పంటలు నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించాలి

- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య గారికి వినతిపత్రం
- అందజేసిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



**సంగారెడ్డి సెప్టెంబర్12( సమయం న్యూస్):** నారాయణఖేడ్ నియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు సుమారు 5000 ఎకరాల పంటను రైతులు తీరంగ నష్టపోయారని మరియు సింగూర్ బ్యాక్ వాటర్ ద్వారా ఆ పరిసర ప్రాంతాల రైతుల పంట పొలాలు నీట మునిగి తీవ్రంగా నష్టం వాటిల్లిందని వారికి వెంటనే ప్రభుత్వం ప్రతి పంటకు ప్రతి ఎకరానికి 15,000 రూపాయల పంట నష్టపరియారాన్ని చెల్లించాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్య గారికి వినతిపత్రం అందజేసిన గౌరవ నారాయ-ణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు..మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ...

నారాయణఖేడ్ నియోజకవర్గం లో రైతులు తీవ్రంగా నష్టపోయారని వారు వరి, పత్తి పెసరు మినుము సోయా తదితర పంటలు సాగు చేసి ఈ వర్షానికి నీట మునిగి రైతులు అప్పుల పాలు అవుతున్నారని వారిని ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే గారితో పాటు కల్హేర్ మండల పార్టీ అధ్యక్షులు రామ్ సింగ్, సీనియర్ నాయకులు నారాయణ ఉన్నారు.

# భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలి.

- టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేయాలి :
- టౌన్ ప్లానింగ్ అధికారులకు జీహెచ్ఎంసీ కమిషనర్ సూచన




**హైదరాబాద్, సెప్టెంబర్ 12, 2025:** టౌన్ ప్లానింగ్ అధికారులు మరింత మెరుగ్గా పని చేస్తూ భవన నిర్మాణ అనుమతులు వేగంగా మంజూరు చేయాలని జీహెచ్ఎంసీ కమిషనర్ శ్రీ ఆర్.వి. కర్ణన్ అన్నారు. జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో చీఫ్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో కలిసి టౌన్ ప్లానింగ్ విభాగం కార్యకలాపాలను జోనల్ లు, సర్కిల్ ల వారిగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ శుక్రవారం సమీక్షించారు.

భవన అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికేట్లు, కోర్టు కేసులు, ప్రజా ఫిర్యాదులు, లే అవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. శిథిలాస్థలో ఉన్న ఇళ్లను గుర్తించాలని, ప్రమాదం సంభవించకముందే చర్యలు చేపట్టాలన్నారు. అనుమతులు లేకుండా సెల్లార్ తవ్వకాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ విభాగం బాగుందని, పారదర్శకతతో మరింత బాగా పని చేసి, ప్రజల విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని కమిషనర్ ఆర్.వి. కర్ణన్ టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు.

సమావేశంలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, అదనపు సీసీపీలు, ఏసీపీలు హాజరయ్యారు.

# తెలంగాణలో ఇక సులభంగా కుల ధ్రువీకరణ పత్రాల జారీ..!




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 సమయం న్యూస్:** కుల ధ్రువీకరణ పత్రాలను సులభంగా పొందేలా 'మీ సేవ' నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. బీసీ, ఎస్టీ, ఎస్సీ వర్గాలకు చెందిన పౌరులు(ప్రత్యేక కేసులు మినహా) ఇప్పుడు మీ సేవ కేంద్రాల్లో నేరుగా కుల ధ్రువీకరణ పత్రాలను పొందవచ్చు. గతంలో ప్రతి దరఖాస్తుకు కొత్తగా తహసీల్దార్ ఆమోదం పొందాల్సిన అవసరం ఉండేది. దీనివల్ల ధ్రువీకరణ పత్రాలు పొందడంలో జాప్యం ఏర్పడుతుండడంతో.. ఈ సమస్యను నివారించడానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో.. మీ సేవ విభాగం దీనిపై దృష్టిపెట్టింది. సీసీఎల్ఏ, బీసీ సంక్షేమ, ఎస్సీ సంక్షేమ, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ అధికారులు, తహసీల్దార్‌లతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించిన అనంతరం తాజా మార్పులు చేపట్టారు. ప్రయోగాత్మకంగా ఈ మార్పును 15 రోజుల క్రితం అమల్లోకి తెచ్చారు. ఇప్పటికే 17,571 మంది ఈ సేవను విజయవంతంగా పొందారు. ప్రతి సంవత్సరం దాదాపు 20 లక్షల మంది కుల ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేస్తుంటారు. కొత్తగా జారీ చేసే సర్టిఫికెట్‌లో.. గతంలో ఆమోదించిన అధికారి వివరాలు, తిరిగి జారీ తేదీ ఉంటాయి. ప్రత్యేక కేసుల్లో(ఉదాహరణకు హిందూ ఎస్సీ నుంచి క్రైస్తవ మతంలోకి మారిన వ్యక్తి బీసీ-సీ కిందకు వస్తే.. జీవో ఎంఎస్ నం.3, తేదీ 9.9.2020 ప్రకారం) దరఖాస్తును గత ప్రక్రియ ప్రకారం ఆమోదం కోసం పంపిస్తారు.

**సేవను ఎలా పొందాలంటే...** పాత సర్టిఫికెట్ నంబర్ తెలిస్తే: మీ సేవ కౌంటర్‌లో ఆ నంబర్‌ను అందించడం ద్వారా కొత్త ప్రింటవుట్ పొందవచ్చు. నంబర్ తెలియకపోతే: మీ సేవ సిబ్బంది మీ జిల్లా, మండలం, గ్రామం, ఉప-కులం, పేరు ఆధారంగా శోధిస్తారు. మరిన్ని వివరాల కోసం మీ సేవ వెబ్‌సైట్‌ను లేదా సమీపంలోని మీ సేవ కేంద్రాన్ని సంప్రదించవచ్చని మీ సేవ కమిషనర్ రవికిరణ్ తెలిపారు.

# ఎం.ఎం.పీ.టీ.ఎఫ్ అమలుకు సహాయ సహకారాలు అందిస్తాం

- కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



**నిజామాబాద్, సెప్టెంబర్ 12 ( సమయం న్యూస్).:** వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితి స్థాపకతను మెరుగుపర్చాలనే లక్ష్యంతో యుఎన్ఓ ద్వారా ప్రయోగాత్మకంగా నిజామాబాద్ జిల్లాలో అమలు చేస్తున్న మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ఫండ్ (ఎం.ఎం.పీ.టీ.ఎఫ్) కార్యక్రమాన్ని పక్కాగా అమలు పరుస్తూ, నిర్దేశిత లక్ష్యాలు సిద్ధించేలా జిల్లా యంత్రాంగం తరపున పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమం అమలు విషయ-ంమై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా స్థాయి కమిటీ సభ్యులతో కలెక్టర్ శుక్రవారం సమీక్ష సమావేశం జరిపారు. ఈ కార్యక్రమం ఉద్దేశ్యం, పైలెట్ ప్రాజెక్టుగా జిల్లాలోని సిరికొండ, ధర్పల్లి మండలాలను ఎంపిక చేయడానికి గల కారణాలు, ఎంఎంపీటీఎఫ్ ను అమలు చేస్తున్న విధానం, యూఎన్ఓ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే తోడ్పాటు తదితర అంశాలపై చర్చించారు. జిల్లాలో వలసదారులు, దుర్బల కుటుంబాల స్థితిగతులలో మార్పును తేవాలనే సంకల్పంతో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలయ్యేలా జిల్లా యంత్రాంగం ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పూర్తి పారదర్శకంగా ఈ ప్రాజెక్టు అమలయ్యేలా చూస్తామని అన్నారు. సమావేశంలో జెడ్పి సీ.ఈ.ఓ సాయాగౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవిందు, డీపీఆర్ఓ ఎన్.పద్మశ్రీ, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, డీడబ్ల్యుఓ రసూల్ బీ, డీపీఓ శ్రీనివాస్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు రోహిత్ రెడ్డి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి మధు సూదన్, కార్మిక శాఖ అధికారి యాదయ్య,

యూఎన్ఓ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నేడు జాతీయ లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ రాజగోపాల్

**ఖమ్మం, సెప్టెంబర్ :12 ( సమయం న్యూస్ )** జిల్లా కోర్ట్ లోని న్యాయ సేవా సదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను శనివారం నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి. రాజగోపాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాజీ మార్గమే రాజ మార్గమని, రాజీ పడదగ్గ కేసులలో రాజీపడి సత్వర న్యాయం పొందాలని, లోక్ అదాలత్ లను కక్షిదారులు సద్వినియోగం చేసుకొని త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని ఆ ప్రకటనలో న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పేర్కొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో ఈవిఎం గోడౌన్ తనిఖీ



**ఖమ్మం, సెప్టెంబర్ :12 ( సమయం న్యూస్ )** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం , వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి , తిరిగి సీల్ వేయించారు. ఫైర్ అలారం పరిశీలించారు. అగ్నిమాపక యంత్రాలు , కండీషన్ పర్యవేక్షణ చేయాలన్నారు. మొదటి అంతస్తులో స్లాబ్ ను పరిశీలించి, నీరు నిల్వకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వర్షపు నీరు ఎక్కడ నిల్వ వుండొద్దని, పడ్డ నీరు వెంటనే వెళ్లిపోయేలా డ్రైయినేజి వ్యవస్థ ఉండాలన్నారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి ప్రతినిధి జి. విద్యాసాగర్, సి.పి.ఐ.(ఎం.) ప్రతినిధి ఎస్. నవీన్ రెడ్డి, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి ఎల్. సతీష్, టి.డి.పి. ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు, బిఎస్ పి ప్రతినిధి సిహెచ్. నాగేశ్వరరావు,అధికారులు, ఉన్నారు.

# దేశబోయిని నర్సింలు ను సన్మానించిన డిసిసి అధ్యక్షుడు నర్సారెడ్డి



**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 12 :** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నందు సోసియాలజీలో Ph.D పూర్తిచేసి రాష్ట్ర గవర్నర్,ఇస్రో చైర్మన్ పాల్గొనే ఉస్మానియా యూనివర్సిటీ 84వ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా తీసుకున్న జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింహులు కి ఈరోజు గజ్వేల్ మాజీ MLA మరియు సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ తూంకుంట నర్సారెడ్డి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈకార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ ,కాంగ్రెసు పట్టణ ప్రదాన కార్యదర్శి నక్కరాములుగౌడ్,సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్ ,చెప్యాలశేఖర్ , సొక్కం సురేష్ తదితరులు పాల్గొన్నారు

# యూరియా ప్రతి రైతుకు అందేలా సక్రమంగా పంపిణీకి చర్యలు.



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 12( సమయం న్యూస్).:** జిల్లాకు వచ్చిన 600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అన్ని మండలాలకు సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం లో జిల్లా వ్యవసాయశాఖ అధికారి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల తో కలెక్టర్ యూరియా పంపిణీ పై సమీక్షించి ఆదేశాలు జారీ చేశారు. అన్ని మండల స్టాక్ పాయింట్లకు యూరియా సరఫరా చేసి మండలం లో ఏ గ్రామంలో రైతుకు యూరియా అందలేదో వారికి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల్లో టోకెన్ లు జారీచేసి యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టోకెన్ తీసుకున్న రైతు సంబంధిత డీలర్ వద్దకు వెళ్ళి యూరియా తీసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ డా.ఏనుగు నరసింహా రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్ తదితరులు ఉన్నారు

# ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు

### రాజీవ్ గృహకల్పలో వార్డు సభ్యులు లేరు



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 సమయం న్యూస్ :** శేరిలింగంపల్లి 106 డివిజన్లోని రాజీవ్ గృహకల్పలో నూతన ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు వార్డు సభ్యులు లేక పాపి రెడ్డి కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీలవాసులు ఇబ్బందులకు గురవుతున్నారని సమాచారం, కాంగ్రెస్ పార్టీ నుండి మహిళా అధ్యక్షురాలిగా పని చేస్తున్న మల్లెల జయ చర్యలు తీసుకొని నూతన వార్డు సభ్యురాళ్లను ఎన్నుకోవాలని, సంవత్సరాలు గడుస్తున్నా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇలాంటి నిర్లక్ష్యంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు, ఇలాంటి సమస్యల వల్లనే పార్టీ దెబ్బతింటుందని, వెంటనే చర్యలు తీసుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ తో చర్చించి వాటర్ కమిటీతోపాటు నూతన కమిటీలు వేసి ప్రజలకు సమస్యల కోసం పోరాడే మహిళా అధ్యక్షురాలుగా ఉండాలని ప్రజలు పేర్కొన్నారు

# బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలి

### -స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా



**మద్దూరు- మున్సిపాలిటీ(మం)సెప్టెంబర్,12-09(సమయం న్యూస్) :** నారాయణపేట జిల్లా మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో బయోమెట్రిక్ హాజరు విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా చొంగ్తూ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె మద్దూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్య సేవల గురించి రోగులతో వాకబు చేశారు. అనంతరం ఆస్పత్రిలో కలెక్టర్, స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ముఖ్య అధికారులతో ఆస్పత్రి అభివృద్ధి, ప్రగతి,అవసరమైన వసతి సదుపాయాల గురించి సమీక్ష నిర్వహించారు. బిల్డింగ్, , డ్రగ్స్ పెసిలిటీ, ఎన్ సీ డి స్క్రీనింగ్, టీబీ టెస్ట్, తదితర వాటి గురించి చర్చించారు. ఆస్పత్రికి వెయిటింగ్ కుర్చీలు, బెడ్స్, అవసరమని ఆర్ ఎం వో పావని కోరారు. ఇంకా ఏమైనా అవసరమా ఉంటే ప్రతిపాదనలు పంపించాలని హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ క్రిస్టినా సూచించారు.

# కొడంగల్ పీ ఏ సీ ఎస్ ఎరువుల గోదాంను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి -రాజరత్నం





**కొడంగల్, సెప్టెంబర్,12.09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మండలంలోని పీఏసీయస్ ఎరువుల గోదాంను జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం శుక్రవారం తనిఖీ చేసి రుద్రారం రైతు వేదికలో యూరియా పంపిణీ నీ పరిశీలించారు.గోదాంలో నిల్వ ఉన్న ఎరువుల నిల్వ స్థితి, సరఫరా మరియు పంపిణీ విధానంపై ఆయన సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి, పారదర్శకంగా ఎరువులు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏడీఏ శంకర్ రాథోడ్, మండల వ్యవసాయ అధికారిణి జి.తులసి,పీఏసీఎస్ చైర్మన్ శివ కుమార్ గుప్తా,ఏఈఓ శ్రీపతి, పీఏసీఎస్ సీఈఓ రఘుపతి, ఇంచార్జ్ అక్బర్ పాల్గొన్నారు.

# పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలీ

### ● జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్ సెప్టెంబర్ 12( సమయం న్యూస్).:** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నింటిని సమయానికి పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్...





రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేలుగా వివిధ నాయకులుగా

**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 సమయం న్యూస్.:** బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షులు,వ్యవస్థాపక అధ్యక్షుడు బోడె రామచందర్ బీసీ సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ శుక్రవారం బంజారాహిల్స్ లోని బీసీవై పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీలు వెనకబడి ఉన్నారని అందుకు అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు సంఘటితంగా పోరాడడానికి బాధ్యత ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బిసి ప్రజలను ఐక్యం చేసి నాయకత్వ లక్షణాలను పెంపొందింప చేసి బీసీల హక్కుల కోసం బీసీల రాజాధికారం కోసం పోరాడేలా సైనికులను తయారు చేసుకోవాలన్నారు. అత్యధిక జనాభా ఉన్న బీసీలు ఈ తరం వరకు కూడా వెనుకబడే ఉన్నామని రాబోయే తరాల వారికైనా మన హక్కులను సాధించి పెట్టాలని అందుకు అందరం కలిసికట్టుగా పోరాడాలన్నారు .బీసీవై పార్టీని స్థాపించి బిసి నాయకులను ఎంఎల్ఎ లను ఎంపీలను తీర్చిదిద్దాలని ఆయన ఆకాంక్షించారు. బోడె రామచందర్ యాదవ్ దానికి స్పందిస్తూ బీసీలు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసి తీర్చిదిద్దుతుందని హామీ ఇచ్చారు. వీరితోపాటు వికారాబాద్ జిల్లా కన్వీనర్ శంకర్ యాదవ్ వికారాబాద్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీశైలం యాదవ్, మేడ్చల్ జిల్లా యాదవ సంఘం నాయకులు రాజశేఖర్ యాదవ్, పద్మశాలి సంఘం కన్వీనర్ రాజేందర్ నేత, ముదిరాజ్ సంఘం శ్రీశైలం, వికారాబాద్ మండల కన్వీనర్ యాదగిరి యాదవ్ మండల కన్వీనర్ సుధాకర్ యాదవ్ మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయండి.

## భారీ వర్ష సూచన...తెలంగాణ. ఆంధ్రలో.

**రంగారెడ్డి సెప్టెంబర్ 12 సమయం న్యూస్.:** ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణలలో మరో ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షం కురిసే అవకాశముందని, అత్యవసరమైతే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని, ఇళ్ల నుంచి పని ఉంటే తప్ప బయటకు రావద్దన్న సూచనలు కూడా చేసింది.ముఖ్యంగా ఉదయం వేళ ఎండతీవ్రత ఉన్నప్పటికీ సాయంత్రానికి క్లౌడ్ బరస్ట్ అయినట్లు కుండ పోత వర్షం కురుస్తుందని, కొన్ని ప్రాంతాల్లో ఫ్లాష్ ఫ్లడ్స్ వచ్చే ముప్పు కూడా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వీలయితే జిల్లా కలెక్టర్ కార్యాయాల్లో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని సూచించింది.తెలంగాణలో ఐదు రోజులు...తెలంగాణలో ఐదు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో వర్షాలు పడతాయని చెప్పింది. అదే సమయంలో హైదరాబాద్ తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ జరిగే ఛాన్స్ ఉందని కూడా హెచ్చరించింది. ఈరోజు జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణపేట, నాగర్ కర్నూలు, మహబూబ్ నగర్, కామారెడ్డి, వికారాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబాబాబాద్, సూర్యాపేట, నల్లగొండ, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని తెలిపింది.



హైదరాబాద్ లో మధ్యాహ్నం తర్వాత బయటకు రావద్దని, ఇళ్లలో ఉండాలని కూడా సూచించింది.ఏపీలో ఇక్కడ...ఆంధ్రప్రదేశ్ లోనూ ఐదు రోజుల పాటు భారీ వర్షాలు పడతాయని విశాఖ వాతావరణ శాఖ హెచ్చరించింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని కూడా సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఈదురుగాలులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు పడతాయని తెలిపింది. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, ఏలూరు, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే తిరుపతి, చిత్తూరు, నంద్యాల, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలో మోస్తరు నుంచి తేలికపాటి వర్షాలు పడతాయని తెలిపింది.

# మోదీ ఆశయాలతో సేవా పక్వాడ్

### ● మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 12 (సమయం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా పక్షం (సేవా పక్వాడ్) కార్యక్రమాలను జిన్నారం మండలంలో శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. మండల బీజేపీ అధ్యక్షులు కొత్తకాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి కోసం రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని, ఆయన ఆశయాలను ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను దగ్గరగా విని పరిష్కరించడమే నిజమైన ప్రజాసేవ అని, పార్టీ కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో మమేకమై ఉండాలని సూచించారు. మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయనకు నిజమైన గౌరవం అర్పించవచ్చని రఘునందన్ రావు పేర్కొన్నారు.సెప్టెంబర్ 17న జరిగే మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, ప్రతి ఒక్కరూ సేవాభావంతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన కోరారు.ప్రతి ఇంట్లో ఒక మొక్క నాటాలని,పరిసరాలను పరిశుభ్రపరచాలని,పేదవారికి సహాయం అందించే విధంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువతలో సేవాస్ఫూర్తి పెంపొందించడమే బీజేపీ లక్ష్యమని, మోదీ ఆశయాల ప్రకారం సామాజిక కార్యక్రమాలు కొనసాగాలని సూచించారు. మోదీ జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆయనకు నిజమైన గౌరవం అర్పించవచ్చని రఘునందన్ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, నాయకులు శంషాబాద్ రాజు, వంగేటి రాజిరెడ్డి, పూడూరి సుధాకర్, మాణిక్యం రమణ సింగ్, గుమ్మడిదల మండల అధ్యక్షులు ఐలేష్, గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే శక్తికేంద్ర ఇన్‌ఛార్జిలు, బూత్ అధ్యక్షులు, స్థానిక కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మురికి కూపంగా మారిన శేరిలింగంపల్లి 106 డివిజన్

### ● చర్యలు తీసుకోని జిహెచ్ఎంసి అధికారులు.





**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 సమయం న్యూస్.:** శేరిలింగంపల్లి 106 డివిజన్ చెత్త చెదారాలతో మురికి కూపంగా మారిన నేటి వరకు జిహెచ్ఎంసి సిబ్బంది పట్టించుకున్న పాపాన పోలేదని రాజీవ్ గృహకల్ప, పాపి రెడ్డి కాలనీ, చందానగర్ రైల్వే స్టేషన్ సమీపంలో, రోడ్లకు ఇరువైపులా కుళ్లిపోయిన ఆహార పదార్థాలు పడవేయడంతో వాటిని తొలగించడంలో జిహెచ్ఎంసి సిబ్బంది పూర్తిగా విఫలమైందని ప్రజలు ఆరోపిస్తున్నారు, జిహెచ్ఎంసి సిబ్బంది నామమాత్రంగా వారికి వాహనాలు ఇచ్చి తిరగడానికి తప్ప చెత్త తొలగించడానికి కాదని ప్రజలు భావిస్తున్నారు, పరిస్థితి ఇలాగే ఉంటే శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# మేము పార్టీ మారలేదు..!

## అభివృద్ధి కోసమే ముఖ్యమంత్రిని కలిశాం

- భారత రాష్ట్ర సమితిలోనే కొనసాగుతున్నాం
- ఉత్తుత్తగానే కాంగ్రెస్ లో ఉన్నాం
- ముఖ్యమంత్రి సారు చూశావా







**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 12 సమయం న్యూస్.:** అభివృద్ధి పనుల కోసమే సీఎంను కలిశామని సభాపతి నోటీసులకు జవాబులిచ్చిన 8 మంది ఎమ్మెల్యే ఘనుల వైనం ఇలా ఉంది.వారి సమాధానాలను ఫిర్యాదుదారులైన భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలకు పంపిన స్పీకర్.మరింత గడువు కోరిన కడియం, దానం,టిఆర్ఎస్ పార్టీని మేము ఎప్పుడూ విడనాడ లేదని. కేవలం తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రిని చర్చించడానికి కలిశా మని కితభిచ్చారు, భారత రాష్ట్ర సమితిలోనే కొనసాగుతున్నామని ఫిరాయింపు నోటీసులు అందుకున్న 8 మంది ఎమ్మెల్యేలు స్పీకర్‌కు వివరణ ఇచ్చినట్లు తెలిసింది. భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థులుగా ఎన్నికల్లో గెలిచి.. కాంగ్రెస్‌లో చేరారని, వీరిపై అనర్హత వేటు వేయాలంటూ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌కు సర్వోన్నత న్యాయస్థానం సూచించింది. ఈ నేపథ్యంలో సభాపతి వీరి నుంచి వివరణ కోరుతూ నోటీసులు జారీచేశారు.స్పీకర్ కార్యాలయం నుంచి తాఖీదులు అందుకున్న 10 మంది ఎమ్మెల్యేల్లో.. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి(గద్వాల), అరెకపూడి గాంధీ(శేరిలింగ ంపల్లి), సంజయ్(జగిత్యాల), గూడెం మహిపాల్‌రె డ్డి(పటాన్‌చెరు)పోచారం శ్రీనివాస్‌రెడ్డి(బాన్సువాడ) ప్రకాశ్‌గౌడ్(రాజేంద్రనగర్), కాలె యాదయ్య(చేవెళ్ల), తెల్లం వెంకట్రావు(భద్రాచలం) ఇటీవలే శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌కు లిఖితపూర్వకంగా సమాధానాలిచ్చారు. కానీ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి(స్టేషన్ ఘన్‌పూర్), దానం నాగేందర్(ఖైరతాబాద్) మాత్రం సమాధానాలివ్వడానికి తమకు మరికొంత సమయం కావాలని స్పీకర్‌ను కోరినట్లు సమాచారం. తమపై చేసిన ఆరోపణలపై 8 మంది ఎమ్మెల్యేలు లిఖితపూర్వకంగా ఇచ్చిన వివరణలో.. పలు లీగల్ జడ్జిమెంట్లను కూడా ఉదహరించినట్లు తెలిసింది .ప్రధానంగా వీరిచ్చిన సమాధానాల్లో.. "నేను పార్టీ మారలేదు. భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నా. నేనెక్కడా భారత రాష్ట్ర సమితికు వ్యతిరేకంగా మాట్లాడలేదు. ఆ పార్టీకి రాజీనామా చేయలేదు. అభివృద్ధి పనుల కోసమే ముఖ్యమంత్రిని కలిశా. ఆ సందర్భంగా మర్యాదపూర్వకంగా కండువా కప్పారు. సీఎం స్థాయి వ్యక్తి కండువా కప్పుతున్నప్పుడు.. తిరస్కరించడం సంస్కారం కాదనే భావనతో కప్పుకొన్నాను. పైగా అది కాంగ్రెస్ పార్టీ కండువా కాదు" అని దాదాపు ఇదే తీరున 8 మంది ఎమ్మెల్యేలు వేర్వేరుగా వివరణ ఇచ్చినట్లు తెలియవచ్చింది. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తన వివరణలో.. "నేను ఇప్పటికీ భారత రాష్ట్ర సమితి సిద్ధాంతాలకు అనుగుణంగానే పనిచేస్తున్నా. మా ఇంట్లో, కార్యాలయంలో నూ కేసీఆర్ ఫొటో ఉంటుంది. నా ట్విటర్ హ్యాండిల్‌లోనూ భారత రాష్ట్ర సమితి అనే ఉంటుంది. నేను కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లుగా కొందరు నియోజకవర్గంలో ఫ్లెక్సీలు క డితే.. వారిపై చట్టపరంగా ఫిర్యాదు చేశా. అసెంబ్లీ సమా వేశాల సందర్భంగా భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌ను కలిసి.. నేను పార్టీ మారలేదని చెప్పా. సంబంధిత ఫిర్యాదు కాపీని, నేను కేటీఆర్‌ను కలిసిన ఫొటోను జతపర్చుతున్నా" అని స్పీకర్‌కు ఇచ్చిన వివరణలో పేర్కొన్నట్లు తెలిసింది.

### 3 రోజుల్లోగా అభ్యంతరాలుంటే చెప్పండి..

పార్టీ ఫిరాయింపు నోటీసులపై సమాధానాలిచ్చిన 8 మంది ఎమ్మెల్యేల వివరణలను.. ఫిర్యాదు చేసిన సంబంధిత భార త రాష్ట్ర సమితి ఎమ్మెల్యేలకు సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ గురువారం పంపారు. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి వివరణను పల్లా రాజేశ్వర్‌రెడ్డికి.., అరెకపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌ల వివరణలను డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కు.., పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌ల వివరణలను జగదీశ్‌రెడ్డికి.., గూడెం మహిపాల్‌రెడ్డి, కాలె యాదయ్యల సమాధానాలను చింతా ప్రభాకర్‌కు.., తెల్లం వెంకట్రావు వివరణను కేపీ వివేకానందకు అందేటట్లుగా స్పీకర్ ఏర్పాట్లు చేశారు. సుప్రీంకోర్టుకు తాము సమాధానం ఇవ్వాల్సి ఉండటంతో.. ఎక్కువ సమయం తీసుకోకుండా.. మూడు రోజుల్లోగా వీటిపై అభ్యంతరాలు ంటే చెప్పాలని ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలకు స్పీకర్ సూచించారు. కడియం శ్రీహరి నుంచి వివరణ వచ్చాక కేపీ వివేకానందకు, దానం నాగేందర్ నుంచి వచ్చే సమాధానాన్ని పాడి కౌశిక్‌రెడ్డికి స్పీకర్ పంపే అవకాశం ఉంది. పార్టీ ఫిరాయింపు నోటీసులపై ఎమ్మెల్యేలిచ్చిన వివరణలను భారత రాష్ట్ర సమితి లీగల్ సెల్ పరిశీలనకు పంపింది. వారిపై ఫిర్యాదు చేసినప్పుడు తాము సమర్పించిన ఫొటోలు, వీడియోలు, పత్రికా కథనాలు.. ఇప్పుడు వివరణలో పేర్కొన్న అంశాలపై న్యాయ నిపుణులు విశ్లేషణ జరుపుతున్నారు. స్పీకర్ నిర్దేశించిన గడువులోగా ఈ 8 మంది ఎమ్మెల్యేల వివరణలపై సమగ్ర సమాధా నాలను వేర్వేరుగా సభాపతికి సమర్పించనున్నట్లు భారత రాష్ట్ర సమితి వర్గాలు తెలిపాయి. సభాపతి నుంచి గురువారం(11న) లేఖలు అందడంతో.. 13వ తేదీలోగా తమ అభ్యంతరాలను పంపేందుకు భారత రాష్ట్ర సమితి సన్నద్ధమవుతోంది.

# ప్రజా ప్రతినిధులకు రెండు పెన్షన్లు

- తెలంగాణ మాజీ ఉద్యోగులకు అటు పెన్షన్లు ఇటు జిపిఎఫ్ ల స్తంభన
- ఈ కారణంతో రాష్ట్రవ్యాప్తంగా 20 మంది మృతి
- ఇదెక్కడి పాలనా? దేశంలో ఎక్కడా లేదు
- తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ
- ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య




**ఖమ్మం సెప్టెంబర్ 12 :** తమ జీవి తంలోవిలువైనసమయాన్నిఉద్యోగరీత్యా ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేసేందుకువినియోగించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పదవీ విరమణ చేసిన ఉద్యోగులు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటంతో పాటు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్న ప్రస్తుత ప్రభుత్వం ఏమాత్రం చలించడం లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ఆ విధంగా వ్యక్తం చేస్తూ ... ఈ ఆత్మహత్యలు ప్రభుత్వ హత్యలుగా అభివర్ణించారు. తమ జీవిత చరమాంకంలో భవిష్యత్తు అవసరాల దృష్ట్యా తమ వేతనల నుండి దాచుకున్న జిపిఎఫ్ సొమ్మును కానీ పెన్షన్ సొమ్మును గానీ గత మూడు సంవత్సరాలుగా తెలంగాణ పాలకులు ఇవ్వడం లేదని బత్తుల సోమయ్య మండిపడ్డారు. రకరకాల అవసరాల నిమిత్తం ఉద్యోగ ప్రస్థానంలో తీసుకున్న వివిధ రుణాలకు సంబంధించిన డబ్బులు ప్రస్తుతం ఈవీఎం రూపంలో చెల్లింపులు జరుగుతున్నాయి. ఈ విధమైన పరిస్థితుల నేపథ్యంలో అటు జిపిఎఫ్ ఇటు పెన్షన్లు రాకపదవీ విరమణచెందిన ఉద్యోగులు ...ఈవీఎం , బ్యాంకులు సంబంధించి డబ్బులు చెల్లించలేక , ఒత్తిడి భరించలేక కొంతమంది ఇల్లులు మారుతున్నారని , మరికతమంది ఆత్మహత్యకు పాల్పడుతున్నారని బత్తుల సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. పదవీ విరమణ అనంతరజీవితం తమ జిపిఎఫ్ తమ పెన్షన్లతో హాయిగా కొనసాగుతుందని భావించిన ఆయా ఉద్యోగ వర్గం ఎలాంటి బెనిఫిట్స్ దక్కకపోవడంతో ... తమ పిల్లలకు ఉన్నత చదువులు చదివించే మార్గం కానరాక అర్ధాంతరంగా చదువులను నిలిపి వేయాల్సిన దుస్థితి. ఎలాంటి దుర్భర స్థితిగతులు మిగులు రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో తప్ప దేశంలో ఏ రాష్ట్రంలో లేదని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య వివరించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఐ యాం నుండి ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ఇది కొనసాగటం , కొనసాగుతూ పోతుండటం పాలకుల వైఖరిని స్పష్టం చేస్తుందని పేర్కొన్నారు. ఒకసారి ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల పదవీకాలం , ఒకసారి ఎంపీగా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన అనంతరం లక్షలలో పెన్షన్లు పొందటం తో పాటు ఒకసారి ఎమ్మెల్యే మరోసారి ఎంపీగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు రెండేసి పెన్షన్లు పొందటం ఏ విధమైన న్యాయం ? అంటూ ప్రశ్నించారు. కేవలం ఐదు సంవత్సరాల కాలవ్యవధి తో ప్రజా పతినిధులు జీవితాంతం పెన్షన్లను పొందడం , జీవితంలో అత్యధిక సమయాన్ని ప్రభుత్వ ఉద్యోగంలో గడిపిన ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ల మధ్య అంతరాయాన్ని .... మన దేశంలో అమలవుతున్న ద్వంద నీతిని వెల్లడి చేస్తుందని అని అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ... అమరవీరుల కుటుంబాలకు , తెలంగాణ ఉద్యమకారులకు , రవి విరమణ చేసిన ఉద్యోగులకు ఇలా ఏ వర్గానికి కూడా సామాజిక న్యాయం లభించడం లేదని తెలిపారు. తక్షణం ఈ సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పదవీ విరమణ చేసిన ఉద్యోగ వర్గాలతో , అమరవీరుల కుటుంబాలతో , తెలంగాణ ఉద్యమకారులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగాఉద్యమిస్తామని హెచ్చరించారు. వినతులు , వేడుకోలు , ప్రాతినిధ్యం... వంటి కార్యక్రమాలు ఉండవని ... ప్రత్యక్ష కార్యాచరణ మినహా మరోవిధమైన పోరాటాన్ని ఎంచుకుంటామన్నారు.

# వంటేరు ప్రతాపరెడ్డిని పరామర్శించిన గజ్వేల్ నాయకులు

**సమయం న్యూస్ గజ్వేల్ సెప్టెంబర్ 12**

మాజీ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటెరు ప్రతాప రెడ్డి మాతృమూర్తి వంటేరు వజ్రమ్మ పరమపదించిన నేపథ్యంలో జగదేవపూర్ మండలం దౌలాపూర్ లోని వారి స్వగృహంలో గజ్వేల్ నాయకులు అందరూ కలిసి శ్రద్ధాంజలి ఘటించి ప్రతాప్ రెడ్డి ని పరామర్శించడం జరిగింది బారు అరవింద్ మద్ది నరేందర్ మంతూరి నాగరాజు గౌడ్ తోట శ్రీనివాస్ హైమద్ పాల్గొన్నారు



# దేశ వ్యాప్తంగా బాణసంచా నిషేధానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పిలుపు.



**న్యూ డిల్లీ సెప్టెంబర్12( సమయం న్యూస్) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ దేశ వ్యాప్తంగా బాణసంచాపై నిషేధం విధించాలని పిలుపునిచ్చారు.. ఇతర నగరాల ప్రజలకూ స్వచ్ఛమైన గాలిని పొందే హక్కు ఉండాలని అన్నారు. "ప్రముఖ వ్యక్తులు ఉన్నారని దిల్లీకి మాత్రమే విధానాలు రూపొందించబోం," అని సీజేఐ చెప్పారు.

దిల్లీ-ఎన్సీఆర్ లో బాణసంచా నిషేధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్ పై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది..

# సిపిఎం దిగ్గజం సీతారాం ఏచూరి



**దుద్యాల మండలం,సెప్టెంబర్,12-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండల సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఏచూరి గారి వర్ధంతి జరపడం జరిగింది 1974లో స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో చేరిక 1977. 1978లో మూడుసార్లు. జె యా న్యూ అధ్యక్షుడిగా ఎన్నిక 1978లో ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా సెక్రెటరీగా ఎన్నికయ్యాడు. 1984లో ఆల్ ఇండియా కేంద్ర కమిటీ ఎన్నిక అయ్యాడు 2005లో బెంగాల్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఎన్నిక సిపిఎం ఆల్ ఇండియా సెక్రటరీగా ఎన్నికయ్యాడు ప్రపంచ రాజకీయాలలో చురుకైన పాత్ర పోషించారు భారతదేశంలో బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆల్ ఇండియా కూటమి ఏర్పరచడానికి కీలక పాత్ర పోషించారు ప్రపంచ దేశాలలో కమ్యూనిస్టు దేశాలకు ఇతర దేశాలకు అనేక రకాలుగా దిశ నిర్దేశాలు చేసిన ఘన చరిత్ర గలిగిన మహానుభావుడు భారతదేశ రాజకీయాల్లో కూడా చురుకైన పాత్ర పోషించారు ఒక్క మాటలో చెప్పాలంటే సిపిఎం పార్టీకి ఆయన లేని చోటు పార్టీకి చాలా నష్టం కలిగింది సీతారాం ఏచూరి గారు చేసిన సేవలు సిపిఎం పార్టీ ఉద్యమానికి ఎంతో ఉపయోగపడ్డాయి అంతేగాక ఈ దేశానికి తీరని లోటు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏ చిరు గారి వర్ధంతిని పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బుస్స చంద్రయ్య సిపిఎం పార్టీ నాయకులు మల్లేశం రమేష్ చిన్నయ్య శ్రీను రవీందర్ అనసూజ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల బ్రతుకులు అయోమయం

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి




**పటాన్ చెరు, గుమ్మడిదల, సెప్టెంబర్ 12(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల కేంద్రంలో బీఆర్ఎస్ అనుబంధ సంస్థ బిఆర్‌టియు మల్లికార్జున ఆటో అసోసియేషన్ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆటో యజమానులు, డ్రైవర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం గుమ్మడిదల ప్రధాన వీధుల గుండా ఆటో ర్యాలీ నిర్వహించగా, వందలాది ఆటోలు ఊరంతా ప్రదర్శనగా సాగి ర్యాలీ విజయవంతమైంది.ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో ఆటో డ్రైవర్ల జీవనం పూర్తిగా అయోమయంలో పడిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు జీతం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినా, నేటి వరకు అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు చేటని ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ఎల్లప్పుడూ కూలీలు, కార్మికులు, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం కృషి చేస్తుందని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. డ్రైవర్లు సంఘటితంగా ముందుకు వస్తేనే ప్రభుత్వాలు పట్టించుకుంటాయని పిలుపునిచ్చారు. త్వరలోనే ఆటో డ్రైవర్లందరికీ బీమా సౌకర్యం కల్పించే దిశగా బీఆర్ఎస్ చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు నరసింహారెడ్డి, హనుమంత్ రెడ్డి, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, వేణు, నాయకులు దేవేందర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, తుపాకుల రాజు, వెంకట్రాంరెడ్డి, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, రుక్మారెడ్డి, ఆంజనేయులు, గోపాల్, మురళి, ప్రకాష్, గణేష్, చక్రపాణి, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆటో అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి వీర, అశ్వక్ ఖాన్, వెంకటేష్, శ్రీకాంత్, లక్ష్మీపతి, శివ, రమేష్, దయానంద్ తదితరులు హాజరయ్యారు.

# 3.20 కోట్లతో పటాన్ చెరులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 12(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని కాకతీయ నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులకు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు శుక్రవారం శంకుస్థాపన చేశారు. మూడు కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో థీమ్ పార్క్ అభివృద్ధి పనులు, ఒక కోటి 7 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం, రామచంద్రపురం స్మశాన వాటికలో ఒక కోటి 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. రామచంద్రపురం, కాకతీయ నగర్ పరిసర ప్రాంతాలు ఆధునిక సదుపాయాలతో మ-స్తాబవుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పుష్ప నగేష్ యాదవ్, సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, రాజు, జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఈఈ సురేష్, డిఈ కృష్ణవేణి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్‌కు ఎఐటియుసి ప్రతినిధుల వినతి పత్రం

- దసరా పండుగకు ముందుగా మున్సిపల్ కార్మికులకు వేతనాలు చెల్లించాలి



**హైదరాబాద్ సెప్టెంబర్ 12( సమయం న్యూస్):** తెలంగాణ మున్సిపల్ స్టాఫ్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) ప్రతినిధులు శుక్రవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ను కలిసి కార్మికుల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసురత్నం, రాష్ట్ర సహాయ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి కమిషనర్‌ను కలిశారు. ఈ నెల 26వ తారీఖు లోపు మున్సిపల్ లో పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరికీ వేతనాలు చెల్లించాలని వారు విజ్ఞప్తి చేశారు. బతుకమ్మ, దసరా పండుగలను పురస్కరించుకుని కార్మికులకు కనీసం తాత్కాలిక భృతి రూ.6,000 ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. మున్సిపల్ కార్మికులకు అందించాల్సిన యూనిఫాంలు, నూనె, సబ్బులు, పనిముట్లు తదితరాలు అందించాలని, పర్మినెంట్ కార్మికులకు దసరా అడ్వాన్స్‌లు, డిఏ బకాయిలు, సెలెండర్ లీవుల బకాయిలు వెంటనే చెల్లించాలని కోరారు. శానిటేషన్ విభాగంలో ఖాళీ పోస్టుల మాదిరిగా, మలేరియా విభాగంలోనూ ఖాళీలను భర్తీ చేయాలని, సంబంధిత అధికారులకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రతినిధుల వినతులను కమిషనర్ కర్ణన్ త్వరితగతిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ సంఘం కోశాధికారి వి. హరినాథ్ రావు, రాష్ట్ర నాయకులు ఎం. మద్దిలేటి, యాదయ్య, లడ్డు పాల్గొన్నారు.

# జిన్నారం, జంగంపేట భూబాధిత రైతులకు న్యాయం చేయండి

- ఎంపీ రఘునందన్‌రావు కు వినతి పత్రం అందించిన
- రైతులు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు
- హామీ ఇచ్చిన యంపి రఘునందన్ రావు



**పటాన్ చెరు,జిన్నారం, సెప్టెంబర్ 12,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం సర్వే నంబరు 1లోని , జంగంపేట సర్వే నంబరు 376లోని భూబాధిత రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా కిషన్ మోర్చా ఆధ్వర్యంలో వంగేటి రాజిరెడ్డి వినతిపత్రం సమర్పించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించిన సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు వారికి న్యాయం జరిగే వరకు అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. రైతుల ఆందోళనలపై ఎంపీ సానుకూలంగా స్పందించడం రైతుల్లో ఆశలు రేకెత్తించింది. భూసమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకునేలా అధికారులతో చర్చలు జరిపి, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని రఘునందన్ రావు తెలిపారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటంలో భుజం తోడుగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వంగేటి రాజిరెడ్డి మాట్లాడుతూ, భూబాధిత రైతులు ఎన్నాళ్లుగానో న్యాయం కోసం ఎదురుచూస్తున్నారని, ఎంపీ ఇచ్చిన హామీతో వారికి నూతనోత్సాహం కలిగిందని పేర్కొన్నారు. రైతుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు కిషన్ మోర్చా తరపున పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు

# జీహెచ్ఎంసీ ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ఆవిష్కరణ

- ఎస్సెట్ మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేలా వ్యవస్థ
- సాంకేతికత దన్నుగా ట్రాకింగ్ సులభం.. వస్తువులు భద్రం
- ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి అవకాశం.
- అందుబాటులోకి కొత్త వ్యవస్థ
- అధికారులు, ఉద్యోగులు హర్షం

**హైదరాబాద్, సెప్టెంబర్ 12,(సమయం న్యూస్).** : ఇక నుంచి అధికారులు, ఉద్యోగులకు ఇచ్చే ఎలక్ట్రానిక్ వస్తువుల సమగ్ర జాబితాను జీహెచ్ఎంసీ డిజిటలైజ్ చేయనుంది. ఇందుకోసం టీజీ ఆన్లైన్ సహకారంతో ఎస్సెట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ను కొత్తగా రూపకల్పన చేసి జీహెచ్ఎంసీ ఆవిష్కరించింది. ఈ విధానంలో వస్తువుల పర్యవేక్షణ, నిర్వహణ మెరుగుపడనుంది. జీహెచ్ఎంసీలో ప్రస్తుతం మాన్యువల్ వివరాలు నమోదు చేసి, కంప్యూటరీకరణ చేస్తుండగా ఇక నుంచి వస్తువులకు సంబంధించి ఇండెంట్ నుంచి ఆమోదం, జారీ వరకు అంతా వెబ్సైట్ లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంది. సాధారణంగా సంస్థలోని అన్ని సెక్షన్లకు అవస రాన్ని బట్టి కంప్యూటర్ ప్రాసెసింగ్ యూనిట్(సీపీయూ), మానిటర్, కేబుళ్లు, మౌస్లు, ప్రింటర్లు, జిరాక్స్ యంత్రాలు వంటివి ఐటీ విభాగం సమకూరుస్తోంది. హోదాను బట్టి కొందరు అధికారులకు ల్యాప్ టాప్ లు , మొబైల్ ఫోన్ లు , ట్యాబ్ లు ఇస్తారు. పలువురు అధికారులు, కొన్ని విభాగాలు ఆయా వస్తువులు తరచూ తీసుకుంటున్నట్టు గుర్తించారు. అంతకుముందు ఎప్పుడు వస్తువులు ఇచ్చామన్న వివరాలు ఇచ్చామన్న పూర్తిస్థాయి సమాచారం ఐటీ విభాగం వద్ద లేకపోవడం వల్లే కొంతమేర దుర్వినియోగం జరుగుతుందన్న అంచనాకు వచ్చారు. ఈ పద్ధతికి చెక్ పెట్టేలా డిజిటలైజేషన్ నిర్ణయం తీసుకున్నట్టు జీహెచ్ఎంసీ తెలిపింది. ఫలితంగా ఎస్సెట్ ( వస్తువుల) మేనేజ్మెంట్ లో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. ఉద్యోగులకు కేటాయించిన వస్తువు ఎవరి వద్ద ఉందో సులభంగా ట్రాకింగ్ చేయవచ్చు. వస్తువుల బదిలీ, తిరిగి తీసుకోవడం సులబతరం కానుంది. అదే విధంగా ఉద్యోగులకు ఎలక్ట్రానిక్ వస్తువుల సత్వర జారీకి వీలు కలుగుతుంది. సాంకేతిక దన్నుగా తెచ్చిన ఈ కొత్త వ్యవస్థ పట్ల జిహెచ్ఎంసి అధికారులు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**డిజిటలైజేషన్ తో వస్తువుల సమాచారం చిటికెలో....**

మాన్యువల్ విధానంలో ఉద్యోగులకు ఇచ్చిన వస్తువుల వివరాలను తెలుసుకోవాలంటే అనేక రిజిస్టర్లను తిరిగేయాల్సి వచ్చేది. చాలా సమయం పట్టేది. ఏ వస్తువు ఎవరి దగ్గర ఉందో తెలుసుకోవడం కష్టంగా ఉండేది. ఈ విధానంలో వస్తువుల డిజిటలైజేషన్ తో ఒక్క క్లిక్ దూరంలో సమాచారం లభిస్తుంది. ఏ విభాగం, అధికారి ఏ వస్తువు కోసం ప్రతిపాదన పెట్టారు..? ఎప్పుడు సరఫరా చేశాం..? తదితర వివరాలు ఇక నుంచి వెబ్సైట్ లో నమోదు కానున్నాయి. ఫలాన వస్తువు కావాలన్న విజ్ఞప్తి నుంచి దానిని పరిశీలించి ఐటీ విభాగం అధికారులు ఆమోదం, సరఫరా వరకు అన్ని వివరాలు వెబ్సైట్ లో ఉంటాయి. సంబంధిత విభాగం, అధికారులకు సరఫరా చేసే ముందు ప్రతి వస్తువుపై బార్ కోడ్ అంటిస్తారు. దానిని స్కానింగ్ చేస్తే వివరాలు వెబ్సైట్ లో ఎంటర్ కానున్నాయి. దీంతో ఎవరు ఎప్పుడు ఏ వస్తువు తీసుకున్నారన్నది సులువుగా తెలుస్తుంది.

# జేఐహెచ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**కరీంనగర్, సెప్టెంబర్ 12 (సమయం న్యూస్):** ప్రవక్త మహ్మద్ జన్మదిన మాసోత్సవాల సందర్భంగా జమాతే ఇస్లామి హింద్(జేఐహెచ్), రుమాన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ సౌజన్యంతో నగరంలోని తెలంగాణ చౌక్, నాకా చౌరస్తాలో శుక్రవారం మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించారు. తెలంగాణ చౌక్ రక్తదాన శిబిరాన్ని వన్ టౌన్ సీఐ రాంచందర్ రావు ప్రారంభించగా, మాజీ కార్పొరేటర్లు ఫేరోజ్, రమణ రావు, జేఐహెచ్ మంకమ్మతోట ప్రెసిండెంట్ ఎండీ ఖైరుద్దీన్, సాజిద్ ఖాన్, సీనియర్ జర్నలిస్టు నిసార్ అహ్మద్, మౌలానా షోహెబ్ లతీఫీ, షాద్, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మొహ్మద్ అబరారుద్దీన్, ఎండీ జకరీయ, అజీజ్ మహ్మద్, అమ్మార్ లతీఫీ తదితరులు పాల్గొన్నారు. నాకా చౌరస్తాలో త్రీటౌన్ సీఐ జాన్ రెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సేవ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని, ఒకరి రక్తదానంతో ఒకరి ప్రాణం కాపాడవచ్చని పేర్కొన్నారు. రక్తదానం మహాదానం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్, మాజీ కార్పొరేటర్ అలీ బాబా, రజ్వి చమన్ ప్రెసిడెంట్ ఎండీ రఫీఖ్, కార్ఖానగడ్డ ప్రెసిడెంట్ ముజమ్మిల్ ఇర్ఫాన్, రుమాన్ హాస్పిటల్ డైరెక్టర్ అజరుద్దీన్ ఖాన్, నయీం, కరీం తదితరులు పాల్గొన్నారు. రెండు చోట్ల నిర్వహించిన శిబిరాల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఆయా శిబిరాల నుంచి మొత్తం 150 యూనిట్ల రక్తం సేకరించినట్టు మదర్ థెరిస్సా బ్లడ్ బ్యాంక్ ట్రస్ట్ వారు తెలిపారు. ఈ శిబిరాల్లో కులమతాలకు అతీతంగా చాలా మంది రక్తదానం చేశారు. రక్తదాతలకు జేఐహెచ్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ సోహెబ్ అహ్మద్ ఖాన్ అభినందనలు తెలిపారు.





# ప్రభుత్వ పాఠశాల,కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

## వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, సెప్టెంబర్ 12(సమయం న్యూస్):** హసన్ పర్తిలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలో మౌలిక వసతులు, ఇతర అభివృద్ధి పనులను ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ సహకారంతో విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్ సహకారంతో మహర్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వివిధ సంస్థల భాగస్వామ్యంతో రూ. 42 లక్షల వ్యయంతో గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్, ఆడిటోరియం ఏర్పాటు చేయగా వీటిని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, పాఠశాల పూర్వ విద్యార్థి, ఐపీఎస్ అధికారి చెన్నూరి రూపేష్, దాతలు హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఇదే ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని ఐపీఎస్ సాధించి, తాను చదువుకున్న పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతుల కల్పనకు, అభివృద్ధికి కృషి చేస్తున్న చెన్నూరి రూపేష్ కు అభినందనలు తెలియజేశారు. కళాశాలలో నిర్మించిన ఆడిటోరియంలో ఫర్నిచర్ ను సొంత నిధులతో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన పలువురు విద్యార్థులకు రూ. 60వేల నగదు ప్రోత్సాహకాన్ని స్వాన్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ అరుణ అందజేశారు. పాఠశాలలు, కళాశాలలో వసతులు, అభివృద్ధికి సహకారం అందించిన దాతలు సత్యనారాయణ, అరుణ, బ్లోచీవ్ టెక్నాలజీ సీఈవో ఉదయ్, ఇతర దాతలను ఘనంగా శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించారు.



# హస్టల్స్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- గురుకులాల నిర్వహణ పై అధికారులతో
- సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ -12: (సమయం న్యూస్) :** జిల్లాలోని హస్టల్స్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురుకులాల నిర్వహణ పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో నమోదు చేసుకున్న విద్యార్థుల హాజరు పూర్తి స్థాయిలో ఉండేలా రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు స్టడీ అవర్స్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పదవ తరగతి ఫలితాలలో 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.


వాన కాలం నేపథ్యంలో విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, గురుకులాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ లేకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో బీసి అభివృద్ధి అధికారి రంగారెడ్డి, ఎస్సి అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ ఆడేనా?




ఆసియా కప్ లో శుభారంభం చేసిన టీమిండియా ఇప్పుడు పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు సిద్ధమవుతోంది. రెండు దేశాలకు ఇది ప్రతిష్టాత్మకమైన మ్యాచ్. కాబట్టి, రెండు జట్లు గెలవాల్సిన ఒత్తిడిలో ఉన్నాయి. అందువల్ల, రెండు జట్లు బలమైన జట్టుతో మైదానంలోకి దిగనున్నాయి. ఇదిలా ఉండగా, టీమిండియా గురించి మాట్లాడితే, యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్‌కు పాకిస్థాన్‌తో జరిగే జట్టులో చోటు దక్కడం సందేహమేనని సంజయ్ మంజ్రేకర్ అన్నారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో యూఏఈ జట్టు కేవలం 57 పరుగులకే ఆలౌట్ అయింది. ఇంత తక్కువ స్కోరుకే జట్టును ఆలౌట్ చేయడంలో కీలక పాత్ర పోషించిన కుల్దీప్ 2.1 ఓవర్లలో కేవలం 7 పరుగులకు 4 వికెట్లు తీసి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు. అయితే, తదుపరి మ్యాచ్‌లో కుల్దీప్‌కు అవకాశం లభించదని సంజయ్ మంజ్రేకర్ సోషల్ మీడియాలో ఒక పోస్ట్‌ను షేర్ చేశాడు. ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తన X ఖాతాలో 'ఒకే ఓవర్‌లో 3 వికెట్లు తీసిన తర్వాత కుల్దీప్ యాదవ్ తదుపరి మ్యాచ్ ఆడకపోవచ్చు' అని రాసుకొచ్చాడు. ఇంత మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ, కుల్దీప్ తదుపరి మ్యాచ్‌లో అవకాశం రాకపోవచ్చు అని మంజ్రేకర్ ఎందుకు అన్నాడోనని మీరందరూ ఆలోచిస్తుండవచ్చు. కానీ సమాధానం ఏమిటంటే, మంజ్రేకర్ ఈ పోస్ట్‌ను టీమిండియా మేనేజ్‌మెంట్‌ను ఎగతాళి చేస్తూ షేర్ చేశాడన్నమాట. నిజానికి, మంజ్రేకర్ ప్రకటన వెనుక కారణం టీం ఇండియాలో కుల్దీప్ కెరీర్. కుల్దీప్ 2017 లో టీం ఇండియా తరపున అరంగేట్రం చేశాడు. కానీ, అప్పటి నుంచి చాలాసార్లు జట్టు నుంచి తొలగించారు. చాలా సందర్భాలలో, అతని మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ, అతను ప్లేయింగ్ 11 నుంచి లేదా జట్టు నుంచి తొలగించారు. ముఖ్యంగా టెస్ట్ క్రికెట్‌లో అతని ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. 2019 లో, ఆస్ట్రేలియాతో జరిగిన సిడ్నీ టెస్ట్‌లో 5 వికెట్లు పడగొట్టినప్పటికీ, అతన్ని తొలగించారు. ఆ తర్వాత 2021 లో, అతనికి 1 టెస్ట్ మ్యాచ్ మాత్రమే ఆడే అవకాశం లభించింది. ఆ తర్వాత డిసెంబర్ 2022 లో, అతనికి మళ్ళీ ఆడే అవకాశం లభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన ఆ మ్యాచ్‌లో కుల్దీప్ మళ్లీ 5 వికెట్లు పడగొట్టాడు. అయినప్పటికీ, అతన్ని తొలగించారు. 2024లో నేరుగా జట్టులోకి తిరిగి వచ్చిన కుల్దీప్, గత సంవత్సరం మంచి ప్రదర్శన ఇచ్చినప్పటికీ ఆస్ట్రేలియా పర్యటన, ఆ తరువాత ఇంగ్లాండ్ పర్యటనలో ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా ఆడే అవకాశం రాలేదు. అదేవిధంగా, గత సంవత్సరం జరిగిన టీ20 ప్రపంచ కప్‌లో, అతనికి గ్రూప్ దశ మ్యాచ్‌లలో ఆడే అవకాశం రాలేదు. సూపర్-4 రౌండ్‌లో ఆడే అవకాశం వచ్చినప్పుడు అతను అద్భుతంగా రాణించాడు. దీని కారణంగా, అతని మంచి ప్రదర్శన తర్వాత టీం ఇండియా మేనేజ్‌మెంట్ చాలాసార్లు కుల్దీప్‌ను జట్టు నుంచి తప్పించడానికి ప్రయత్నించింది. అందుకే మంజ్రేకర్ అలాంటి పోస్ట్‌ను షేర్ చేశాడు.

# మ్యాథ్యూ హేడెన్ కీలక వ్యాఖ్యలు



క్రికెట్?లో అత్యంత ప్రతిష్మాత్మక టెస్టు సిరీసుల్లో యాషెస్ ఒకటి. ఆస్ట్రేలియా- ఇంగ్లాండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టు మ్యాచ్?ల యాషెస్ సిరీస్?పై సర్వత్రా ఆసక్తి ఉంటుంది. ఇందులో సెంచరీ చేసినా, ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ల పేరు మార్మోగిపోతుంది. అయితే ఈ నవంబర్ 21న యాషెస్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్?కు ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మ్యాథ్యూ హేడెన్ హాట్ స్టేట్?మెంట్ ఇచ్చాడు. రీసెంట్?గా ఓ యూట్యూబ్ ఛానెల్?లో మాట్లాడిన హేడెన్ ఇంగ్లాడ్? జట్టులోని ఓ బ్యాటర్ సెంచరీ చేయకపోతే, తాను 'నగ్నంగా నడుస్తా' అని అన్నాడు. ఈ స్టేట్?మెంట్ వైరల్?గా మారింది. దీంతో అతడిని సెంచరీ చేయాలంటూ హేడెన్ కుమార్తె గ్రేస్ హేడెన్ సదరు బ్యాటర్?కు విజ్ఞప్తి చేసింది. ఇంగ్లాండ్ సీనియర్ బ్యాటర్ జో రూట్ ప్రస్తుతం టెస్టు ఫార్మాట్?లో సూపర్ ఫామ్?లో ఉన్నాడు. టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన సచిన్ తెందూల్కర్ (15,921 పరుగులు) తర్వాత రెండో స్థానంలో రూట్ ఉన్నాడు. ప్రస్తుతం రూట్ 13543 పరుగులతో ప్రపంచంలోనే అత్యధిక టెస్టు పరుగులు చేసిన రెండో బ్యాటర్?గా కొనసాగుతున్నాడు. అతడు తొలి స్థానంలోకి వెళ్లాలంటే కావల్సింది ఇంకా 2,400 పరుగులే. ఈ క్రమంలో రానున్న యాషెస్ రూట్?లో అత్యంత కీలకం కానుంది. అయితే ఆస్ట్రేలియా గడ్డపై రూట్ గణాంకాలు గొప్పగా ఏమీ లేవు. ఇప్పటివరకు ఆసీస్?లో 14 టెస్టులు ఆడితే 35.68 సగటుతో 892 పరుగులే చేశాడు. ఇందులో 9 సెంచరీలు ఉన్నాయి. కానీ ఒక్క సెంచరీ లేకపోవడం గమనార్హం. ఈ క్రమంలో ఆసీస్ మాజీ క్రికెటర్ హేడెన్, రూట్‌పై ఒత్తిడి పెంచేలా ఈ సవాల్ విసిరాడు. ఒకవేళ యాషెస్‌లో రూట్ ఒక్క సెంచరీ కూడా చేయకపోతే నేను మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం చుట్టూ నగ్నంగా నడుస్తా" అని సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. అయితే హేడెన్ స్టేట్?మెంట్ తెగ వైరల్ అయ్యింది. దీంతో అతడి కుమార్తె ఈ పోస్ట్?కు స్పందించింది. ఈ సందర్భంగా రూట్‌కు ఓ రిక్వెస్ట్ చేసింది. 'ప్లీజ్ రూట్. ఒక్క సెంచరీ అయినా బాదు' అని కామెంట్ సెక్షన్?లో కామెంట్ రాసుకొచ్చింది. తండ్రి అలా బోల్డ్ స్టేట్?మెంట్ ఇవ్వడంతో, ప్రత్యర్థి జట్టు బ్యాటర్?ను కూడా సెంచరీ కొట్టమనే పరిస్థితి గ్రేస్?కు వచ్చింది. ప్రస్తుతం ఇది క్రీడావర్గాల్లో హాట్?టాపిక్?గా మారింది. కాగా, మెల్?బోర్న్ వేదికగా నాలుగో టెస్టు జరగనుంది. కాగా, ఈ సిరీస్? 1882- 83లో ప్రారంభమైంది. ఇరుదేశాలకు ఈ సిరీస్ ప్రతిష్మాత్మకం. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్?గా ఆసీస్? 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32సార్లు సిరీస్?లో దక్కించుకుంది. 5 సిరీస్?లు డ్రా గా ముగిశాయి.

# పాక్ శుభారంభం..

## ఒమన్‌పై ఘన విజయం

## ఆసియా కప్ టోర్నీ




**దుబాయ్:** ప్రతిష్టాత్మక ఆసియా కప్ టోర్నీలో పాకిస్థాన్ శుభారంభం చేసింది. శుక్రవారం జరిగిన గ్రూపు-ఏ లీగ్ మ్యాచ్‌లో పాక్ 93 పరుగుల తేడాతో పసికూన ఒమన్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా..బ్యాటింగ్ వైపు మొగ్గుచూపాడు. యువ బ్యాటర్ మహమ్మద్ హరిస్(43 బంతుల్లో 66, 7ఫోర్లు, 3సిక్స్‌లు) అర్ధసెంచరీతో పాక్ టీమ్ నిర్ణీత 20 ఓవర్లలో 160/7 స్కోరు చేసింది. షా ఫైజల్(3/34), అమీర్ కలీమ్(3/31) మూడేసి వికెట్లు తీశాడు. ఆ తర్వాత లక్ష్యఛేదనకు దిగిన ఒమన్ 16.4 ఓవర్లలో 67 పరుగులకు కుప్పకూలింది.

**హరిస్ ఒక్కడే:**

మొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఇన్నింగ్స్ మొదటి ఓవర్ రెండో బంతికే ఓపెనర్ సయిమ్ ఆయూబ్(0) డకౌట్‌గా వెనుదిరిగాడు. ఫైజల్ బౌలింగ్‌లో వికెట్ల ముందు అడ్డంగా దొరికిపోయిన ఆయూబ్..డీఆర్ఎస్‌కు వెళ్లినా లాభం లేకపోయింది. దీంతో నాలుగు పరుగులకే పాక్ తొలి వికెట్ కోల్పోయింది. మరో ఓపెనర్ ఫర్హాన్(29) రెండు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద కలీమ్ క్యాచ్ విడిచిపెట్టడంతో బతికిపోయాడు. ఫర్హాన్, హరిస్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. బౌండరీల రాక మందగించగా, హరిస్ 14 పరుగుల వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. అయితే ఆమిర్ వేసిన ఆరో ఓవర్‌లో ఫర్హాన్ ఫోర్‌కు తోడు హరిస్ ఫోర్, సిక్స్‌తో 16 పరుగులు వచ్చి చేరడంతో పవర్‌ప్లే ముగిసే సరికి పాక్ 47/1 స్కోరు చేసింది.

ఫర్హాన్‌ను అండగా చేసుకుంటూ హరిస్ బ్యాటు ఝుళిపించే ప్రయత్నం చేశాడు. పసలేని ఒమన్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో ఓ భారీ సిక్స్‌తో 32 బంతుల్లో హరిస్ అర్ధసెంచరీ మార్క్ అందుకున్నాడు. ఇన్నింగ్స్ గాడిలో పడిందనుకున్న తరుణంలో ఫర్హాన్..కలీమ్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔట్ కావడంతో రెండో వికెట్‌కు 85 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇదే అదనుగా బౌలింగ్ మార్పుగా వచ్చిన కలీమ్ 13వ ఓవర్‌లో వరుస బంతుల్లో హరిస్‌తో పాటు కెప్టెన్ సల్మాన్ ఆగా(0)ను ఔట్ చేసి ఒమన్ శిబిరంలో ఆనందం నింపాడు. ఆ తర్వాత హసన్ నవాజ్(9), అష్రఫ్(8) విఫలం కాగా, జమాన్(23 నాటౌట్), నవాజ్(19) అంతోఇంతో బ్యాటు ఝుళిపించడంతో పాక్‌కు గౌరవప్రదమైన స్కోరు దక్కింది.

**ఒమన్ కుదేల్:**

నిర్దేశిత లక్ష్యఛేదనలో ఒమన్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. రెండో ఓవర్‌లో కెప్టెన్ జతిందర్‌సింగ్(1)తో మొదలైన ఒమన్ వికెట్ల పతనం ఆఖరి వరకు కొనసాగింది. హమ్మద్ మీర్జా(27), కలీమ్(13) మినహా ఎవరూ డబుల్ డిజిట్ మార్క్ అందుకోలేకపోయారు. వచ్చిన బ్యాటర్ వచ్చినట్లు పెవిలియన్ వెళ్లేందుకు పోటీపడ్డారు. ముఖీమ్, ఆయూబ్, అష్రఫ్ రెండేసి వికెట్లు తీశారు.

**సంక్షిప్త స్కోర్లు**

పాకిస్థాన్: 20 ఓవర్లలో 160/7(హరిస్ 66, ఫర్హాన్ 29, కలీమ్ 3/31, ఫైజల్ 3/34), ఒమన్: 16.4 ఓవర్లలో 67 ఆలౌట్(మీర్జా 27, కలీమ్ 13, అష్రఫ్ 2/6, ముఖీమ్ 2/7)

# ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం

## భారత్-పాక్ మ్యాచ్‌పై అరుణ్ ధుమాల్



ఆసియా కప్ 2025లో భాగంగా భారత్, పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల ఏరివేతే లక్ష్యంగా భారత్ నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ తర్వాత ఈ రెండు దేశాలు తలపడటం ఇదే తొలిసారి. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్‌పై ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ ఓ కీలక ప్రకటన చేశారు. ప్టెంబర్ 14న భారత్, పాకిస్థాన్ మధ్య ఆసియా కప్ 2025లో భాగంగా కీలక మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ కోసం ఇప్పటికే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. భారత జట్టు ఇప్పటికే టోర్నమెంట్?లో తన ప్రయాణాన్ని ప్రారంభించింది. సెప్టెంబర్ 10న యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించి శుభారంభం చేసింది. అయితే ఈ భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను చాలా మంది వ్యతిరేకిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఐపీఎల్ ఛైర్మన్ అరుణ్ ధుమాల్ దీనిపై తన అభిప్రాయానని వెల్లడించారు. అరుణ్ ధుమాల్ మాట్లాడుతూ.. " ఆసియా కప్ కోసం భారత జట్టుకు నా శుభాకాంక్షలు. ద్వైపాక్షిక మ్యాచ్‌ల విషయంలో పాకిస్తాన్‌తో ఆడబోమని ప్రభుత్వం తమ వైఖరిని స్పష్టం చేసింది. అయితే ఏసీసీ లేదా ఐసీసీ టోర్నమెంట్లు ఉన్నప్పుడు మనం వాటిలో పాల్గొనాల్సి ఉంటుంది. అందుకే మనం ప్రభుత్వం సలహా మేరకు నడుచుకుంటాం" అని తెలిపారు. అరుణ్ ధుమాల్‌తో పాటు దేశంలోని అనేక ప్రముఖులు భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌పై తమ స్పందనలు తెలియజేశారు. ఆసియా కప్ చరిత్రను చూస్తే భారత్ అత్యధిక సార్లు టైటిల్‌ను గెలుచుకుంది. ఇప్పటివరకు టీమిండియా మొత్తం 8 టైటిళ్లు గెలుచుకోగా.. శ్రీలంక 6 టైటిళ్లతో రెండో స్థానం ఉంది. పాకిస్థాన్ రెండు టైటిళ్లను గెలుచుకుంది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ, ఇతర ఆసియా దేశాలు తమ మొదటి ట్రోఫీ కోసం ఎదురుచూస్తున్నాయి. భారత్ 1984, 1988, 1990/91, 1995, 2010, 2016, 2018, 2023లో టైటిళ్లను గెలుచుకుంది. ఆసియా కప్ 2025లో కూడా భారత్ తన టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి సిద్ధంగా ఉంది. తొలిసారిగా సూర్యకుమార్ యాదవ్ భారత జట్టుకు ఆసియా కప్‌లో కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. సూర్యకుమార్ యాదవ్‌పై భారీ అంచనాలు ఉన్నాయి.

# షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు




భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కి ముందు పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిదీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. ఆసియా కప్ 2025లో భాగంగా ఈ నెల 14న అంటే ఆదివారం దుబాయ్ వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. ఈ క్రమంలో ఓ టీవీ షోలో పాల్గొన్న అఫ్రిదీ టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కొంతమంది టీమిండియా క్రికెటర్లు తాము భారతీయులం అని నిరూపించుకునేందుకు ఆరాట పడుతున్నారని అన్నాడు. అలాగే పాకిస్థాన్‌తో భారత్ క్రికెటర్ ఆడేందుకు వేదికలు, టోర్నమెంట్లు అంటూ భారత్ సాకులు చెబుతోందని విమర్శించారు. ఇలా ద్వంద్వ వైఖరి అవలంభించడం సరికాదని అన్నాడు. ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడొద్దనే డిమాండ్ వ్యక్తం అయినప్పటికీ.. బీసీసీఐ పాక్‌తో మ్యాచ్‌కు ఓకే చెప్పింది. కానీ, అంతకంటే ముందు రిటైర్డ్ ఆటగాళ్లు పాల్గొన్న లెజెండ్స్ టోర్నీలో మాత్రం భారత మాజీ క్రికెటర్లు పాకిస్థాన్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించారు. లీగ్ దశలో ఒక మ్యాచ్‌లో, అలాగే సెమీ ఫైనల్ మ్యాచ?ను పాకిస్థాన్‌తో ఆడాల్సి ఉండగా.. యువరాజ్ సింగ్ కెప్టెన్సీలోని టీమిండియా తమకు దేశం ముఖ్యం అంటూ పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను రద్దు చేసుకుంది. దీనిపై ఆ టోర్నీలో పాక్ కెప్టెన్‌గా వ్యవహరించిన అఫ్రిదీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. అప్పుడు ఆడని వాళ్లు, ఇప్పుడు ఆసియా కప్‌లో పాకిస్థాన్‌తో ఎలా ఆడతారంటూ ప్రశ్నించాడు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదని, పూర్తిగా పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటమే మానుకోవాలని కూడా అన్నాడు.

# మనం మ్యాచ్ గెలుస్తామని నమ్మకం ఉంది

## పదే పదే మ్యాచ్ రద్దు చేయాలని అడగకూడదు

## టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్



2025 ఆసియా కప్‌లో భారత్- పాకిస్థాన్ మ్యాచ్ కోసం క్రికెట్ లవర్స్ ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. మరో రెండు రోజుల్లో ఈ మోస్ట్ అవెయిటెడ్ మ్యాచ్ జరగనుంది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా ఆదివారం (సెప్టెంబర్ 14)న రాత్రి 8 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. దీంతో అందరి కళ్లీ ఈ పోరుపైనే ఉన్నాయి. టోర్నీ మొత్తంలో ఇదే హై వోల్టేజ్ మ్యాచ్ అనడంలో సందేహం లేదు. అయితే ఈ ఫైట్?? కోసం ఓవైపు ఫ్యాన్స్? వెయిట్ చేస్తుంటే, మరోవైపు ఈ మ్యాచ్?ను రద్దు చేయాలంటూ మరికొందరు అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేస్తున్నారు. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాక్?తో టీమ్‌ఇండియా క్రికెట్ ఆడవద్దంటూ కొందరు పోస్ట్?లు షేర్ చేస్తున్నారు. మ్యాచ్?ను రద్దు చేయాలంటూ కోరుతున్నారు. అయితే ఈ కాంట్రవర్సీపై టీమ్‌ఇండియా దిగ్గజం కపిల్ దేవ్ స్పందించారు.

షెడ్యూల్ ప్రకారం ఈ మ్యాచ్? జరగనివ్వాలని కపిల్ దేవ్ ఫ్యాన్స్?ను కోరాడు. పదే పదే మ్యాచ్? రద్దు చేయాలని అడగకూడదని అన్నాడు. మ్యాచ్?ను రద్దు చేయడం బీసీసీఐ చేతుల్లోనో, పీసీబీ చేతుల్లోనో లేదని చెప్పాడు. ఆ నిర్ణయం తీసుకోవాల్సింది ఇరుదేశాల ప్రభుత్వాలని కపిల్ దేవ్ రీసెంట్?గా మీడియాతో చిట్?చాట్?లో పేర్కొన్నాడు. "ఇది అద్భుతమైన జట్టు. టీమ్‌ఇండియాకు గుడ్ లక్. మనం మ్యాచ్? గెలుస్తామని నమ్మకం ఉంది. మన టీమ్ ట్రోఫీతో ఇంటికి తిరిగివస్తుందని ఆశిస్తున్నా. ఆటపైనే పూర్తిగా దృష్టి పెట్టండి. మ్యాచ్? నెగ్గడంపైనే ఫోకస్ ఉంచండి. మీ పని క్రికెట్ ఆడడమే. ఎవరూ కూడా మ్యాచ్ ఆడడాన్ని పెద్ద సమస్యగా మార్చకండి. ప్రభుత్వం తమ పని తాము చేసుకుంటుంది. ఆటగాళ్లు మీ పని మీరు చేయండి" అని కపిల్ దేవ్ అన్నాడు. కాగా, ఈ మ్యాచ్?ను ఆపాలని కొందరు ఇటీవల సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించారు. మ్యాచ్ జరగాడానికి కొన్ని రోజులే ఉన్న నేపథ్యంలో తమ పిటిషన్‌ను త్వరగా విచారించాలని పిటిషన్లు విజ్ఞప్తి చేశారు. అయితే దానికి కోర్టు నిరాకరించింది. ఇది క్రికెట్ మ్యాచ్ మాత్రమే. ఇందులో తొందరేం లేదని కోర్టు పేర్కొంది. పహల్గామ్ టెర్రర్ ఎటాక్ తర్వాత భారత్-పాక్ మధ్య రాజకీయ సంబంధాలు మరింత క్షీణించాయి. దీంతో ఆసియా కప్ షెడ్యూల్ ప్రకటించినప్పటి నుంచి టోర్నీలో భారత్- పాక్ మ్యాచ్ ఉండడాన్ని కొందరు తప్పుబడుతున్నారు. ఈ పోరును బాయ్?కట్ చేయాలంటూ ట్రెండ్ చేస్తున్నారు. అయితే ద్వైపాక్షిన సిరీస్?లు తప్పా, మల్టీనేషనల్ టోర్నీల్లో పాక్?తో ఆడేందుకు భారత ప్రభుత్వ పాలసీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీసీఐ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే భారత్ మల్టీనేషనల్ టోర్నీల్లోనే పాత్?తో ఆడుతుంది. ద్వైపాక్షిక సిరీస్?ల్లో ఎప్పటిలాగే నిషేధం కొనసాగుతుంది.

కాగా, ఈ టోర్నీలో గడిచిన 16 ఎడిషన్లలో మొత్తం 19సార్లు ఢీ కొట్టాయి. ఇందులో భారత్ అత్యధికంగా 10 మ్యాచ్?ల్లో నెగ్గింది. పాకిస్థాన్ ఆరు మ్యాచ్?ల్లోనే విజయం సాధించింది. మరో 3 మ్యాచ్?ల్లో ఫలితం తేలలేదు.

# కొత్తదనంతో మిరాయ్




హను-మాన్'తో భారీ విజయాన్ని అందుకున్న తేజ సజ్జా 'మిరాయ్'తో సూపర్ యోధాగా యాక్షన్ హంగామా చూపించేందుకు సిద్ధమయ్యాడు. 'ఈగల్' తర్వాత కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కించిన చిత్రమిది. మంచు మనోజ్ ప్రతినాయకుడిగా నటించడం టీజర్, -ట్రైలర్లు అద్భుతమైన విజువల్స్‌తో ఆకట్టు-కోవడం.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. సామ్రాట్ అశోక్ కళింగ యుద్ధం గెలిచాక.. జరిగిన విధ్వంసాన్ని తలచుకుని పశ్చాత్తాప్పడతాడు. ఆ వినాశనానికి తనలోని దైవశక్తే ఓ కారణమని భావించి.. ఆ శక్తిని తొమ్మిది గ్రంథాల్లో నిక్షిప్తం చేసి.. వాటి రక్షణ బాధ్యతను తొమ్మిది మంది యోధుల చేతుల్లో పెడతాడు. కొన్ని శతాబ్దాల తర్వాత ఆ గ్రంథాలపై దుష్టశక్తి మహావీర్ లామా (మంచు మనోజ్) కన్నుపడుతుంది. అతను తనకున్న తంత్ర శక్తులతో ప్రపంచంలోని వివిధ ప్రదేశాల్లో ఉన్న ఎనిమిది మహిమాన్విత గ్రంథాల్ని.. దానికి రక్షణగా ఉన్న యోధుల్ని తుద ముట్టించి హస్తగతం చేసుకుంటాడు. అయితే అతను కోరుకున్నట్లుగా అమరత్వాన్ని సాధించి.. ప్రపంచాన్ని శాసించే శక్తిగా ఎదగాలంటే తొమ్మిదో గ్రంథం అవసరమవుతుంది. కానీ, అమరత్వానికి సంబంధించిన ఆ గ్రంథాన్ని సొంతం చేసుకోవడం అంత తేలిక కాదు. ఎందుకంటే దానికి రక్షణగా ఉండేది అంబిక. మహావీర్ రూపంలో ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును ముందే జ్ఞాన దృష్టితో చూసిన అంబిక.. అతన్ని ఎదుర్కొనేందుకు తనకు పుట్టిన బిడ్డ వేద (తేజ సజ్జా)ను పసికందుగా ఉన్నప్పుడే దూరం చేసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? అనాథగా వివిధ ప్రాంతాల్లో పెరిగిన వేద తన బాధ్యతను.. తల్లి ఆశయాన్ని ఎలా తెలుసుకుంటాడు? మహావీర్ లామా నుంచి ప్రపంచానికి ఎదురు కానున్న ముప్పును తప్పించేందుకు అతనేం చేశాడు? ఇందుకు అతనికి రాముడు సృష్టించిన మిరాయ్ అస్త్రం ఎందుకు అవసరమైంది? చివరికి యుద్ధంలో ఎవరు గెలిచారు? అన్న అంశాలే కథగా చిత్రం తెరకెక్కింది. తొమ్మిది మహిమాన్విత గ్రంథాల సాయంతో అమరత్వాన్ని పొంది, తాను కోరుకున్నట్లుగా సరికొత్త ప్రపంచాన్ని సృష్టించాలనుకునే ఓ దుష్టశక్తికి.. ఆ వినాశాన్ని అడ్డుకునేందుకు దైవ సంకల్పంతో పుట్టిన ఓ సామాన్య మానవుడికి మధ్య జరిగిన సంగ్రామమే క్లుప్తంగా ఈ చిత్ర కథాంశం.

# రాజాసాబ్ షూటింగ్ పార్ట్ పూర్తి

## నటి మాళవికా మోహనన్ వెల్లడి



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్నాడు. వరుసగా భారీ సినిమాలతో బిజీగా మారిపోయిన ఆయన, ఇప్పుడు ఓ వినూత్న కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. మారుతీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమా సంక్రాంతికి థియేటర్లలో సందడి చేయడానికి రెడీ అవుతోంది. ఇప్పటి వరకు యాక్షన్, రొమాన్స్, ఫాంటసీ సినిమాల్లో అలరించిన ప్రభాస్, తన కెరీర్‌లో మొదటి సారి హారర్ అండ్ కామెడీ నేపథ్యంలో రూపొందిన సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో మలయాళ బ్యూటీ- మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ప్రభాస్‌తో కలిసి పనిచేయడం తనకు ప్రత్యేక అనుభవంగా మారిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రభాస్ చాలా శాంతంగా ఉంటారు. ఆయన వయసు నాకంటే ఎక్కువే అయినా, ఆయనను చూస్తే అలానే అనిపించదు. సహజంగా ఉంటారు. 'రాజా సాబ్'లో మా జంట చాలా బాగా వర్కౌట్ అయిందని ఆమె అన్నారు. ఈ కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.అయితే పనిలో పనిగా మూవీకి సంబంధించిన అప్‌డేట్ కూడా వచ్చింది. సినిమా కూడా పూర్తయ్యింది. కొన్ని పాటలను చిత్రీకరించాల్సి ఉందని పేర్కొంది ఈ బ్యూటీ-. ప్రస్తుతం మాళవిక చేసిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రభాస్ సరసన మాళవికతో పాటు- నిధి అగర్వాల్ మరియు రిద్ధీ కుమార్ కూడా కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అక్టోబర్ 23 ప్రభాస్ బర్త్‌డే సందర్భంగా 'రాజా సాబ్' నుంచి ఫస్ట్ సాంగ్ రాబోతున్నట్లు- బలమైన సమాచారం. అయితే ఈ విషయంపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# సోషల్ మీడియాకు దూరంగా అనుష్క



చాలా రోజుల విరామం తర్వాత ఇటీవల 'ఘాటి'తో పలకరించారు అనుష్క. కొన్నేళ్లుగా మీడియాకు దూరంగా ఉంటోన్న ఆమె తాజాగా సోషల్ మీడియాకు కూడా దూరంగా ఉండనున్నట్లు- ప్రకటించారు. సోషల్ మీడియాకు కొంతకాలం బ్రేక్ ఇస్తున్నట్లు- తెలుపుతూ పోస్ట్ పెట్టారు. తానే స్వయంగా లెటర్ రాసి దాన్ని పోస్ట్ చేశారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలనుకుంటున్నా. ఎప్పుడూ స్క్రోలింగ్ చేసే లైఫ్‌కు దూరంగా.. నిజమైన ప్రపంచానికి దగ్గరగా ఉండాలని నిర్ణయించుకున్నా. త్వరలోనే మరిన్ని మంచి కథలతో మరింత ప్రేమతో మీ ముందుకువస్తాను' అని తాను రాసిన లెటర్‌ను పోస్ట్ చేశారు. ఈ లెటర్ వైరల్ కావడంతో అనుష్క (ఆషరీశ) ఈ నిర్ణయం ఎందుకు తీసుకున్నారా అని అభిమానులు చర్చించు కుంటున్నారు. ఇటీవల వచ్చిన 'ఘాటి' ప్రచారంలోనూ స్వీటి పరోక్షంగా పాల్గొన్నారు. రానా, అల్లు అర్జున్‌లతో ఫోన్‌లో మాట్లాడి సినిమా విశేషాలతో పాటు- కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. తాను కొన్ని రోజులుగా ఎక్కడికీ వెళ్లడం లేదని చెప్పారు. ఇంట్లో జరిగే పెళ్లిళ్లకు కూడా హాజరుకావడం లేదన్నారు. త్వరలోనే అందరి ముందుకువస్తానని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తానని అభిమానులకు హామీ ఇచ్చారు. ఇక క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో అనుష్క ప్రధాన పాత్రలో యాక్షన్ -క్రై-మ్ డ్రామాగా 'ఘాటి' రూపొందింది. భారీ అంచనాల మధ్య ప్రేక్షకుల ముందుకువచ్చిన ఆ చిత్రం మిశ్రమ ఫలితాన్ని అందుకుంది

# దెయ్యం బ్యాక్‌డ్రాప్‌లో మరో మూవీ




రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునే వాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. అందులోకి అడుగు పెట్టాక రేడియో నుంచి ఓ వాయిస్ వినిపిస్తుంది. అది దెయ్యంలా మారిన వేదవతి వాయిస్ అని ఆ తర్వాత తెలుస్తుంది. సువర్ణమాయలోకి అడుగు పెట్టిన 11 మందిలో ఎవ్వరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. చెప్పినట్టుగానే వెంటనే ఆ బృందంలో ముగ్గురు చనిపోతారు. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లినవాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ. హారర్‌తో పాటు-, థ్రిల్లింగ్ అంశాల మేళవింపుతో రాసుకున్న కథ ఇది. ప్రథమార్ధంలో దెయ్యాన్ని చూపిస్తూ భయపెట్టేందుకు.. ద్వితీయార్ధంలో ఆ దెయ్యం వెనకున్న కథని చెబుతూ థ్రిల్‌ని పంచేందుకు ప్రయత్నిస్తుందీ సినిమా. భయపెట్టడం వరకూ ఫర్వాలేదనిపిస్తుంది కానీ, ద్వితీయార్ధంలో థ్రిల్లింగ్ అనుభూతి కాస్త తగ్గింది.



# ఆడవాళ్లు రిస్క్ తీసుకోవాల్సిందే!

కెరీర్ గురించి మాట్లాడిన ప్రతీ సారీ టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత అందరిలోనూ ఆసక్తిని కలిగిస్తూ ఉంటారు. సినీ ఇండస్ట్రీలో 15 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సమంత తాజాగా ఓ వీడియోను షేర్ చేస్తూ ఆ వీడియోలో పలు ఇంట్రెస్టింగ్ విషయాల గురించి ప్రస్తావించారు. సమంత తన కెరీర్లో ఎన్నో సక్సెస్‌లు, ఫెయిల్యూర్లు, కష్టాలు, సవాళ్లు ఎదుర్కొని స్ట్రాంగ్ గా నిలిచారు. స్టార్‌డమ్ పర్మినెంట్ కాదు అయితే తాజాగా సమంత షేర్ చేసిన వీడియోలో తన కెరీర్లో కొత్త ఛాప్టర్ మొదలైందని, ఆ జర్నీ ద్వారా ఇతరులకు స్ఫూర్తిని ఇవ్వాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. స్టార్‌డమ్ అనేది పర్మినెంట్ కాదని, నటీనటుల లైఫ్ లో నేమ్, ఫేమ్ కొంత కాలం మాత్రమే ఉంటాయని, ఒకానొక దశలో ఆడియన్స్ కొత్త మొఖాలను స్వాగతిస్తూ, కొత్త తరహా కథలపై ఇంట్రెస్ట్ చూపిస్తారన్నారు. ఆ టైమ్ ను గుర్తించి, తమను తామెలా మార్చుకుని, తమ ఎఫెక్ట్ ను సమాజంపై ఎలా చూపిస్తారనేదే అసలైన సక్సెస్ అని సమంత చెప్పారు. ఇండస్ట్రీలో హీరోయిన్ల జర్నీ ఎక్కువ కాలం ఉండదని, అవకాశాలు కూడా చాలా తక్కువగానే వస్తాయని చెప్పిన మాట ఆమె సొంత అనుభవంతో చెప్పినదే. అయినప్పటికీ, తాను అందుకున్న సక్సెస్‌లు ఎంతోమంది ఆదర్శంగా నిలుస్తాయని సమంత చెప్పారు. స్టార్ గా ఉన్నప్పుడు కొందరికి స్ఫూర్తిగా ఉండటం, కనీసం ఒకరికి అయినా మార్గదర్శకురాలిగా ఉండగలగడం నిజమైన సంతృప్తినిస్తుందని సమంత పేర్కొన్నారు. ప్రతీ మహిళా ధైర్యంగా ముందుకు అడుగు వేయాలని, ఏ విషయంలోనైనా ఎలాంటి భయం లేకుండా రిస్క్ తీసుకునే మహిళలే సక్సెస్ అవుతారని తాను కచ్చితంగా చెప్పగలనని అంటున్నారు సమంత. దూరదృష్టి, కెరీర్ పై ప్లానింగ్ ఉన్న ప్రతీ మహిళా బయటకు వచ్చి తన ఆలోచనలను షేర్ చేసుకోవాలని, ప్రస్తుత ప్రపంచం వారి లీడర్‌షిప్‌నే కోరుకుంటుందని సమంత చెప్పారు. ఓ వైపు సినిమాల్లో హీరోయిన్ గా నటిస్తూనే మరోవైపు ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పేరిట సొంత బ్యానర్ ను స్థాపించిన సమంత, మొదటి సినిమాగా శుభం ను నిర్మించి మంచి హిట్ ను అందుకున్నారు.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# ఆర్టీసీ లో యూనియన్లను పునరుద్ధరించాలి

**హైదరాబాద్, సెప్టెంబర్ 12(సమయం న్యూస్):** ప్రభుత్వ ఉపాధ్యాయ మరియు ఉద్యోగులకు సంబంధించిన 9 సంఘాలకు గుర్తింపును పునరుద్ధరించిన ముఖ్యమంత్రి చర్య పట్ల హర్షం వ్యక్తం చేసారు టి ఎం యు ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి. ఆర్టీసీలోని కార్మిక సమస్యల పరిష్కారం మరియు యూనియన్ల పునరుద్ధరణ గురించి కూడా చర్యలు తీసుకోవాలి అన్నారు. ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి థామస్ రెడ్డి నేతృత్వంలో యూనియన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి అందుబాటులో లేని కారణంగా ఆయన పేషీలో వినతి పత్రాన్ని సమర్పించారు. ట్రేడ్ యూనియన్ యాక్ట్ 1965 ప్రకారం ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగాల్లోని పరిశ్రమల్లో గుర్తింపు సంఘాల ప్రాతినిధ్యాన్ని అనుమతించడం జరిగింది. కానీ గత ప్రభుత్వం అట్టి సంఘాలపై మౌఖిక ఆదేశాలతో 2 సంవత్సరాల పాటు నిషేధం విధించింది. అలాంటి పరిస్థితుల్లో విలీనం అసంపూర్ణంగా ఆగిపోయి కార్మికులు పని భారంతో కొట్టుమిట్టాడుతున్న వేళ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రభుత్వం పొందుపరిచిన హామీలను అమలు చేస్తారని ఆర్టీసీ కార్మికులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రికి హామీల అమలు గురించి విన్నవించారు. ఆర్టీసీ కార్మికుల ప్రభుత్వ విలీనాన్ని పూర్తి చేయడం.ప్రభుత్వ ఉద్యోగులతో సమాన వేతనాలు ఇవ్వడం. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా అన్ని సౌకర్యాలు కల్పించడం. ప్రజల అవసరాలకు అనుగుణంగా కొత్త బస్సుల కొనుగోలుతో సంస్థను బలోపేతం చేయడం. ఆర్టీసీలో కార్మికుల అభిప్రాయాలకు చోటు కల్పించడం కోసం యూనియన్లను పునరుద్ధరించడం.ఈ సందర్భంగా నాయకులు ఎప్పటినుండో పెండింగులో ఉన్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చి వాటిని పరిష్కరించాలని విన్నవించారు. మహాలక్ష్మి స్కీమ్ ను విజయవంతంగా అమలు చెయ్యడం ద్వారా ప్రభుత్వ ప్రతిష్టను పెంచిన కార్మికులకు మనోధైర్యాన్ని సమస్యల పరిష్కారం ద్వారా కల్పించాలని కోరారు. అసంపూర్ణంగా మిగిలిపోయిన విలీన కార్యక్రమాన్ని పూర్తి చేయుట.2021 వేతన సవరణ కూడా అమలు చేసి కార్మికులకు న్యాయం చేయడం.బ్రెడ్ విన్నర్ స్కీం ద్వారా నియమితులైన ఆర్టీసీ సిబ్బంది పిల్లలను రెగ్యులర్ ప్రాతిపదికన నియమించడం.సంస్థలో పెరిగిన పనిభారం వెంటనే సిబ్బంది నియామకాలు చేపట్టడం .ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా చేస్తున్న కాంటాక్ట్ సిబ్బంది నియామకాలు తక్షణం నిలిపివేయాలి. ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోలు ఆర్టీసీనే చేపట్టి సంస్థ బలోపేతానికి ప్రభుత్వం చేయూతనివ్వాలి. కార్మికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్న విలీనం పేరుతో వర్క్ షాపుల తరలింపును వెంటనే నిలుపుదల చేయాలి.ఈ ప్రతినిధి బృందంలో ప్రధాన కార్యదర్శి శ్రీ థామస్ రెడ్డి తో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కమలాకర్ గౌడ్, రాష్ట్ర ముఖ్య సలహాదారు బోయపల్లి యాదయ్య, పాల్గొన్నారు

# కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి



**కోస్గి మున్సిపాలిటీ (మం)సెప్టెంబర్,12-09(సమయం న్యూస్):** అన్ని రకాల వైద్య సేవలు అందించేలా ఏర్పాట్లు. వసతి సౌకర్యాల కల్పనకు కృషి. స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తూ.

నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గం లోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోని మిగతా ఆరోగ్య కేంద్రాలకు (మోడల్) ఆదర్శంగా నిలవాలని స్టేట్ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు అన్నారు. ఇటీవల కాలంలో కోస్గి సీ హెచ్ సీ కి వచ్చే రోగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని ఆమె సూచించారు. శుక్రవారం నారాయణ పేట జిల్లాలోని కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గైనిక్, పీడియాట్రిక్, మెయిల్, ఫిమేల్ సర్జికల్ వార్డు, ట్రై ఏజ్, ఆపరేషన్ థియేటర్ ను పరిశీలించారు. చిన్న పిల్లల వార్డులోకి వెళ్ళి అక్కడ చికిత్స పొందుతున్న పలువురు చిన్నారులను చూసి ఆప్యాయంగా పలకరించారు. ఆ చిన్నారుల తల్లులతో మాట్లాడి పిల్లలకు వచ్చిన డెంగ్యూ జ్వరం ఎన్ని రోజుల క్రితం నుంచి ఉందని, ఆస్పత్రిలో ఎన్ని రోజుల నుంచి చికిత్స పొందుతున్నారని అడిగి తెలుసుకున్నారు. జ్వరం తగ్గేవరకు చాలా జాగ్రత్తగా పిల్లలను చూసుకోవాలని తెలిపారు. కోస్గి సీ హెచ్ సీ పరిధిలో గ్రామాల వారీగా ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయనే వివరాల జాబితా ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ ను ఆదేశించారు. వాటితో పాటు రోజు వారి ఓపీ, ఐ పి వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు.వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ఆస్పత్రిలో జిల్లా కలెక్టర్, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య అధికారులు, కోస్గి ఆస్పత్రి వైద్య నిపుణులతో ఆమె రెండు గంటల పాటు సమీక్ష జరిపారు. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు. సీ హెచ్ సీ పరిధిలో ఎన్ని పీహెచ్సీ కవర్ అవుతున్నాయని అడిగారు. ఎన్ హెచ్ ఎం ఎన్ సి డి లు లేవని ఎన్ సి డి ట్రైనింగ్ కోస్గిలోనే జరగాలని ఆదేశించారు.అలాగే బ్లడ్ స్టోరేజ్ యూనిట్ కోస్గిలో ఏర్పాటు చేయాలన్నారు. స్క్రీనింగ్ క్యాంప్ ఈ నెల 17 నుండి ప్రారంభించాలని బ్రెస్ట్ క్యాన్సర్ ఓరల్ క్యాన్సర్ గురించి తెలుసుకున్నారు. ఎంతమంది మెడికల్ ఆఫీసర్లు ఉన్నారని, ట్రైనింగ్ అయిన నర్సింగ్ వాళ్లు ల్యాబ్ లో ఎన్ని టెస్టులు చేస్తున్నారననే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈసీజీ మిషన్ ఉందని,అలాగే డెంటల్ సర్వీస్, ఎక్స్ రే, డెర్మటాలాజీ, ఎల్.ఎఫ్.టి, ఈఎన్టీ సర్వీస్ ఆప్తాలమాజీ సేవలు అందించేందుకు సమీపంలోని ఆసుపత్రుల నుంచి వారానికి ఒక రోజు ఆయా విభాగాల వైద్య నిపుణులను రప్పించి సేవలు అందించే ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఫార్మసీలో కూడా సిస్టం ఎంట్రీ కావాలన్నారు.జనరిక్ స్టోర్ ఉందా లేదా అని అడిగారు. ప్రైవేట్ ఆస్పత్రుల ఎంప్యానల్ కచ్చితంగా చేయాలన్నారు. కోస్గి సీ హెచ్ సీ కి ఇంకా ఏమైనా రిక్వైర్ మెంట్స్ ఉంటే చెప్పాలని, సదుపాయాల కల్పనకు అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని ఆమె సూచించారు.ఈ సమీక్ష లో వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయే కుమార్, టి జి ఎం ఎస్ ఐ డి సి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్ర రెడ్డి, ఈడీ కౌటిల్య, సిఐఓ మంజునాథ్ నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ మసూద్ ఖాన్, ఐ టీ ఈ అండ్ సీ అధికారి యశ్వంత్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లికార్జున్, వైద్యులు అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తులు చేసుకోండి.

**జనగాం సెప్టెంబర్ 12( సమయం న్యూస్).:** సిస్వచ్ఛంద సంస్థలు కొత్త గ్రాంట్ ఇన్ ఎయిడ్ దరఖాస్తుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి డాక్టర్ బి విక్రమ్ కుమార్ తెలిపారు.సాంఘిక సంక్షేమ సేవలను మూడు సంవత్సరముల పాటు అందిస్తూ నమోదైన ఎన్జీవోల నుండి మాత్రమే తెలంగాణ సాంఘిక సంక్షేమ నిధి ఆర్థిక సహాయం పొందడం కోసం దరఖాస్తులను అందించాలన్నారు.సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో 22 సెప్టెంబర్ 2025 తేదీ నాటికి ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో కోరారు

# హ్యూమన్ ట్రాఫికింగ్ & బాండెడ్ లేబర్ సమస్యలపై మీడియా వర్క్‌షాప్

**హైదరాబాద్ సెప్టెంబర్12( సమయం న్యూస్) :** తెలంగాణ మీడియా అకాడమీ మరియు ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ (IJM) సంయుక్తంగా సెప్టెంబర్ 16, 2025 మంగళవారం ఉదయం 10:00 గంటలకు "హ్యూమన్ ట్రాఫికింగ్ మరియు బాండెడ్ లేబర్" అంశాలపై ప్రత్యేక మీడియా వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం మీడియా ప్రతినిధులకు అవగాహన పెంపొందించేలా, ఈ నేరాల తీవ్రతను అర్థం చేసుకోవడం, బాధితుల పట్ల ప్రదర్శించే వైఖరి లక్ష్యంతో ఏర్పాటు చేయబడింది.ఈ వర్క్‌షాప్‌లో "హ్యూమన్ ట్రాఫికింగ్ % బాండెడ్ లేబర్" బాధితుల పునరావాసం, న్యాయపరమైన, సమాజపరమైన మద్దతు అంశాలపై నిపుణులు ప్రసంగించనున్నారు. అలాగే, మీడియా పాత్ర, బాధితుల గౌరవాన్ని కాపాడుతూ సమగ్ర కథనాలను తయారు చేయడం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగుతాయి.సివిల్ సొసైటీ ప్రతినిధులు, న్యాయ నిపుణులు, అనుభవజ్ఞులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ వేదిక జర్నలిస్టులు, ఎడిటోరియల్ టీంలకు అత్యంత ఉపయోగకరంగా ఉండనుంది.తెలంగాణ మీడియా అకాడమీ ఈ సమస్యపై జర్నలిజానికి అవసరమైన అవగాహనను పెంచే లక్ష్యంతో ఇటువంటి శిక్షణా కార్యక్రమాలను నిత్యం నిర్వహిస్తూ వస్తోంది. IJM సంస్థ ఈ రంగంలో దేశవ్యాప్తంగా చేసిన అవిశ్రాంత సేవను మనందరికీ పరిచయం చేస్తూ, న్యాయ వ్యవస్థతో కలిసి పని చేస్తోంది.ఈ వర్క్‌షాప్‌లో పాల్గొనదలచిన మీడియా ప్రతినిధులు తేది:15.09.2025 మధ్యాహ్నం 1-00 గంట వరకు తమ పేరు, సంస్థ పేరు, హోదా మరియు పని చేస్తున్న ప్రదేశంతోపాటు తమ మొబైల్ నెంబర్ ను ఈ కార్యాలయ మేనేజర్ సెల్ నెంబర్ 7093600977 కు వాట్సాప్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము. ముందుగా నమోదు చేసుకున్న మొదటి 70 మంది జర్నలిస్టులకు మాత్రమే ఈ వర్క్ షాప్ లో పాల్గొనుటకు అనుమతించబడును.

# యూరియా పంపిణీ ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లను ఆకస్మికంగా తనిఖీ

- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్.



**గార్ల, డోర్నకల్ సెప్టెంబర్12( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌లి జిల్లాలోని గార్ల , డోర్నకల్ మండలాలో కొనసాగుతున్న యూరియా సరఫరా ప్రక్రియ, కేజీబివి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ లను అకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలో కొనసాగుతున్న యూరియా పంపిణీ సరఫరా కార్యక్రమాన్ని ప్రతి ఒక్క అధికారి అంకితభావంతో పనిచేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కా ప్రణాళిక ప్రకారం యూరియా సరఫరా చేస్తూ వచ్చే యూరియా కు సంబంధించి ముందస్తు సమాచారం ఇస్తూ పూర్తిస్థాయిలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉన్నారని, ఈ రోజు గార్ల ప్రాథమిక సహకార సొసైటీ (222), ములకనూరు, (222), డోర్నకల్ మండలం గొల్లచర్ల ప్రాథమిక సహకార సొసైటీ లో (333) బస్తాల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. కేంద్రాల వద్ద రైతులకు త్రాగునీరు, టెంట్లు, సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. గార్ల కేజీబీవీనీ సందర్శించి తరగతి గదులను, పరిసరాలను, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్, లను పరిశీలించారు, పిల్లలకు అందించే డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని, సబ్జెక్టుల వారిగా విద్యాబోధనను అందించి ఉత్తమ విద్యార్థిని, విద్యార్థులుగా తీర్చిదిద్దాలని, షెడ్యూల్ ప్రకారం వారికి వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు.గార్ల, డోర్నకల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను వారిని అడిగి తెలుసుకున్నారు సీజనల్ వ్యాధులు వస్తున్న నేపథ్యంలో సబ్ సెంటర్ పరిధిలో సిద్ధంగా ఉండాలని, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్, సిబ్బంది హాజరు వివరాల రిజిస్టర్ లను తనిఖీ చేశారు.

పాఠశాలలు, హాస్పిటల్స్ పరిసరాలను ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహిస్తూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రత్యేక దృష్టి పెట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు, రైతులకు యూరియా పంపిణీ విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం నుండి వచ్చే యూరియాను పోలీస్, వ్యవసాయ సహకార అన్ని విభాగాల సిబ్బందితో కలిసి పారదర్శకంగా వేగంగా సరఫరా చేయడం జరుగుతుందని రైతులు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు పడవద్దని ఆయన సూచించారు,ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ప్రత్యేక అధికారులు డిపిఓ హరిప్రసాద్, నరసింహ మూర్తి, స్థానిక తహసీల్దారులు శారద, ఇమ్మానియేల్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ శాఖ అధికారులు రామారావు, మురళీ మోహన్, తదితరులు ఉన్నారు.

# నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, సెప్టెంబర్ 12( సమయం న్యూస్ సమయం) :** రామగుండం లో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువు లోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనుల పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం పరిధిలో ఆర్ %బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పోరేషన్ చేపట్టాలని అన్నారు.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈ ఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పి ఆర్ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ ఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్బంగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో ర్యాలీ,ప్రత్యేక ప్రార్థనలు.



**కొడంగల్,సెప్టెంబర్,12-09(సమయం న్యూస్) :** వికారాబాద్ జిల్లా కొడంగల్ పట్టణంలో శుక్రవారం ముస్లిం సోదరులు మిలాద్ ఉన్ నబి పర్వదినం సందర్భంగా ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.జామే మసీదు నుంచి పుర వీధుల మీదుగా అంబెడ్కర్ చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. ముస్లిం మత పెద్దలు మిలాద్ ఉన్ నబిని చాలా పవిత్రమైన పండుగగా అభివర్ణించారు. అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహబూబ్ సుభాని దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.

# నానో యూరియాతో అత్యధిక లాభాలు

ఏ ఈ ఓ మజీద్



**వెల్దుర్తి సెప్టెంబర్ 12, (సమయం న్యూస్ ):** వెల్దుర్తి గ్రామంలో నానో యూరియా పిచికారి గురించి క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ నానో యూరియా ఎకరానికి 500ఎంఎల్ అవసర పడుతుందని, సాధారణ యూరియా ద్వారా మొక్కకి నత్రజని 30శాతం మాత్రమే అందుతుందని, అదే నానో యూరియా ద్వారా నత్రజని మొక్కకి 80శాతం అందుతుందన్నారు. నానో యూరియా సాధారణ యూరియా కంటే తక్కువ ధర మరియు ఎక్కువ నత్రజని మొక్కకి అందిస్తుంది. దీని వల్ల రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మాజిద్, వందన, సాయి కిరణ్,రైతులు తోట నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# 100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలి.

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ఇందిరమ్మ ఇండ్ల, జిపి బిల్డింగ్స్ అమలు పై
- అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, సెప్టెంబర్ -12( సమయం న్యూస్). :** 100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల, జిపి బిల్డింగ్స్ అమలు పై అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బేస్మెంట్ స్థాయికి చేరుకున్న ఇండ్ల వివరాలు పోర్టల్ లో నమోదు చేసి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల జరిగేలా చూడాలని అన్నారు.ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. స్థానిక సంస్థల , గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

అనంతరం స్వచ్ఛతాహి సేవ -2025 పోస్టర్ ను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.